ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
8-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 159 పేజీలు: 10+4 వెల: 6.50

భారీ వర్షాలతో చార్‌ధామ్ యాత్ర నిలిపివేత 5లో
తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాలు 6లో



# ఇక వడివడిగా 6 ప్రాజెక్టులు

## అసంపూర్తి ప్రాజెక్టులు వీలైనంత త్వరగా వినియోగంలోకి..

### తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు
### కృష్ణాబేసిన్‌పై అలసత్వం పట్ల ఆగ్రహం
### నీటి పారుదల అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై7:** రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి, అసంపూర్తిగా ఉన్నవి, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. వీటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్‌తో పాటు ఇటు కృష్ణా బేసిన్‌లో అర్థాంతరంగా ఆడిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్ ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు. ఆదివారం ఆయన ఇరిగేషన్ అధికారులతో సమావేశమై అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. గత పభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్‌హౌస్‌లకే పరిమితమయ్యాయి. భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు,ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే వదిలేసిందని ముఖ్యమంత్రి కార్యాలయం ఆదివారం విడుదల చేసిన ప్రకటలో తెలిపారు. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయని పేర్కొన్నారు. ఇటీవల పలు దఫాలుగా ఆ ప్రాజెక్టులపై

>>2



ఆదివారం పూరీలో వైభవోపేతంగా సాగిన జగన్నాథ రథయాత్ర

# జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

## ఒకరు మృతి.. 400 మందికిపైగా గాయాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించి రథం లాగిన రాష్ట్రపతి ముర్ము
### పాల్గొన్న కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సిఎం మోహన్ చరణ్ తదితరులు

**పూరి,జూలై 7:** ఒడిశాలో అంగరంగ వైభవంగా జరిగిన పూరిగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. జగన్నాథుడిని దర్శించుకుని రథయాత్రలో పాల్గొనేందుకు దేశ విదేశాల నుంచికూడా భక్తులు పర్యాటకులు విరివిగా వచ్చారు. ఆదివారం ప్రారంభించిన ఈ యాత్ర సూర్యాస్తమయం కావడంతో విరమించారు. సోమవారం రెండోరోజు యాత్రను కొనసాగిస్తారు. ఇదిలా ఉంటే తొలిరోజు యాత్రలో తొక్కిసలాట భారీ ఎత్తున జరగడంతో ఒక భక్తుడు

>>2

# విద్యావ్యవస్థపై ఇంత నిర్లక్ష్యమా?

## సిఎం రేవంత్‌కు హరీష్‌రావు బహిరంగ లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 7:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కెసిఆర్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నారని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. పాఠశాల విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు సర్వతోముఖాభివృద్ధికి బిఆర్ఎస్ ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వ విద్యావ్యవస్థపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ గాడి తప్పుతుందన్న ఆయన, ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. అరకొర వసతులు, టీచర్ల

>>7



ఇండియన్ ఫార్మస్యూటికల్ కాంగ్రెస్‌లో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# ఫార్మావాటా 5%

## మన ఎగుమతుల్లో ఫార్మా రంగం కీలకం

### కరోనా వ్యాక్సిన్‌ను 94 దేశాలకు అందించిన భారత్
### ఇండియన్ ఫార్మాస్యుటికల్ కాంగ్రెస్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూలై 7 ప్రభాతవార్త:** భారతదేశ ఎగుమతుల్లో ఫార్మా రంగానికి ప్రముఖ పాత్ర అని, భారత్ ఎగుమతుల్లో 5శాతాని కంటే ఎక్కువ ఫార్మా రంగానిదేనని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. గత సంవత్సరం భారత్ 1.83వేల కోట్ల విలువైన ఫార్మసుటికల్ ఉత్పత్తులను ఎగుమతి చేసినట్లు తెలిపారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన 73వ ఇండియన్ ఫార్మాసూటికల్ కాంగ్రెస్ చివరిరోజు సమావేశాలకు కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమకు అనుబంధమైన రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, క్వాలిటీ కంట్రోల్, అస్యూరెన్స్, మార్కెటింగ్ రెగ్యులేటరీ వంటి విభాగాలకు చెందిన దాదాపు 50వేల మందిని ఒకే వేదిక మీదకు తీసుకువచ్చిన ఈ సమావేశంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఫార్మా పరిశ్రమ హైదరాబాద్ నగరాన్ని ఫార్మాహబ్‌గా మార్చిందనిఅన్నారు. మనదేశ ఎగుమతుల్లో ఫార్మా రంగానిది కీలక పాత్ర అని, గత సంవత్సరం ఫార్మా ఎగుమతుల్లో 67వేల కోట్ల విలువైన ఉత్పత్తులను ఒక్క అమెరికా దేశానికే ఎగుమతి చేశామని అన్నారు. భారతీయ ఫార్మాసూటికల్ ఉత్పత్తులు నాణ్యతలో బెస్ట్ అని రుజువు చేస్తున్నాయని తెలిపారు. కరోనా కష్టకాలంలో భారతదేశం యుద్ధప్రాతిపదికన వ్యాక్సిన్‌ను తయారు చేసి ప్రపంచానికి అందజేసిందన్నారు. మన దేశంలో తయారు చేసిన కరోనా వ్యాక్సిన్ 75 మిలియన్ డోసులను 94 దేశాలకు, ఐక్యరాజ్య సమితికి చెందిన రెండు ఎంటిటిలకు అందజేసి భారత్ విశ్వబంధుగా కీర్తిపొందిందని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో ఫార్మా పరిశ్రమ మద్దతు ఎంతో అవసరమని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్‌ది అని, త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2027 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని, ఇందుకోసం పిఎం గతిశక్తి ద్వారా అద్భుతమైన మౌలిక సదుపాయాల కల్పనకు పూనుకున్నారని అన్నారు. ప్రస్తుతం మనదేశంలో 74 ఆపరేషనల్ విమానాశ్రయాలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. రవాణా, హైవే బడ్జెట్ కేటాయింపులు 2014 తరువాత 500శాతం పెరిగాయని, దేశంలో జాతీయ

>>2

## అన్నారం, సుందిళ్ల మరమ్మతులు పూర్తి

# ఎత్తిపోతలకు రెడీ

### ఎన్‌డిఎస్ఎ సలహా మేరకు ఖరీఫ్‌కు నీరు

6లో

## కాళేశ్వరం పంపు హౌజ్‌లపై

# నేటి నుంచి ఘోష్ విచారణ



### ఇంజినీర్లు, కాంట్రాక్టర్లకు ఇప్పటికే వెళ్లిన ఆదేశాలు
### చీఫ్ ఇంజినీర్ హరీరామ్‌కు ప్రత్యేక సమన్లు

**హైదరాబాద్, జూలై7,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులోని పంపుహౌజ్‌ల మునక తదితర అంశాలపై నీటి పారు దలశాఖ ఇంజనీర్లను సోమవారం జస్టిస్ పిసిఘోష్ విచారణ చేయనున్నారు. లక్ష్మీ, సరస్వతి, పార్వతి పంప్‌హైజ్‌ల ఇంజనీర్లను కాంట్రాక్టర్లను విచారణకు హాజరుకావాలని జస్టిస్ ఆఫీస్ నుంచి ఆదేశాలు వెళ్ళాయి. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం సంబంధించిన అంశాలను పర్యవేక్షించిన ఇఎన్‌సి జనరల్, ఇఎన్‌సి ఆపరేషన్ అండ్ మేంటనెన్స్,రామగుండం సిఇ, కమీషనర్ ఆఫ్ డిజైన్ సిఇ, క్వాల్టీ కంట్రోల్ సిఇ, పంప్‌హౌజ్ సంసబందించిన ఎస్‌ఇలు, ఇఇలు సోమవారం హాజరుకాబోతున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించిన ఇంజనీర్ ఇన్ చీఫ్ హరీరాం విచారణకు హాజరుకావాలని ప్రత్యేకంగా సమన్ చేశారు. చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పి.పద్మావతి రావు కూడా సోమవారం పినాకి చంద్రఘోస్ ముందు హాజరుకాబోతున్నారు. పంపుహౌజ్ నిర్మించిన కాంట్రాక్టర్లు వారి వర్క్ ఆర్డర్ ఎంబి బుక్కులు ఇతర పేమెంట్స్ అకౌంట్స్‌తో సహా హజరుకావాలని ఘోష్ ఆదేశాలు జారీచేయడంతో వారు కూడా సోమవారం విచారణకు తమ ప్రతినిధులను పంపబోతున్నట్లుతెలిసింది. వారినుంచి పంపుహౌజ్‌ల నుంచి నీటి ఎత్తిపోయడం, నీటి లభ్యతపై ఇచ్చిన డిపిఆర్, బ్యారేజిల డిజైన్‌ప్లానింగ్ నిర్వహణ తదితర అంభాలపై జస్టిస్ విచారణచేపడుతారని తెలుస్తోంది.

>>2

# ఎపి, తెలంగాణ నాకు రెండు కళ్లు


## ఎపిలో విజయానికి తెలంగాణ శ్రేణులు కృషి చేశాయి

### అన్నదమ్ములు విడిపోతే చిన్న చిన్న సమస్యలు వస్తాయ్
### ఆ సమస్యలు శాశ్వతంగా ఉండవు, కష్టపడితే సంపాదన పెరుగుతుంది
### ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన చంద్రబాబు, ఘనంగా కార్యకర్తల స్వాగతం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై7:** ఏపీలో విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషిచేశారని ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. తెలంగాణ గడ్డపై టిడిపికి పునర్వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ,తెలంగాణ తనకు రెండుకళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. అంతకు ముందు రాష్ట్ర విభజన సమయంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసంఐం శనివారం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయ్యారు. అందుకోసం శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చిన చంద్రబాబునాయుడు శనివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర విభజన సమస్యలపై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఏపీ సిఎం చంద్రబాబునాయుడు ఆదివారం ఉదయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన సందర్భంగా కార్యకర్తలు, నేతలు ఆయనకు స్వాఘతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీఅభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఏపీలో విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు, ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుక్చారని, సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన అని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేని, పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదన్నారు. తెలంగాణలో టిడిపి అధికారానికి దూరమే 20 ఏళ్లు గడిచినా పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతోందని చెప్పారు. తెలుగు జాతి ఉన్నంత వరకు టిడిపి జెండా రెపరెపలాడుతుందని, సంక్షోభాన్ని అవకాశంగా మలచుకని మళ్లీ అధికారంలోకి వచ్చామన్నారు. నన్ను జైల్లో పెట్టినపుపడు టిడిపి శ్రేణులు చూపించిన చొరవ మరువలేదని, ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారన్నారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేదన్నారు. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డానన్నారు.నాలెడ్జీ ఎకానమీకి టిడిపి హయాంలో నాంది పలికామని, నా తర్వాత కాంగ్రెస్, బిఆర్ఎస్ అభివృద్ధిని

>>2



ఖాజాగూడలోని ది కేవ్ పబ్

# కొత్త 'మత్తు'లో నగరం

## ఎలక్ట్రిక్ మ్యూజిక్‌తో అదరగొట్టిన సైకడలిక్ పార్టీ

### అరెస్టయిన వారిలో అధికులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులే

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి వినీత్ (పక్క ఫొటో)



## కేవ్‌పబ్‌పై పోలీసుల దాడి.. 25 మందిలో పాజిటివ్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూలై 7 ప్రభాతవార్త:** 'సైకడలిక్ పార్టీ'... మహానగరంలో ప్రస్తుతం ఇదో ట్రెండింగ్ పార్టీగా మారింది. చెవులు చిల్లులు పడే ఎలక్ట్రిక్ మ్యూజిక్ ప్లే చేసే ఈ పార్టీకి రావాలంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మదకద్రవ్యాలు తీసుకున్న వారే రావాలి. ఈ పార్టీల కోసం నగరంలోని పబ్‌ల నిర్వాహకులు ప్రత్యేకంగా డిజెలను రప్పిస్తున్నారు. ఆన్‌లైన్ సోషల్ మీడియా వేదికగా సైకడలిక్ పార్టీల మీద ప్రచారం చేస్తూ కస్టమర్లను ఆకర్షిస్తున్నారు. తాజాగా శనివారం రాత్రి ఐటి కారిడార్ పరిధిలోని ఖాజాగూడలో గల ది కేవ్ పబ్‌లో నిర్వహించిన సైకడలిక్ పార్టీ మీద పోలీసులు దాడులు చేశారు. పార్టీలో పాల్గొన్న 55మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 25మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలడంతో పోలీసులు వారందరిని అరెస్టు చేశారు. రాయదుర్గం పోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటీ, టిజిఎన్‌బి, ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఆదివారం

>>2

## సింగరేణి నైనీ బొగ్గుకు

# ఒడిశా గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌కు చెందిన ఒడిసాలోని నైనీ బొగ్గు గనులకు ప్రధాన అడ్డంకి అయిన అటవీ అనుమతులకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. కేంద్రం చొరవతో స్పందించిన ఒడిసా ప్రభుత్వం నైనీ బొగ్గు గనులకు అవసరమైన అటవీ అనుమతులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి నైనీ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ వాఖలు 2022 అక్టోబరులోనే అనుమతులు ఇచ్చాయి. అయితే వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ జాప్యం కావడంతో నైనీ ప్రాజెక్టుకు ఇంత వరకూ ఒడిసా ప్రభుత్వం స్పందించ లేదు. అటవీ అనుమతులపై గత ప్రభుత్వం

>>2


ఆదివారం ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్రను తాడు లాగి ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఒడిశా సిఎం మోహన్ చరణ్ తదితరులు

# ఫార్మా వాటా 5%

>> రహదారుల నెట్‌వర్క్ 2014లో 91వేల కిలోమీటర్లు ఉంటే నేడు లక్షన్నర కిలోమీటర్లకు చేరిందన్నారు. దేశంలో రైల్వే శాఖ సైతం దాదాపు 3వేల కిలోమీటర్ల ఫ్రైట్ కారిడార్స్ నిర్మాణానికి సిద్ధమయ్యిందన్నారు. దేశంలో విదు ్యత్ డిమాండ్ 2014లో 136గిగావాట్స్ ఉంటే నేడు అది 244 గిగావాట్స్‌కు చేరిందన్నారు. ఆరోగ్య రంగంపై కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రణాళికతో మెడికల్ కాలేజీల సంఖ్య 82శాతం పెరిగిందని అన్నారు. 2014లో 51,348 మెడికల్ సీట్లు ఉంటే నేడు వాటి సంఖ్య 1లక్షా 9వేలకు చేరిందన్నారు. మౌళిక సదుపాయాల అభివృద్ధితో ఫార్మా వంటి రంగాల్లో మరింత వ ృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో అవినీతిరహిత పాలన, ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్ అందిస్తున్నట్లు తెలిపారు. కాలం చెల్లిన 1562 చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు 15వేల కోట్ల నిధు లను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే బల్క్ డ్రగ్ పార్కులో మౌలిక వసతుల కల్పన పెంచేందుకు మోడీ ప్రభుత్వం ఆర్థిక సహకారాన్నిఅందజేస్తుం దని అన్నారు. భారతీయ ఫార్మాఅంతర్జాతీయ ప్రమాణాలను అందుకునేలా ఫార్మాసూటికల్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ స్కీం దోహదం చేస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంతో దేశంలోని 12కోట్ల కుటుంబాలకు 5లక్షల రూపాయల వైద్యభీమా కల్పిస్తున్నామని, ప్రధాని జనఔషదీ కేంద్రాలతో 50నుంచి 90% తక్కువ ధరకు మందులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫార్మా రంగసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్త 'మత్తు'లో నగరం

>> మాదాపూర్ డిసిపి కార్యాలయంలో డిసిపి వినీత్ వెల్లడించారు... ఐటి కారిడార్ పరిధిలోని ఖాజాగూడ ప్రధాన రహదారి మీద ఉన్న ది కేవ్ పబ్‌లో శనివారం రాత్రి ఎలక్ట్రిక్ మ్యూజిక్‌తో కూడిన సైకడలిక్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ పార్టీలో ప్లే చేసే సంగీతాన్ని ఎంజాయ్ చేయాలంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మదకద్రవ్యాలను సేవించి రావాల్సి ఉంటుంది. పబ్ యజమానులు రాజేశ్, అభినవ్, సాయిక్రిష్ణ, సన్నీల ఆధ్వర్యంలో పబ్ మేనేజర్లు అబ్దుల్లా ఆయుబ్(24), ఆర్.శేఖర్‌కుమార్(52)లు ఈ పార్టీని ఆర్గనైజ్ చేశారు. పార్టీలో ఎలక్ట్రిక్ మ్యూజిక్ కోసం డిజె ఆపరేటర్లు బెంగళూరుకు చెందిన సందీప్ శర్మ(44), మేడ్చల్‌కు చెందిన ఏ.సాయి గౌరంగ్(26)లను రప్పించారు. శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఈ పార్టీ కోసం రెండు రోజుల ముందు నుంచే ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రచారం నిర్వహించారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ప్రారంభమైన పార్టీకి టిసిఎస్, అమెజాన్ వంటి సాఫ్ట్‌వేర్ సంస్థల ఉద్యోగులతో పాటు పలువురు విద్యార్థులు, ఇతరులు 55మంది హాజరయ్యారు. కాగా ఈపార్టీపై సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు, సైబరాబాద్ ఎస్ఒటీ, టిఎస్ఎఎన్‌బి, ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బ ృందాల ఆధ్వర్యంలో రాత్రి 11 గంటల ప్రాంతంలో ది కేవ్ పబ్ మీద దాడులు నిర్వహించారు. పబ్‌లో నిర్వహిస్తున్న పార్టీలో పాల్గొన్న 55మందికి టిఎస్ఎఎన్‌బి కిట్‌ల ద్వారా పరీక్షలు నిర్వహించగా, అందులో 25మందికి పాజిటీవ్‌గా తేలింది. పార్టీలో పాల్గొన్న వారిలో 17మంది గంజాయి, ఇద్దరు గంజాయితో పాటు కొకైన్, 4గురు గంజాయితో పాటు ఎండిఎంఎ, ఒకరు ఎండిఎంఎ డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. వీరంతా డ్రగ్స్ తీసుకొని పార్టీకి హాజరైనట్లు గుర్తించారు. దీంతో డ్రగ్స్ తీసుకున్న 24మందితో పాటు మరో నిర్వాహకుడిని పోలీసులు అరెస్టు చేశారు. పబ్ యజమానులు రాజేశ్, అభినవ్, సాయిక్రిష్ణ, సన్నీలు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల మీద ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. డ్రగ్స్ తీసుకున్న వారితో పార్టీ ఏర్పాటు చేయడం, మోతాదుకు మించి మ్యూజిక్ ప్లే చేయడంతో పబ్ మీద చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఐటి ఉద్యోగులు, విద్యార్థులు...**

పార్టీకి వచ్చి, డ్రగ్స్ తీసుకొని పోలీసులకు పట్టుబడిన వారిలో సాఫ్ట్‌వేర్ సంస్థల ఉద్యోగులు, విద్యార్థులు అధికంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. పార్టీని ఏర్పాటు చేసిన పబ్ మేనేజర్లు ఆయుబ్, శేఖర్‌కుమార్, డిజె ఆపరేటర్లు సందీప్‌శర్మ, సాయిగౌరవ్‌లు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. వీరితో పాటు పార్టీలో పాల్గొన్న మహ్మద్ అద్నాన్ బారీ(23), మహ్మద్ ఆలీ(29), సాయికిరణ్(31), జి.మనీష్(39), చింతం పూజిత్(24), మహేష్‌చంద్ర(24), మహ్మద్ యాసిన్(22), రఫీ నిజామీ(22), సాయిప్రణీత్(23), కె.కిరణ్(25), ఎన్.సందీప్(24), పి.వంశీక్రిష్ణ(24), మహ్మద్ అర్బాజ్(24), మీర్జా అసద్ అహ్మద్(25), మహ్మద్ సయ్యద్ రజా(26), పి.శివ(22), నవాజుద్దీన్(29), హరిక్రిష్ణ(26), మధుసైదం(24), అనీస్ ముష్రఫ్(39), రోహిత్ వర్మ(26)లకు పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్లు తేలడంతో పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడిన వారి తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేపడుతామని డిసిపి తెలిపారు.

# జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

>> మృతిచెందాడు. మరో 400 మందివరకూ గాయపడినట్లు తేలింది. వీరందరినీ ఆసుపత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. రెండోరోజు యాత్రలో ఆటంకాలు ఎదురయితే మంగళవారం కూడా యాత్ర కొనసాగిస్తారు. జగన్నాథుడి నందిఘోష్‌రథం, బలభద్రుని తాళధ్వజ రథం, సుభద్రా దేవి దర్పదళన్‌రథాలు గుండిచా ఆలయానికి బయలుదేరాయి. తొలిరోజు ఆగిన రథయాత్ర సోమవారంఉదయం తొమ్మిది గంటలకు మళ్లీ ప్రారంభిస్తారు. జగన్నాధుడు, బలరాముడు,సుభద్రలరథాలు గుండిచా ఆలయంలోనే ఉంటాయి. అక్కడే అనేకరకాల వంటకాలు తయారుచేసి నివేదిస్తారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈసాంప్రదాయం నేటికి యధాతథంగా అమలవుతోంది. అత్యంతప్రతిష్టాత్మకంగా రెండురోజులుపాటు జరిగే జగన్నాథ రథయాత్రఅంగరంగ వైభవంగా ప్రారంభం అయింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రథయాత్రలో పాల్గొనేందుకు ఒడిశాకు వచ్చారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝీలు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి ఈసందర్భంగా ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదికపైనుంచి రథయాత్రను తిలకించారు. ఇకజగన్నాథ రథయాత్రకు దేశవ్యాప్తంగా లక్షలాదిగాభక్తులు తరలివచ్చారు. జగన్నాథుడినిదర్శించుకుని రథయాత్రలో పాల్గొన్నారు. ఏటా ప్రపంచంలోనే అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహించే పూరి జగన్నాథ రథయాత్ర ఆదివారం ప్రారంభించారు. 1971నుంచి జరుగుతున్న ఈ రథయాత్రను ఈసారి మరింత వైభవంగా 2రోజులపాటునిర్వహిస్తున్నారు. మోహన్‌చరణ్ మాఝీ నేతృత్వంలోని ఒడిశాప్రభుత్వం జగన్నాథ రథయాత్రకు విస్తృత ఏర్పాట్లుచేసింది. పూరీ ఆలయ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లోకెల్లా ప్రత్యేకమైనది ఈ జగన్నాథరథయాత్ర. రథయాత్ర అత్యంతప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఉత్సవం ప్రతి ఏటా జూన్‌లేదా జులైలో నిర్వహిస్తారు. ఈ రథయాత్రలో శ్రీకృష్ణుడు,బలరాముడు,సుభద్ర విగ్రహాలను పూరీ నగర వీధుల్లో ఊరేగిస్తారు. ఈ రథం దాదాపు 45 అడుగుల ఎత్తు, 35 చదరపు అడుగుల వైశాల్యంతో ఉంటుంది. దీనికి 7అడుగుల వ్యాసం కలిగిన 16చక్రాలు ఉంటాయి. దాదాపు 4వేలమంది భక్తులు కలిసి ఈరథాన్ని లాగుతారు. నేత్రపర్వంగా సాగే ఈఉత్సవాన్ని వీక్షించేందుకు దేశంనలుమూలలనుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తారు. ఏటా కొత్తరథాన్ని తయారుచేయడం ఇక్కడిప్రత్యేకత. ఈకార్యక్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్,ఒడిశా సీఎం మోహన్‌చరణ్‌తోపాటు మాజీ సీఎం నవీన్ పట్నాయక్ కూడా హాజరయ్యారు.

# ఎపి, తెలంగాణ నాకు రెండు కళ్లు

>> కొనసాగించాయన్నారు. కలిసిమెలిసి ఉండాలనే నా చివరి రక్తపుబొట్టు వరకు ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ అన్నదమ్ముల్లాగా విడిపోయారని ఏపీ సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు విడిపోయినా అన్నదమ్ముల్లాగా ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అన్నదమ్ములు విడిపోయినప్పుడు చిన్నచిన్న సమస్యలు వస్తాయని, అయితే ఈ సమస్యలు శాశ్వతంగా ఉండొద్దని, వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని చెప్పారు. అన్నదమ్ములుగా విడిపోయినా కూడా బయటివాడు మన మీదికి వస్తే మనిద్దరం ఒక్కటేనని నిరూపిస్తాం, అవునా కాదా అంటూ అక్కడున్న జనాలను ప్రశ్నించారు. అదే విధంగా విడిపోయిన తర్వాత ఎవరి కుంపటి వారిదేనని, కష్టపడితే బాగా సంపాదించుకుని సుఖపడతారని చంద్రబాబు చెప్పారు. ఎవరి సంపాదన వారికేనని,ఐకమత్యంగా ఉంటగే ఇద్దరికీ బలమని, తెలుగు జాతి ఒక్కటే,మనం మాట్లాడే భాష ఒక్కటేనని గుర్తు చేశారు. తెలుగుజాతిని పరిరక్షించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చంద్రబాబు చెప్పారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభలో 42 మంది ఎంపీలు ఉండేవారని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయాక ఈ సంఖ్య తగ్గిందని చెప్పారు. ఆంధ్రా,తెలంగాణ అని కాకుండా తెలుగు జాతి ప్రయోజనాలు కాపాడే విషయంలో తాను ముందుంటానని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకనే విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నానని, దాన్ని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారని, ఆయనకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుభాష,జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఏపీ,తెలంగాణ అభివృద్దే టిడిపి ధ్యేయమన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ అని, ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పిరిష్కారమవుతాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్,ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయని, సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగు జాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామన్నారు. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చిందన్నారు. విభజన కంటే వైఎస్సార్ కాంగ్రెస్ పాలనతోనే జరిగిన నష్టం ఎక్కువ అని వివరించారు. యువగళం,నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయన్నారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలి వచ్చారని,రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్ఐఆర్‌లు వచ్చారన్నారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చిందని, ఎన్డీయే కూటమి భారీ మెజారిటీతో గెలిచిందన్నారు. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూసి కంపెనీలు రాలేదని, ఇప్పుడు ఏపీ రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కృషి చేస్తానన్నారు.


భారీ వర్షాల కారణంగా ఆదివారం ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో పూర్తిగా ధ్వంసమైన భద్రినాథ్ జాతీయ రహదారి

# ఇక వడివడిగా 6 ప్రాజెక్టులు

>> చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు,వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గోదావరి బేసిన్‌లో ఉన్న నీల్వాయి ప్రాజెక్టు,పింప్రి ప్రాజెక్టు,పాలెంవాగు,మత్తడివాగు,ఎస్సారెస్పీ స్టేజ్2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకుదాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది. తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని,వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని,ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. నీల్వాయి ప్రాజెక్టు ద్వారా మంచిర్యాల జిల్లా,పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా పాలెంవాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా,ఎస్సారెస్పీ స్టేజ్2తో వరంగల్,మహబూబాబాద్,ఖమ్మం,జనగాం,సూర్యపేట జిల్లాలకు సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది.

**ఆరు ప్రాజెక్టులు వడివడిగా నిర్మాణం చేపట్టాల్సిందే**

గోదావరి కృష్ణా బేసిన్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిని పెట్టి ప్రాధాన్యత క్రమంలో నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఇరిగేషన్ అధికారులతో సమావేశమై అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకొని రావాలని రేవంత్‌రెడ్డి కోరారు. గోదావరి బేసిన్‌లోని నీలంవాగు, పిప్రీ, పాలెంవాగు, మత్తడివాగు,ఎస్సారెస్పీస్టేజి-2 సదర్మట్ ప్రాజెక్టు వేగంగా చేయాలని ఆదేశించారు. గోదావరి కృష్ణానదిలో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలు ఇంజనీర్లను అడిగి వాటి సమస్యలను పూర్తిగా అధ్యయనం చేశారు. ఇప్పటికే నిధులుఖర్చుపెట్టి మధ్యలో నిలిపివేసిన వాటిని కూడా రైతులకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఆయకట్టు భూములకు నీళ్ళు పారించే డిస్ట్రిబ్యూటరీ, వ్యవస్థలపై దృష్టిపెట్టాలని కోరారు. గత ప్రభుత్వం పదేండ్లలో ప్రాజెక్టులన్నీ పంప్‌హౌజ్‌లకు పరిమితమైంది. మెయిన్ కాల్వలు,డిస్ట్రిబ్యూటర్ ఆయకట్టు నీటిని అందించే కాలువలు నిర్మించకుండా వదిలివేసింది. గత ప్రభుత్వం ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలాయి. నాణ్యత ప్రమాణాలు కూడా సరిగా పాటించకపోవడంతో వాటి భవితవ్యం కూడా ప్రమాదకంగా మారిందని ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను కూడ నిర్లక్ష్యం చేయడంతో నల్లగొండ,ఖమ్మం జిల్లాలు ఎడారిగా మానాయని ఆవేదన చెందారు. కృష్ణా బెసిన్‌పై పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతో పొరుగున ఉన్న రాష్ట్రాలు నీటిని కృష్ణా బేసిన్ దాటించి తరలించుకుపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.

## వారం - వర్జ్యం

తేది : 08-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ పూర్తి
పుష్యమి ఉ.6.02
వర్జ్యం రా.7.48-9.32
దు.మ.12.47-1.39, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.9.40-10.30,
సా.5.00-5.45
రాహుకాలం - ఉ.7.30-9.00

## వారాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** రుణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివా దాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. ఇంటాబయటా చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందుతుంది.ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాళేశ్వరం పంపు హౌజ్‌లపై నేటి నుంచి ఘోష్ విచారణ

>> ఇది ఇలా ఉంటే కాళేశ్వరం ఆనకట్టకు సంబంధించి జూన్ నెలలో ఆగిపోయిన విచా రణ నేటి నుంచి ప్రారంభం కాబోతున్నది. జూన్ నెలలో నీటిపారుదల ఇంజనీర్లను నిర్మా ణ సంస్థల ప్రతినిధులను మౌఖికంగా విచారణ సందర్భంగా వెలువరించిన అంశాలను అఫిడ విట్ల రూపంలో అందించాలని కోరారు.

ఆయన ఆజ్ఞమేరకు వారు దాఖలు చేసిన అఫిడ విట్లను వచ్చే పక్షం రోజుల్లో విశ్లేష చేయ బోతున్నారు. మౌఖిక విచారణ, అఫిడవిట్ల లోని అంశాల ఆధారంగా ఘోష్ నివేదిక తయారించడానికి లేదా ఇతర ప్రాంతాలకు విచారణ పరిధిని విస్తరించడానికి అవసరమైతే కొంత మంది పెద్దతలను తన ఆఫీసుకు రప్పించడానికి కూడా సిద్ధమౌతోన్నట్లు తెలిసింది.

బిఆర్‌కె భవన్‌లో పదవ అంతస్తులో బహిరంగ విచారణ జరిపే అవకాశం ఉందని దాదాపు సెలవులు కలుపుకొని పక్షంరోజుల పాటు ఈ విచారణ ఉంటుంది. మొత్తంగా పది పనిదినాలు విచారణకొనసాగే అవకాశం ఉంది.

# సింగరేణి నైనీ బొగ్గుకు ఒడిశా గ్రీన్‌సిగ్నల్

>> హయం నుండి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వరకూ పలు ప్రయత్నాలు చేసినా ఫలితం కనిపించ లేదు. ఎట్టకేలకు వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ అందడం వంటి కారణాలతో అటవీ అనుమతులకు అడ్డంకులు వైదొలగాయి. కాగా నైనీ బొగ్గ గనులకు సంబంధించి అటవీ భూమ ఉల బదలీ, ఇతర అనుమతుల విషయంలో ఒడిశా ప్రభుత్వాన్ని తాజాగా సింగరేణి అధికారులు కలిశారు. అటవీ అనుమతులు రావడంతో వీలైనంత త్వరితగతి అటవీ భూముల బదలాయింపు చేయాలని ఒడిశా ప్రభుత్వాన్ని అధికారులు కోరారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:07/07/24

**NAGARAJA SERIES Dr No:1**
1st Prize Rs.5000/- NA 796659
2nd Prize Rs.1000000/- 997193
3rd Prize Rs.7000/- 17634
4th Prize Rs.3500/-
05178 08779 29181 38863 53448
53519 62890 80386 83799 85523
5th Prize Rs.200/-
2048 2707 4061 4517 5370
6960 7073 7309 7932 9674
6th Prize Rs.100/-
1124 1310 2135 2360 3747
5742 6157 6378 9423 9928
7th Prize Rs.50/-
070 182 272 366 459
526 650 759 803 912
8st Prize Rs.100000/- 796659
9st Prize Rs. 50000/- 96659
10st Prize Rs. 30000/- 6659
11st Prize Rs. 1000/- 659
12st Prize Rs. 100/- 59
13st Prize Rs. 10/- 9

**SINGAM SERIES Dr No:1**
1st Prize Rs.5000/- SG 430923
2nd Prize Rs.1000000/- 599456
3rd Prize Rs.7000/- 40281
4th Prize Rs.3500/-
07595 28067 31908 39446 46385
52777 78191 81324 94383 97186
5th Prize Rs.200/-
1094 4007 4360 6030 6477
7078 7486 7593 9123 9346
6th Prize Rs.100/-
0723 1822 2045 2150 4489
5364 5455 5514 5590 7467
7th Prize Rs.50/-
075 107 299 341 460
518 631 716 830 975
8st Prize Rs.100000/- 430923
9st Prize Rs. 50000/- 30923
10st Prize Rs. 30000/- 0923
11st Prize Rs. 1000/- 923
12st Prize Rs. 100/- 23
13st Prize Rs. 10/- 3

DrawDate on:07/07/24

**KUIL SERIES Dr No:1**
1st Prize Rs.5000/- KE 827349
2nd Prize Rs.1000000/- 814349
3rd Prize Rs.7000/- 50875
4th Prize Rs.3500/-
02895 24729 42104 45310 59350
66047 66858 66890 84754 99643
5th Prize Rs.200/-
1926 2387 2402 2773 3497
5137 6771 7343 9340 9728
6th Prize Rs.100/-
0822 1725 2109 2135 2755
7178 8556 9232 9586 9753
7th Prize Rs.50/-
019 117 274 342 466
583 604 783 857 930
8st Prize Rs.100000/- 827349
9st Prize Rs. 50000/- 27349
10st Prize Rs. 30000/- 7349
11st Prize Rs. 1000/- 349
12st Prize Rs. 100/- 49
13st Prize Rs. 10/- 9

**ROSA SERIES Dr No:1**
1st Prize Rs.5000/- TB 380646
2nd Prize Rs.1000000/- 771340
3rd Prize Rs.7000/- 43497
4th Prize Rs.3500/-
12703 13020 39374 43437 64003
83213 85018 87470 92095 99699
5th Prize Rs.200/-
0962 1873 4036 5015 5101
5274 6326 6747 9578 9974
6th Prize Rs.100/-
0745 2931 3728 3805 4577
7314 7729 8485 9207 9466
7th Prize Rs.50/-
089 182 287 351 401
524 655 738 892 924
8st Prize Rs.100000/- 380646
9st Prize Rs. 50000/- 80646
10st Prize Rs. 30000/- 0646
11st Prize Rs. 1000/- 646
12st Prize Rs. 100/- 46
13st Prize Rs. 10/- 6

DrawDate on:07/07/24

**DEAR SERIES Dr No:1**
1st Prize Rs.5000/- CL 282234
2nd Prize Rs.1000000/- 136725
3rd Prize Rs.7000/- 97368
4th Prize Rs.3500/-
06182 37974 47041 53290 60018
75074 76174 82913 93609 98936
5th Prize Rs.200/-
2527 2876 3017 3190 3542
5573 5710 9359 9401 9593
6th Prize Rs.100/-
1802 2768 3687 5065 5496
5658 7672 7701 8347 8800
7th Prize Rs.50/-
043 198 287 305 461
562 607 722 808 902
8st Prize Rs.100000/- 282234
9st Prize Rs. 50000/- 82234
10st Prize Rs. 30000/- 2234
11st Prize Rs. 1000/- 234
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

**ABBLE SERIES Dr No:1**
1st Prize Rs.5000/- EK 208442
2nd Prize Rs.1000000/- 627929
3rd Prize Rs.7000/- 09778
4th Prize Rs.3500/-
06135 12371 32252 37639 44223
77748 82718 87032 93788 99212
5th Prize Rs.200/-
0728 1637 2183 2318 3980
4898 6021 6095 7779 9263
6th Prize Rs.100/-
1308 1441 1616 1934 5345
5958 6473 7463 8433 8606
7th Prize Rs.50/-
014 103 244 355 413
585 649 798 873 918
8st Prize Rs.100000/- 208442
9st Prize Rs. 50000/- 08442
10st Prize Rs. 30000/- 8442
11st Prize Rs. 1000/- 442
12st Prize Rs. 100/- 42
13st Prize Rs. 10/- 2

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:07/07/24

**THANGAM SERIES Dr No:1**
1st Prize Rs.100000/- 383933
2nd Prize Rs.7000/- 68700
3rd Prize Rs.3500/-
16489 16776 29893 37089 51458
52136 57836 57842 67854 89669
4th Prize Rs.200/-
0688 3887 5193 5485 7323
7589 7800 7864 9619 9877
5th Prize Rs.100/-
0775 1406 1515 3562 3815
5615 6572 8283 8354 8496
6th Prize Rs.50/-
006 195 259 340 449
541 695 761 813 949

**NALLANERAM SERIES Dr No:1**
1st Prize Rs.100000/- 592659
2nd Prize Rs.7000/- 29210
3rd Prize Rs.3500/-
03283 25604 32531 38811 40131
64705 69622 77268 81209 91899
4th Prize Rs.200/-
0872 1664 2122 2417 3575
5401 5412 7702 8292 8861
5th Prize Rs.100/-
1922 3541 5020 5296 5517
6065 9495 9567 9580 9655
6th Prize Rs.50/-
066 130 233 390 428
515 693 726 821 979

DrawDate on:07/07/24

**KUMARAN SERIES Dr No:1**
1st Prize Rs.100000/- 845408
2nd Prize Rs.7000/- 27121
3rd Prize Rs.3500/-
03877 05967 11694 17174 24520
66354 66845 74083 80000 99039
4th Prize Rs.200/-
0923 1322 3749 4738 4884
5045 5599 7311 8030 9637
5th Prize Rs.100/-
0825 1092 2013 2530 3978
4509 5282 7571 8975 9264
6th Prize Rs.50/-
084 110 210 307 411
575 666 775 835 912

**VISHNU SERIES Dr No:1**
1st Prize Rs.100000/- 647101
2nd Prize Rs.7000/- 37359
3rd Prize Rs.3500/-
05635 07941 17828 32479 35744
41167 53604 72409 85613 90507
4th Prize Rs.200/-
0260 1455 1744 1995 2501
3370 4856 6330 7705 8719
5th Prize Rs.100/-
1764 2057 2980 3382 6700
7362 7701 7758 9286 9478
6th Prize Rs.50/-
075 156 292 340 447
581 600 799 874 949

DrawDate on:07/07/24

**SWARNALAXMI SERIES Dr No:1**
1st Prize Rs.100000/- 863794
2nd Prize Rs.7000/- 96690
3rd Prize Rs.3500/-
17189 28297 39577 41322 52131
52646 63163 74259 85694 96368
4th Prize Rs.200/-
0044 0307 2222 3073 4182
4508 4797 5049 7558 7880
5th Prize Rs.100/-
0535 0714 2970 3025 3228
4581 5223 5917 8353 8365
6th Prize Rs.50/-
095 172 277 364 412
564 674 788 812 939

**LION SERIES Dr No:1**
1st Prize Rs.100000/- 351323
2nd Prize Rs.7000/- 95329
3rd Prize Rs.3500/-
16728 27412 38513 49389 51507
62731 73740 84392 84733 95561
4th Prize Rs.200/-
0480 0602 2706 4310 4354
4617 5839 6151 6536 7201
5th Prize Rs.100/-
0751 0970 1474 2049 4118
4645 4732 5168 9940 9994
6th Prize Rs.50/-
065 149 221 374 414
555 636 753 899 986



జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి తదితరులు

## జగన్నాథ రథయాత్రను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (ముషీరాబాద్), జులై 7, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించే జగన్నాథ రథయాత్రను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆదివారం ఎన్టీఆర్ స్టేడియం నుండి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు కొనసాగిన ఈ రథయాత్రను రేవంత్‌రెడ్డి ముందుగా చీపురుతో ఊడ్చి, గుమ్మడికాయతో దిష్టితీసి, హారతి ఇచ్చి, టెంకాయకొట్టి, ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగన్నాథ రథయాత్రలో పాలు పంచుకోవల్సిన బాద్యత ప్రభుత్వానిదేనని, ఈ యాత్రలో పాల్గొనటం ఎంతో ఆనందాన్ని, అనుభూతిని కలిగిస్తోందని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఇస్కాన్‌కు అభినందనలు తెలియచేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం అందరిదీ అని, సర్వమతాలకు స్వేచ్ఛ, అవకాశాలను ఇస్తామని, మా ప్రభుత్వం మత సామరస్యాన్ని పాటిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాగుండాలని, పాడి పంటలు బాగా పండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భగవంతుని వేడుకుంటున్నానని తెలిపారు. రథయాత్ర సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రథయాత్ర సాగే మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఎన్టీఆర్ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర నారాయణగూడ, హిమాయత్‌నగర్, టీటీడీ దేవాలయం, బషీర్‌బాగ్, అబిడ్స్, ఎంజే మార్కెట్ కూడలి మీదగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ చేరుకుంది. వేడులలో సంగీత కచేరీలు, మహాహారతి, ప్రవచనాలు, భక్తులకు ఉచిత ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఎక్కడికక్కడ రంగవల్లికలతో, నృత్యగీతాలతో జగన్నాథ రథయాత్రకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల ్కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, వివిధ రాష్ట్రాలకు చెందిన ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నివాసం నుండి ఎన్టీఆర్‌ట్రస్ట్ భవన్‌వరకు భారీ ర్యాలీ

### రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు

**హైదరాబాద్ (పంజగుట్ట), జులై 7, ప్రభాతవార్త:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు ఏపీ సీయంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారిగా ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌కు విచ్చేస్తున్న సందర్భంగా నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ఉదయం జూబ్లీ హిల్స్‌లోని తన నివాసం నుండి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ట్రస ్టభవన్‌కు విచ్చేయుచున్న సందర్భంగా అభిమానులు వందలాదిగా ఎదురేగి ఘనస్వాగతం పలికారు. జూబ్లీహిల్స్ నివాసం నుండి ఎన్టీఆర్‌ట్రస్ట్ వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కాన్వాయ్ ట్రస్ట్‌భవన్ సమీపానికి చేరుకునే సమయంలో టీటీడీపీ నాయకుల ఆధ్వర్యంలో భారీగా ఎదురేగడమే కాకుండా మహిళలతో బోనాలు ఎత్తించి సాంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. డబ్బు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో బంజారాహిల్స్ ప్రాంతం అంతా మారుమోగిపోయింది. ఈ సందర్భంగా వెస్ట్‌జోన్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగరవ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం అభిమానులు ట్రస్ట్‌భవన్ వద్దకు చేరుకుని తమ అభిమాన నాయకుడిని చూసి కేరింతలు కొట్టారు.

## ప్రభాకర్ ఆత్మహత్యపై నిష్పాక్షికంగా విచారణ

### బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటాం: డిప్యూటీ సిఎం భట్టి

**చింతకాని, జులై 7, ప్రభాతవార్త:** రైతు ప్రభాకర్ ఆత్మహత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేయిస్తామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివార పేర్కొన్నారు. మండలంలో ప్రొద్దుటూరుకు చెందిన చేపల సొసైటీ సభ్యులు తన భూమిలో ఉన్న మట్టి మెరకను తొలగించారని రైతు ప్రభాకర్ మన స్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు విడియో ద్వారా మిగతావారి ద్వారా తెలిసిందని, రైతు తండ్రితో వారి సతీమణి, పిల్లలతో మాట్లాడామని ఈ సంఘటన చాలా బాధాకరమని, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ప్రొద్దుటూరులో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతును ఆత్మహత్యకు పురిగొల్పిన వ్యక్తులు ఎవరైనా సరే నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించానని పేర్కొన్నారు.


**పట్టించుకోని రెవెన్యూ పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి:పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

చట్టాన్ని రక్షించే అధికారులే లంచగొండిలుగా మారారని, అటువంటి అధికారుల వల్ల రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగం ఎమ్మెల్యే పల్లా రాజశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభాకర్‌రావు కుటుంబాన్ని రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం ఆదివారం పరామర్శించారు. ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ తరుపున రైతు కుటుంబానికి రూ. 2 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు.

## బస్సులో 4 కిలోల బంగారం పట్టివేత

### నడుముకు చుట్టుకుని తీసుకెళ్తున్న నిందితులు అరెస్ట్

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పసిడి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో, బంగారం స్మగ్లర్లు విజృంభిస్తున్నారు. తాజాగా 4కిలోల బంగారపు బిస్కెట్లను బస్సులో అక్రమంగా తరలిస్తూ డైరెక్టరేట్ ఇంటెలిజెన్స్ అధికారులకు పట్టుబడ్డారు ఇద్దరు నిందితులు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. కలకత్తా నుంచి హైదరాబాదుకి బస్సులో వస్తున్న ఇద్దరు నిందితులు విదేశీ బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ డీఆర్ఐ అధికారులకు



చిక్కారు. రూ.2,89,90,000 కోట్లు విలువ చేసే బంగారాన్ని వీరు ఒక పౌచ్‌లో భద్రపరిచి నడుముకి చుట్టుకుని తరలించే ప్రయత్నం చేశారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న అధికారులు నిందితులను అరెస్ట్ చేసి బంగారాన్ని సీజ్ చేశారు. కస్టమ్స్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి నిందితులను రిమాండుకి తరలించారు. నిందితులు బంగారం ఎక్కడినుంచి స్మగ్లింగ్ చేస్తున్నారనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఇటీవలె ఒక నిందితుడు అబుదబి నుంచి హైదరాబాద్‌కు 806 గ్రాముల బంగారాన్ని పౌడర్‌గా మార్చి ఉండలు చేసి మర్మాయంలో అమర్చి స్మగుల్ చేసే ప్రయత్నం చేయగా శంషాబాద్ కస్టమ్స్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# పోస్టుమార్టం.. ఎందుకు ఆలస్యం?

**పోలీసులు విచారించి నివేదిక ఇచ్చేవరకూ మార్చురీలోనే మృతదేహం**

**అప్పటిదాకా కుటుంబసభ్యులకు తప్పని ఎదురుచూపులు**

**అన్ని సౌకర్యాలుంటే రాత్రివేళల్లో పోస్టుమార్టంకు కేంద్రం అనుమతి**

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త :** ఎవరైనా వ్యక్తి చనిపోయిన సందర్భంలో ఆ వ్యక్తి ఎలా మరణించాడు? శరీరంలోని ఏ భాగానికి గాయాలయ్యాయి ? అందుకు గల కారణాలు ఏమిటి? అనే అంశాలను తెలుసుకోవడంలో పోస్టు మార్టం కీలకంగా మారుతుంది. అయితే, కొన్ని సందర్భాల్లో పోస్టుమార్టం కోసం రోజుల తరబడి ఆసుపత్రుల్లోనే మృతదేహాలను ఉంచాల్సి వస్తోంది. సహజ మరణం కాకుండా రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, హత్యలు వంటి ఘటనల్లో మృతి చెందిన వ్యక్తులకు పోస్టుమార్టం నిర్వహించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి. మెడికో లీగల్ కేసుల్లోని (ఎంఎల్‌సి) మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించే సమయంపై ఎన్నో రోజులుగా చర్చ జరుగుతోంది. వ్యక్తి మృతి చెందిన ప్రాంతంలో సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు ఘటన జరిగిన పూర్వాపరాలపై విచారణ జరిపిన తరువాత వైద్యులకు అనుమతి ఇస్తేనే పోస్టుమార్టం నిర్వహించే పద్ధతి ప్రస్తుతం అమలులో ఉంది. ఇదంతా జరగడానికి ప్రస్తుతం రెండు మూడు రోజులు పడుతుండటంతో మృతుడు లేదా మృతురాలి బంధువులు దీనంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రులైన హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతో పాటు వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ మాత్రమే పోస్టుమార్టం సౌకర్యం ఉండేది. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో మెడికల్ కాలేజీ ఉన్న ప్రధాన ఆసుపత్రులన్నింటిలో పోస్టుమార్టం సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. అయినప్పటికీ కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వల్ల మృతదేహాన్ని తమకు అప్పగించే వరకూ కుటుంబ సభ్యులు, బంధువులు వేచి చూస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, సూర్యాస్తమయం తరువాత పోస్టుమార్టం నిర్వహించకూడదని బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న పద్ధతికి రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలికింది. పోస్టుమార్టం




నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రులలో శవపరీక్షలను 24 గంటల పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీ ముఖ్యంగా అవసరమైన లైటింగ్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాలు ఉంటే రాత్రి వేళల్లో సైతం పోస్టుమార్టం నిర్వహించవచ్చని కేంద్ర ఆరోగ్య శాఖ జారీ చేసిన మార్గదర్శకాలలో స్పష్టం చేసింది. అయితే, హత్య, ఆత్మహత్య, అత్యాచారం, కుళ్లిపోయిన మృతదేహాలతో పాటు అనుమానాస్పద కేసులకు మాత్రం రాత్రిపూట పోస్టుమార్టం నిర్వహించరాదని ఆ మార్గదర్శకాలలో పేర్కొంది. ఇక రాత్రిపూట చేసే పోస్టుమార్టాలకు తప్పనిసరిగా వీడియో చిత్రీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఇదిలా ఉండగా, మెడికో లీగల్ కేసులు మినహా మిగతా కేసులన్నింటికీ రాత్రి వేళల్లో పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నాగేందర్ తెలిపారు. ప్రస్తుతం ఉస్మానియాకు పోస్టుమార్టం నిమిత్తం 20 నుంచి 30 వరకు మృతదేహాలు వస్తున్నాయన్నారు. సహజ మరణం కాకుండా మరేదైనా కారణంతో నిమిత్తం మృతదేహం ఆసుపత్రికి వస్తే రాత్రి వేళల్లో పోస్టుమార్టం పూర్తి చేస్తున్నామని తెలిపారు. హత్య, ఆత్మహత్య వంటి ఘటనలో పోలీసులు ఇంక్వెస్ట్ చేసి పంచనామా నిర్వహించిన పక్షంలో సంబంధిత ప్రక్రియను నిర్వహించి కుటుంబ సభ్యులు, సమీప బంధువులకు అప్పగిస్తున్నామని వెల్లడించారు. ఒక్కో మృతదేహానికి కేసును బట్టి ఒక గంట నుంచి గంటన్నర సమయంలో పోస్టుమార్టం పూర్తి చేస్తున్నామనీ, పోలీసులు అనుమతి ఇవ్వని పక్షంలో మాత్రమే ఆలస్యమవుతోందని ఈ సందర్భంగా డా.నాగేందర్ వెల్లడించారు.

# నేడు రష్యాకు ప్రధాని మోడీ

## మూడేళ్ల తర్వాత రష్యాతోపాటు ఆస్ట్రియాకు కూడా..

**న్యూఢిల్లీ, జులై 7:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత మొట్టమొదటిసారిగా ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో పర్యటనకువెళుతున్నారు. రష్యాతోపాటే ఆస్ట్రియా దేశంలో కూడా ఆయన పర్యటిస్తారు. మూడోసారి ప్రధాని బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా రష్యాలో అడుగుపెడుతున్న మోడీ అనేక అంశాలపై పుతిన్‌తో చర్చలుజరుపుతారని అంచనా. రష్యాలో భారత రాయబారి వినయ్‌కుమాం ్మాట్లాడుతూ ఈ పర్యటన ఎంతో చెప్పుకోదగిన ప్రాధాన్యత కలిగిందన్నారు. ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు నేతలు పరస్పరం సమీక్ష నిర్వహిసానతరని, ఇతర ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపైనా చర్చలు జరుపుతారని రాయబారి చెప్పారు. మూడేళ్ల తర్వాత మోడీ రష్యాలోపరనయటిస్తున్నారని, వార్షిక సదస్సు స్థాయిలో సమావేశాలు రెండుదేశాల్లోను జరుగుతాయని, రష్యా సమాఖ్య అధ్యక్షుడు, ప్రధానిమోడీలు 2021లో ఈ సదస్సులో పాల్గొన్నారని మరలా సోమవారం జరిగే సదస్సులో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈమూడేళ్లలోను ప్రపంచంలో అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయని, రెండుదేశాలమధ్య బంధం కూడా మరింత శక్తివంతం అయిందన్నారు. ప్రధానిమోడీ 22వ భారత రష్యా వార్షిక ద్వైపాక్షిక సదస్సులో పాల్గొనేందుకే రష్యా వెళుతున్నారు. 2021లో ఇదే సదస్సు న్యూఢిల్లీలోజరిగింది. భారత్‌కు సహజ వనరులపరంగా రష్యా అంత్యంత ప్రియమైన దేశంగా నిలుస్తోంది. రెండుదేశాలమధ్య వాణిజ్యబంధం కూడా మరింత బలపడింది. ప్రధానిమోడీ మాస్కోకు సోమవారం మధ్యాహ్నం చేసుకుంటారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఇచ్చే ప్రైవేటు విందుకు హాజరవుతారు. అనంతరం మంగళవారం రష్యాలో ఉన్న భారత సంతతి ప్రజలను కలుసుకుంటారు. అలాగే రష్యాలోభారతీయ సమాఖ్యలనుద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కోలోని ఎగ్జిబిషన్ సందర్శించే మోడీ అదృశ్య సైనికుడి స్థూపం వదనద నివాలులర్పిస్తారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర అంశం పక్కనపెడితే రెండుదేశాలమధ్య బలమైన మైత్రి ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి వివాదాన్ని సామరస్యంగా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ స్పష్టంచేసిన అంశాన్ని రాయబారి స్పష్టంచేసారు. 2019లో ప్రధానిమోడీ రష్యాకు వచ్చారు. బ్రిక్స్‌గ్రూప్ దేశాల



సదస్సుకోసం మోడీ సుదూర తూర్పునగరం వ్లాదివోస్టోక్ నగరంలో జరిగిన సదస్సులో పాల్గొన్నారు. ప్రపంచంలోనే ముడిచమురు వినియోగంలో మూడో అతిపెద్ద దేశంగా భారత్ ఉంది. అందులోనూ రష్యాచమురును డిస్కౌంట్‌ధరలకే కొనుగోలుచేస్తోంది. కాగా మోడీ పుతిన్‌తోజరిపే భేటీలో ఉక్రెయిన్‌యుద్ధం ప్రస్తావన కూడా ఉంటుందని విదేశాంగనిపుణుల అంచనా.

## ఆత్మహత్యాయత్నం చేసిన అశ్వారావుపేట ఎస్ఐ ఆస్పత్రిలో మృతి

### పై అధికారుల వేధింపులే కారణం?

### ఐదుగురిపై కేసు నమోదు

**హైదరాబాద్ (బేగంపేట) జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను ఆత్మహత్య ఘటన విషాదాంతమైంది. సికిందరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పురుగులమందు తాగడం వల్ల రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, డయాలసిస్ చేస్తున్నారని, లివర్ కూడా పూర్తిగా దెబ్బతిందని ఆయన బంధువులు తెలిపారు. సీఐ జితేందర్‌రెడ్డి సహా నలుగురు కానిస్టేబుళ్ల పనిలో సహకరించకపోవడమే కాకుండా కులం పేరుతో వేధించారని, ఆత్మ హత్యాయత్నం అనంతరం ఎస్సై శ్రీను ఓ వీడియోలో తన గోడు వెళ్ల బోసు కున్నాడు. ఈ కేసులో ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. గత నెల 30న స్వయంగా కారు నడుపుకుంటూ వెళ్లిన ఎస్సై శ్రీను ఎంతకీ తిరిగి రాక పోవడంతో అశ్వారావుపేట పోలీసులు గాలింపు చేపట్టారు.

ఈలోగా ఆయనే 108కి ఫోన్‌చేసి తాను మహబూబాబాద్‌లో పురుగులమందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డానని చెప్పాడు. ఆ ప్రాంతానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఆయనను హుటాహుటిన హైదరాబాద్ తరలించారు. సికిందరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయింది. ఆత్మహత్యకు ముందు ఎస్సై శ్రీను తన మొబైల్ నుంచి బంధువులకు, స్నేహితులకు ఓ మెసేజ్ పంపించాడు. అందులో ఉన్న తాధికారులు వేధింపులు, సహచర సిబ్బంది చేసిన అవమానాలు తట్టుకోలేకే ఆత్మహత్య చేసుకుంటున్నా. ఆఖరి క్షణంలో భార్యాబిడ్డలు గుర్తుకురావడంతో బతకాలి అనిపించి ఇప్పుడే 108కి కాల్ చేసా. నా ఫోన్‌లో అన్ని ఆధారాలు న్నాయి. నా రివాల్వర్‌ను పోలీస్‌స్టేషన్‌లో సరెండర్ చేసా. పత్రికల్లో నాపై వార్తలు రాయించి అవినీతిపరుడిగా చిత్రీకరించారు. వేధింపుల గురించి డిఎస్పీ దృష్టికి తీసుకువెళ్లినా స్పందించలేదు. అందుకే సూసైడ్ చేసుకుంటున్నా అని వాట్సప్ చేసాడు. ప్రస్తుతం ఎస్సై ఫోన్‌ను ఉన్నతాధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## పంచాయతీరాజ్ శాఖకు భారీగా నిధులు కావాలి

### ఆర్థిక శాఖకు భారీగా ప్రతిపాదనలు

### రూ.51వేల కోట్లు బడ్జెట్ కావాలని కోరిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు కావాలంటే భారీగా నిధులు కావాలి. ?ఇప్పటికే నిధులు లేక గ్రామాలు నీరసించి పోతున్నాయి. అభివృద్ధి అటకెక్కింది. రహదారులు, డ్రైనేజీలు ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామాలలో పరిస్థితి అధ్వాన్నామారింది. ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతీరాజ్ శాఖకు భారీగా నిధులు కావాలని నిధులను కేటాయించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆర్థికశాఖను కోరింది.

రూ.51వేల కోట్లు అవసరం అవుతాయని కోరింది. 2024లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కంటే కూడా అదనంగా నిధులు విడుదల చేయాలని కోరింది. శనివారం జరిగిన సమావేశంలో కూడా మంత్రి సీతక్క ఆర్థిక శాఖ మంత్రిని కోరింది. పంచాయతీరాజ్‌శాఖకు రూ.23వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు.

అయితే ఈ మొత్తం సరిపోదన్నారు. అదనంగా కావాలని సీతక్క కోరింది. పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన చేయూత పథకానికి రూ.22వేల కోటున అవసరం అవుతాయని, ఆసరా పెన్షన్ల కోసం రూ.12వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు.

వీటితో పాటు రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులను కేటాయించాలని కోరింది. అదేవిధంగా స్వయం సహాయ సంఘాల రుణాల భీమా, ప్రమాద భీమా ఇలా వివిధ రకాలుగా పంచాయతీరాజ్ శాఖకు కేటాయించిన నిధుల కంటే కూడా అదనంగా కేటాయించాలని మొత్తం రూ.51వేల కోట్ల మేర అవసరం అవుతాయని, ఈ మొత్తాలన్ని కేటాయించాలని ఆర్థిక శాఖ అధికారులను మంత్రి సీతక్క కోరుతున్నారు

## మీటర్ల తనిఖీలకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న పాతబస్తీవాసులు

**హైదరాబాద్ (చార్మినార్), జులై 7, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ మీరాలం విద్యుత్ సెక్షన్ పరిధిలోని గుంతల్ షా దర్గా బస్తీలో శనివారం విద్యుత్ మీటర్ల తనిఖీల కోసం వెళ్లిన చార్మినార్ డివిజనల్ డిపికి చెందిన విద్యుత్ అధికారులతో పాటు సిబ్బందిని స్థానిక బస్తీ వాసులు అడ్డుకున్నారు.విద్యుత్ మీటర్లను తనిఖీలు చేయవద్దంటూ గుంతల్ షా దర్గా బస్తీ వాసులు విద్యుత్ అధికారులతో గొడవకు దిగటంతో అధికారులు అక్కడ నుంచి వెనుతిరిగారు.దీంతో పరిస్థితి సద్దు మణిగింది.డిపి డిఇ కరుణాకర్ ఆధ్వర్యంలో శనివారం సౌత్ జోన్ డిపి ఎడిఇ శ్రీనివాస్,ఎఇలు నర్సింగరావు,రవి వర్మ,రామారావుతో పాటు మరి కొంత విద్యుత్ అధికారులు,విద్యుత్ సిబ్బంది కలిసి మీరాలం విద్యుత్ సెక్షన్ పరిధిలోని గుంతల్‌షా దర్గా బస్తీలో విద్యుత్ మీటర్ల తనిఖీల కోసం వెళ్లారు.బస్తీలోని రెండు విద్యుత్ మీటర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మీటర్లను అమర్చారు.

కాగా గుంతల్ షా దర్గా బస్తీ వాసులు మీటర్లు మార్చ వద్దంటూ అధికారులతో గొడవకు దిగారు. చేసేది లేక అధికారులు తిరిగి పాత మీటర్లను అమర్చటంతో పరిస్థితి సద్దు మణిగింది.అధికారులు తనిఖీలు చేసి రాసిన కాగితాలను సైతం బస్తీ వాసులు లాకున్నారు. కాగా గతంలో పాతబస్తీలో విద్యుత్ అధికారులు,సిబ్బందిపై దాడి జరిగిన సంఘటనలతో విద్యుత్ తనిఖీలు చేయాలంటనే



విద్యుత్ అధికారులను అడ్డుకున్న స్థానిక బస్తీవాసులు

విద్యుత్ అధికారులు, సిబ్బంది ్భయపడుతున్నారు.

**అధికారులు, సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు : చార్మినార్ డిఇ**

పాతబస్తీ చార్మినార్ డివిజన్ పరిధిలో విద్యుత్ మీటర్ల తనిఖీలు చేసే విద్యుత్ అధికారులు,సిబ్బంది విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చార్మినార్ టిజిఎస్ఎస్‌పిడిసిఎల్ డివిజనల్ ఇంజనీరు టి.లింగయ్య గౌడ్ తెలిపారు.

పాతబస్తీలో గుంతల్ షా దర్గా బస్తీలో విద్యుత్ మీటర్ల తనిఖీల కోసం వెళ్లిన డిపి విద్యుత్ అధికారులు,సిబ్బందిపై కొంత మంది బస్తీ వాసులు అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించటం చట్టరీత్యా నేరమని ఆయన తెలియజేశారు. వినియోగ దారులు అధికారంగా మీటర్లు ఏర్పాటు చేసుకుని సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సహకరించాలని ఆయన కోరారు.

విద్యుత్ అధికారులు,ఉద్యోగుల విధులకు ఆటంకం కలగిస్తే సెక్షన్ 221,132,121/1 కేసులు పెడతామని ఆయన తెలిపారు.గుంతల్ షా దర్గాలో తినిఖీలు చేయటానికి వెళ్లిన ఆదానీ కంపెనీకి చెందిన ఉద్యోగులను బస్తీ వాసులు తరిమి వేశారని కొన్ని ఎలక్ట్రానిక్ మీడియాలలో తప్పుడు వార్తలు ప్రచారం అయ్యాయని, ఆదానీ కంపెనీ వారు రాలేదని, విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది మాత్రమే తనిఖీలలో పాల్గొన్నారని డిఇ లింగయ్య గౌడ్ వెల్లడించారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడిన,మీటర్లు నడవకుండ చేసిన వారిపై కూడ కేసులు పెడతామని డిఇ లింగయ్యగౌడ్ తెలిపారు.

## గ్రూప్-1 మెయిన్స్‌కు 31,382 మంది అర్హత

### అక్టోబర్ 21 నుంచి 27 వరకు పరీక్షలు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకి సంబంధించిన ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమికషన్(టీజీపీఎస్సీ) ప్రకటించింది. ప్రిలిమ్స్‌కి హాజరైన 3.02 లక్షల మందిలో 31,382 మంది మెయిన్స్‌కి అర్హత సాధించినట్టు కమిషన్ ప్రకటించింది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించనున్నారు. జూన్ 9న రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 897 కేంద్రాల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. పరీక్షకి 4,03,667 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,03,645 మందికి హాల్ టికెట్లను జారీ చేశారు. అందులో 3,02,172 మంది ప్రిలిమ్స్ పరీక్షకి హాజరయ్యారు. వారిలో 31,382 మందిని 1:50 నిష్పత్తిలో మెయిన్స్ పరీక్షలకి ఎంపిక చేశారు. స్పోర్ట్స్ కోటాలో మెరిట్ అభ్యర్థుల లిస్టును అభ్యర్థులు సమర్పించిన ఫామ్-1ను పరిశీలించిన అనంతరం ప్రకటించనున్నట్టు కమిషన్ ప్రకటించింది. మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షలకి వారం రోజుల ముందు నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కమిషన్ ఆదివారం ప్రకటనలో స్పష్టం చేసింది. గ్రూప్-1 తుది ఫలితాలు ప్రకటించిన అనంతరం ప్రిలిమ్స్‌లో అభ్యర్థులు పొందిన మార్కులు, కటాఫ్ మార్కుల వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారని తెలిపింది.

## ఎస్పీడిసిఎల్ యాప్ డౌన్లోడ్ షురూ

### ఆరు రోజుల్లో 1.92 లక్షల మంది వినియోగం

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త :** కరెంటు బిల్లుల చెల్లింపులో అమెజాన్, ఫోన్ పే, గూగుల్ పే తదితరత థర్డ్ పార్టీ యాప్‌లపై ఆంక్షలు విధించడంతో వినియోగదారులు విద్యుత్ పంపిణీ సంస్థ యాప్‌లపై దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల యాప్‌ల వినియోగం పెరిగింది. ఇందులో భాగంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో కేవలం ఆరు రోజుల్లో ఒక లక్షా 92 వేల మంది వినియోగదారులు ఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ చేసుకోవడం విశేషం. కాగా ఐదు రోజులుగా ఈ ఎస్పీడీసీఎల్ యాప్ ద్వారా 2.5 లక్షల మంది వినియోగదారులు తమ కరెంటు బిల్లులను చెల్లించినట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి.

## నటుడు రాజ్‌తరుణ్‌పై ఆరోపణలు

### మీడియా ముందుకు లావణ్య



**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాజ్ తరుణ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని లఘు చిత్రాల నటి లావణ్య ఆరోపించారు. గత కొద్ది రోజులుగా నటుడు రాజ్ తరుణ్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తున్న లావణ్య తాజాగా మరోసారి మీడియా ముందుకు వచ్చారు. రాజ్ తరుణ్ నుంచి, నటి మాల్వీ నుంచి, ఆమె సోదరుడి నుంచి తనకు ప్రాణహాని ఉందనీ, తనని వదిలించుకుని నటి మాల్వీని పెళ్ళి చేసుకోవాలని రాజ్‌తరుణ్ చూస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రాజ్ తరుణ్‌తో తనకి గుడిలో పెళ్ళయిందని చెప్పారు. 11 యేళ్లుగా కొనసాగిన తమ ప్రేమబంధాన్ని, 7 ఏళ్ళుగా చేసిన సంసారాన్ని మరచిపోయి, తనకు సంబంధం లేని డ్రగ్స్ కేసుని అడ్డం పెట్టుకోవడమే కాకుండా మస్తాన్ సాయితో సంబంధం అంటగట్టి తన పేరును చెడగొట్టాడని ఆరోపించారు. తన జీవితం మొత్తం రాజ్‌తరుణ్‌పైనే ఆధారపడి ఉందని, ఈ వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తానని పేర్కొన్నారు. తనకు భద్రత ఇవ్వాలంటూ పోలీసులను కోరిన లావణ్య, ఈ మేరకు నార్సింగి పోలీసులకు తగిన ఆధారాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

వార్త

ధైర్యం అన్నదే అసలయిన సంపద.
ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం.

-జేమ్స్ చెర్రీ

# సునాక్ ఓటమికి కారణాలెన్నో!


ప్రపంచదేశాలను ఎక్కువగా ఆకర్షించిన సామ్రాజ్యవాద దేశం ఎన్నికలు అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసాయి. ఒకప్పుడు దేశాలను ఏలుతూ ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన బ్రిటన్‌రాజ్యం ఆర్థిక సంక్షోభంతోపాటు బ్రెగ్జిట్‌తో అన్నింటా వైఫల్యాలు సవాళ్లనే ఎదుర్కొంది. ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టేందుకుగాను ఆర్థికవేత్త అయిన రిషిసునాక్ పదవీబాధ్యతలు చేపట్టినా రెండున్నరేళ్ల ఆయన పాలనను ప్రజలు తిరస్కరించారు. 14ఏళ్ల తర్వాత బ్రిటన్‌లో లేబర్‌పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చింది. అదికూడా సునామిలాంటి విజయంతో పాలన పగ్గాలు చేపట్టింది. మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, లేబర్‌పార్టీ చీఫ్ కీర్‌స్టార్మర్ ఇప్పుడు బ్రిటన్‌కు ప్రధాన మంత్రి అయ్యారు. అయితే అత్యంత సమర్థుడిగాను, ఆర్థిక సంస్కరణల పరంగా అనుభవం ఎంతో ఉన్న రిషిసునాక్ ఓటమివెనుక కారణాలేంటి? ఎందుకు ఇలా కన్సర్వేటివ్స్ పార్టీఘోరంగా ఓటమి చవిచూసింది. ప్రధానిగా రిషిసునాక్‌కు అనుభవం సరిపోలేదా? ఆయన్ను వెంటాడినలోపాలు, సవాళ్లు ఏమిటి? ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధి, నిరుద్యోగం, జాతీయ ఆరోగ్య సేవాసంస్థ పనితీరుతెన్నులే ఆయన్ను ఓటమికి చేరువచేశాయా అన్నది ఇప్పుడు నిపుణులు సంధిస్తున్న ప్రశ్నలు. ముఖ్యంగా కన్సర్వేటివ్స్ పార్టీ పాలన చేపట్టిన గడచిన పదేళ్లలో ఐదుగురు ప్రధానులుమారారు. బ్రెగ్జిట్, కొవిడ్ కట్టడి విధానం, బహుళ నాయకత్వ పోటీలు, పార్టీలో సిద్ధాంతపరమైన విభేదాలు ఈపార్టీకి ప్రజల్లో ఏహ్యభావాన్ని పెంచింది. అంతేకాకుండా బ్రిటన్‌లో జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయింది. ఎన్‌హెచ్‌ఎస్ వెయిటింగ్ జాబితా కూడా చేంతాడులా పెరిగింది. అక్రమ వలసలు బ్రిటన్ తలుపులుతట్టాయి. ఇవన్నీ కలగలిపి టోరీల ఓటమికి ప్రధానకారణాలుగా నిలిచాయి. అంతేకాకుండా సునాక్ 11బిలియన్ పౌండ్లవడ్డీని అనవసరంగా చెల్లించారన్న విమర్శలున్నాయి. బ్రిటన్‌లో ప్రభుత్వరంగ నికర రుణం2.6లక్షలకోట్ల పౌండ్లుగాఉంది. జిడిపిలో 98 శాతానికి ఉన్నట్లు అంచనా. అంటే ప్రతిపౌరుని నెత్తిన 37,900పౌండ్ల భారం ఉన్నట్లు ఆర్థికనిపుణులు అంచనా వేసారు. అలాగే కొవిడ్ కట్టడి ప్రణాళికలు ప్రజల్లో మంచి పేరుతెచ్చినా తదనంతరం జరిగిన పార్టీగేట్ కుంభకోణాలు కన్సర్వేటివ్స్ పార్టీపట్ల ప్రజల్లో చులకన భావాన్ని పెంచాయి. వీటన్నింటినీ అధిగమించేందుకు ఎన్నికలకు ముందు గతఏడాది రిషిసునాక్ ఐదు వాగ్దానాలు చేసారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆర్థికవ్యవస్థకు ఊతం ఇచ్చే ప్రణాళికలు, అప్పులు తగ్గించడం, నేషనల్ హెల్త్‌స్కీం కింద వేచి ఉండే వ్యవధిని తగ్గించడం, చిన్నచిన్న పడవల్లో అక్రమంగా వలసవస్తున్న వారిని నిరోధించడం అనే హామీలు ఇచ్చారు. జులైలో సాధారణ ఎన్నికలకు రిషిసునాక్ స్వయంగా పిలుపునిచ్చారు. ఆనాటికి ద్రవ్యోల్బణం బ్రిటన్‌లో మూడేళ్ల కనిష్టం అంటే 2.3శాతానికి చేరింది. దీనివల్ల దేశం ఆర్థికమాంద్యం నుంచి బయట పడుతున్నదనే ప్రజలంతా భావించారు. అప్పులు పెరుగుతుంటే తగ్గుతున్నాయని రిషిసునాక్ చెప్పడంగణాంకసంస్థలు పెద్ద తప్పిదంగా భావించాయి. ఇదిలా ఉంటే సునాక్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి చూస్తే జాతీయ ఆరోగ్య పథకం కింద వెయిటింగ్ పీరియడ్ భారీగాపెరిగింది. ఆయన అధికారంలో ఉండగానే వైద్యులంతా సమ్మెలకు దిగారు. అలాగే చిన్నపడవల్లో అక్రమవలసలు వస్తున్నవారందరినీ రువాండాకు తరలించాలనే ప్రధాని నిర్ణయంకూడా తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఇది అత్యంత వ్యయభరితమైనదని ఎన్నికలకుముందు ఇలా రువాండాకు తరలిస్తే కన్సర్వేటివ్స్ పార్టీకి తీరని నష్టం జరుగుతుందని కూడా విమర్శలు వచ్చాయి. పన్నురహిత పింఛన్‌ను, 18 ఏళ్లు నిండిన వారంతా ఏడాదిపాటు నిర్బంధ జాతీయ సేవచేయాలన్న పథకాలపైనా ఎన్నికల్లో చేసిన ప్రచారాలు కన్సర్వేటివ్స్ పట్ల ముఖ్యంగా రిషిసునాక్‌పైనా విముఖతను పెంచాయి. వాస్తవానికి సునాక్ బాధ్యతలు చేపట్టే సమయానికి పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పార్టీని ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించి కొంతవరకూ విజయం సాధించగలిగారు. కానీ ఎన్నికలకు ముందుచేసిన సర్వేల్లో లేబర్ పార్టీ కంటే కన్సర్వేటివ్స్ పార్టీ వెనుకబడింది. ఆనాడే సర్వేలన్నీ లేబర్‌పార్టీ విజయం ఖాయమని తేల్చిచెప్పేసాయి. వీటికితోడు ఎన్నికల ముందే పలువురు మంత్రులతోపాటు అనేకమంది ఎంపిలు కూడా రాజీనామా చేసారు. ఇవన్నీ అధిగమించడం రిషిసునాక్‌కు పెనుసవాలుగానే మారినా కొంతలోకొంత అన్నింటినీ దాటుకుని ధైర్యంతో నిలబడగలిగారనే చెప్పాలి. తొలిభారత సంతతి బ్రిటన్ ప్రధానిగా ముద్రపడిన రిషిసునక్ స్వతహాగానే ఆర్థికవేత్త. గోల్డ్‌మ్యాన్ శాక్స్‌లో బిలియన్‌డాలర్ల ఫండ్‌ను సమర్థవంతంగా నిర్వహించి పేరుతెచ్చుకున్నారు. రిచ్‌మండ్స్ నుంచి పోటీచేసి గెలుస్తూవచ్చారు. ఓటమిని ధైర్యంగా అంగీకరించిన నేతగాకూడా ఇప్పుడు నిలిచారు. ఓటమి నుంచి నేర్చుకోవాల్సింది కూడా ఎంతోఉంది. భవిష్యత్తులో లేబర్‌పార్టీ నుంచి ఎదురయ్యేసవాళ్లను అధిగమించడంలోకన్సర్వేటివ్ నేతగా ఆయన పార్టీని కూడా ముందుకు నడిపించాల్సిన అవసరంఎంతో ఉంది. ప్రధాని పదవికి రాజీనామా చేసినా పార్టీలోనే కొనసాగుతానన్న సునాక్‌స్థానంలో ఇప్పుడుటోరీలు మరోనేతను ఎంపికచేయడంపై దృష్టిసారించారు. అయితే బ్రిటన్ చరిత్రలో ఎన్నడూలేనంత ఘోరంగా ఈసారి టోరీలు ఓటమి చవిచూసారు. 650మందిసభ్యులున్నపార్లమెంటు హౌస్‌ఆఫ్‌కామన్స్‌లో కేవలం 121స్థానాలకు మాత్రమే పరిమితం కావడంచూస్తే గడచినకాలంలో టోరీల వైఫల్యాలెన్నోఉన్నాయనే భావన సర్వత్రావ్యక్తమైంది. అందువల్లనే సమర్థుడైన ఆర్థికమంత్రి అయినప్పటికీ సునాక్ పాలన తీరుపట్ల బ్రిటన్‌ప్రజలు విముఖతచూపించినట్లుఈ ఎన్నికలఫలితాలు స్పష్టంచేసాయని నిర్ద్వందంగా చెప్పాలి.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### చట్టాలు అమలు అవుతున్నాయా?

ముఖ్యమంత్రిగారు చట్ట పరిధిలోనే సమస్యలను పరిష్కరించుకోవాలని తిరువూరు శాసనసభ్యునికి హితవు పలికారు. వాస్తవంలోకి వెళితే అక్కడ అధికారులు రాజకీయ అధికారంతో నేరసామ్రాజ్యం నిర్మించుకున్నఘరానా పెద్ద మనిషికి తొత్తులుగా వ్యవహరిస్తూ చట్టాల అమలును తుంగలో తొక్కారు. సదరు ఎమ్మెల్యే విజ్ఞప్తిని పెడచెవిన పెట్టడంవలనే న్యాయం కోసం రోడ్డెక్కే దుస్థితి నెలకొంది. ఆఎమ్మెల్యే స్పందన ప్రజల ఆక్రందనకు అద్దం పడుతుంది. అక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న అధికారులపై చర్యలు శూన్యం. తీసుకున్నా బదలీలతో సరిపెట్టడం పరిపాటి అయింది. ఇంకా చట్ట పరిధి ఎక్కడ? గత ప్రభుత్వ హయాంలో14వేలకుపై చిలుకున్యాయస్థానం ఉత్తర్వులను అధికారులు అమలు చేయని ఘటనలతో బాధితులు కోర్టు తలుపు తట్టవలసి వచ్చింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### విభజన సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు పూర్తయ్యాయి. కానీ కొన్ని విభజన సమస్యలు మాత్రం ఇంకా అలాగేఉన్నాయి. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు రెండింటికీ హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండేది. కానీ భాగ్యనగరం ఇప్పటి నుంచి పూర్తిగా తెలంగాణకు మాత్రమే రాజధాని. రెండు తెలుగు రాష్ట్రాలఉమ్మడి ఆస్తులకుసంబంధించి సుప్రీంకోర్టు, హైకోర్టులో కేసులు నడుస్తూనే ఉన్నాయి. వేల కోట్ల ఆస్తులు ఉన్న సంస్థల విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఇంకా వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా 9,10 షెడ్యూళ్లలో ఉన్న సంస్థల విషయంలో విభజన సమస్యలు ఒక పట్టాన కొలిక్కి రావడం లేదు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ప్రైవేట్ పాఠశాలలపై చర్యలేవి?

మన ఉభయతెలుగు రాష్ట్రాలలో బడులు ప్రారంభమయ్యాయి. కొన్ని చోట్ల ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలలునడుస్తున్నాయి. గ్రౌండ్‌లుకూడా ఉండవు. ఫీజులు వేలకు వేలువసూలు చేస్తున్నారు. ఉపాధ్యాయులకు జీతాలు కూడా అంతంత మాత్రమే ఇస్తున్నారు. కొన్ని చోట్ల అధికారులకు ఈవిషయాలనుతెలిపినా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కావునాప్రభుత్వందీనిపై దృష్టిపెట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### పెరుగుతున్న నేరాలు

దేశంలో జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయన్న పలు నివేదికలుఆందోళన కలిగిస్తున్నాయి. ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అనేకమంది యువతులు పలు నేరాల్లో నిందితులుగా మారటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో అమ్మాయిలపై అఘాయిత్యాలు చేయడంలో, సైబర్ నేరాలు చేయడంలో వీరు ముందుంటున్నారు. భారతదేశంలోని కొందరు మైనర్లు యువకులు హత్యలు, సామూహిక అత్యాచారం, దోపిడీలు, స్నాచింగ్‌లు మొదలైన క్రూరమైన నేరాలకు పాల్పడుతున్నారని ప్రస్తుత రికార్డులు రుజువు చేస్తున్నాయి. చిన్నారులు చేస్తున్న ఇలాంటి నేరపూరిత చర్యలు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. పలు ఆర్థిక ఇబ్బందులతో తల్లిదండ్రులు, పెరుగుతున్న విద్యా వ్యయంకారణంగా తమపిల్లల అదనపుఖర్చులను భరించలేకపోతున్నారు. ఇది పిల్లలు తప్పుడుమార్గాన్ని ఎంచుకోంటారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఒకే పరీక్షా విధానం ఉండాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెయ్యి ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ మేనేజ్మెంట్ పాఠశాలలో ప్రస్తుతం అమలవుతున్న సిబిఎస్‌ఈ ఈవిద్యాసంవత్సరంలో అమలుచేయబోయే పదవతరగతి సిబిఎస్‌ఈ పబ్లిక్ పరీక్షలు, పరీక్షా విధానంపై పరీక్షల అసెస్మెంట్, ఇంటర్నల్ అసెస్మెంట్, మూల్యాంకన విధానంపై ప్రభుత్వం సమీక్షచేయాలనిఉపాధ్యాయులు, విద్యార్థిసంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. వెయ్యి బిసిఎస్‌ఇ పాఠశాలలో ఒకే పాఠశాలలో కొన్నితరగతులకు స్టేట్‌అకాడమిక్ క్యాలెండర్, మరికొన్ని తరగతులకు సిబిఎస్‌ఇ క్యాలెండర్ అమలు చేయాలంటే కష్టతరం. సిలబస్ అందరికీ ఒకటే అయినప్పటికీ రాష్ట్రంలో ఉన్నవిద్యార్థులకు ఒకే పరీక్ష విధానం, సిబిఎస్‌ఈ గుర్తింపు ఉన్న పాఠశాలకు మరొక పరీక్షా విధానం సరైన నిర్ణయంకాదు.

-బి.తిలక్, ఆదిత్యనగర్, శ్రీకాకుళంజిలా

### ఉచితాల కన్నా దీర్ఘకాలిక ప్రయోజనాలే మిన్న

నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం ప్రజలందరికీ అందించేందుకుపాలకులు కృషిచేయాలి. దీంతో అక్షరాస్యత పెరుగుతుంది. ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ చేకూరే అవకాశం ఉంది. ఇక గ్రామాల్లో, పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించడంతో పాటు మంచిరోడ్లు వేయాలి. ప్రజలకిచ్చే ఉచితాలు స్వల్పకాలిక ప్రయోజనాలు కలిగిస్తే ఈపథకాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగిస్తాయి. కనుక పథకాలను అమలు చేయాలి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# చట్టాల మార్పులు న్యాయపాలనకు తోడ్పడుతాయా?

*శిక్ష అంటే న్యాయానికి ఈ కొత్త చట్టాలు ప్రాధాన్యత ఇచ్చాయని కేంద్రహోంమంత్రి అమిత్ షా చెప్పినా చట్టాలు ఆ సూత్రాన్ని ప్రతిబింబించని దాఖలాలు ఎక్కువగానే ఉన్నాయి. బాధితుడికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కొన్ని మార్పులు ఈ చట్టాలలో తేవడం హర్షణీయం. కానీ సెక్షన్ 173(3) బి.యన్.యస్.యస్ ప్రకారం మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలుశిక్ష పడే కొన్నినేరాలలో ఎఫ్ఐఆర్ నమోదు చేయబోయే ముందు ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయడం(డియస్‌పి అనుమతితో) అనేది కాగ్నిజబుల్ అఫెన్స్‌ను సరైన రీతిలో అర్థం చేసుకోకపోవటమే. ఈ సవరణ కోర్టులు తప్పక కొట్టేస్తాయి. ఏవిధంగా ఈ మార్పులను న్యాయవ్యవస్థలు అన్వయిస్తాయో కాలమే నిర్ణయిస్తుంది.*



రావులపాటి సీతారాంరావు

రాజ్యాంగంతో కూడిన ప్రజాస్వామ్యంలో చట్టసభలు చట్టాలను సవరించడం, మార్చడం, తీసివేయడం నిరంతర ప్రక్రియ అని అనుకోవచ్చు. ఈ మధ్యకాలంలో మనదేశంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం నేరాల చట్టాల మీద దృష్టి మరలించి నేరన్యాయచట్టాలను కొత్తగా రూపొందించింది. కొత్త చట్టాలు జులై 1వ తారీఖు నుంచి అమలులోకి వచ్చాయి. 1825లో మెకాలే భారతీయ శిక్షాస్మృతిని మొదటిసారి రూపొందించారు. 1872లో జేమ్స్ స్టీఫెన్ భారతీయ సాక్ష్యాధార చట్టాన్ని రాశారు. మనం కొత్తగా చేసుకున్న ఈనేరన్యాయ చట్టల హేతుబద్ధత ప్రస్తుతం ప్రతిచోటా చర్చాంశంగా మారింది. పాతపేర్లు ఇండియన్ పీనల్ కోడ్, ఇండియన్ క్రిమినల్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్‌యాక్టు బదులుగా భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) భారతీయ నాగరిక సురక్ష సంహిత (బి.యన్.యస్.యస్) భారతీయ సాక్ష్య అధినియం (బి.యస్.ఎ) పేర్లతో కొత్త చట్టాలు వచ్చాయి. పేర్లు మార్చినంత మాత్రాన చట్టాలు కూడా నిజమైన మార్పులతో సవరించబడ్డాయా అన్నది చర్చనీయాంశం. ప్రజల మాట అటుంచి లాయర్లు, పోలీసులు, న్యాయవ్యవస్థలోని వారు పాత పేర్లతోనే సవరిస్తే ఏంపోయింది అని అడుగుతున్నారు. ఇంగ్లీషు పేర్లు ఎన్నో ఏళ్లనుంచి వాడుకలో ఉండటం చేత హో ఈ సెక్షన్ ఈ నేరానికి సంబంధించినదా అని తెలిగ్గా గుర్తించడానికి అవకాశం ఉండేది. అది కొన్నాళ్లపాటు కోల్పోయాం. మాట వరుసకు ఐపిసి 302అంటే హత్యకు సంబంధించిన నేరం అని సామాన్యుడికి కూడా తెలుసు. ఈకొత్త చట్టంలో సెక్షన్ 302 బదులు ఈ 99వచ్చింది. గుర్తుంచుకోవడానికి సమయం పడుతుంది. చట్టాల భాషను, పేర్లను సులభతరం చేయాలన్న ఆధునిక సిద్ధాంతాన్ని పక్కనపెట్టి ఈ కొత్త చట్టాలను రూపొందించారని కొంత మంది విమర్శించవచ్చు. కానీ కొంత లాజిక్‌ను మనం పరిగణనలోకి తీసుకోవాలి. లీగల్ భాష కావాలని జటిలం చేశారా అని సామాన్యుడికి ఆ పుస్తకాలు తిరగేసినప్పుడు సందేహం కలుగుతుంది. అలాంటి సందేహాలను పక్కన పెట్టి అన్ని విధాలా అర్థమయ్యేరీతిలోచట్టాలు కొత్తగా రూపొందించుకొనే అవకాశాన్ని చేజార్చుకున్నామా అన్నఅనుమానం ప్రస్తుతం ఈమార్పులను చూసినప్పుడు ఎవరికైనా రాకమానదు. ఈ చట్టాలను మార్చే నేపథ్యంలో నేరచట్టాలతో సంబంధం నెరిపే పోలీసులకోసం చేసిన సంస్కరణలు కూడా పరిగణనలోకి తీసుకున్నట్లయితే బాగుండేది. కొన్ని సంస్కరణల సారాంశాన్ని శిక్షాస్మృతిలో చేర్చినట్లయితే పోలీసుల బాధ్యత వృత్తిరీత్యా మరింతగా పెరిగే అవకాశం ఉండేది. అందరూ ఎక్కువగా పరిగణనలోకి తీసుకొని చర్చిస్తున్నసెక్షన్, భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 124ఏ ను అయితే తొలగించారు కానీ



దాని స్థానంలో సెక్షన్ 152ను ప్రవేశపెట్టారు. ఈ సెక్షన్ గతంలోని రాజద్రోహం (124ఏ)కంటే ఎక్కువ ప్రమాదకరమైన నిబంధనలతో కూడివున్న సెక్షన్‌గా రూపొందించబడింది. రాజద్రోహం బదులుగా దేశద్రోహం పేరు పెట్టారు. అయితేనేం దొందూదొందే అన్న తీరులోనే మార్పుచేయడం జరిగింది. శిక్షను మూడేళ్ల నుంచి ఏడేళ్లకు పెంచారు. ఈ చట్టం కిందచర్యలు తీసుకోవడానికి యధావిధిగా దేశ సమైక్యత, సమగ్రత లాంటి వాటిని ఉటంకిస్తూ ఇంతకుమునుపు మాదిరే అరెస్టులు చేయొచ్చు. పోలీసులను అనవసరంగా బలోపేతం చేస్తుంది ఈ సెక్షన్. మన శిక్షాస్మృతిలో చాలా చట్టాలు కఠినతరమైనవి, ఎక్కువకాలం శిక్షలుపడేవి ఉన్నాయి. ఇలాంటి సెక్షన్లను కొత్త చట్టంలో చేర్చాల్సిన అవసరం లేనేలేదు. దేశ సమగ్రత, దేశ సమైక్యత చట్టం తప్పక కాపాడవల్సిందే కానీ పౌరహక్కులను గురించి కూడా కొత్త చట్టాలు రూపొందించబడినప్పుడు ఆలోచన చేసినట్లయితేన్యాయ చట్టం సమతూకంలో ఉండేది. అధికార దుర్వినియోగానికి పాల్పడేవిధంగా సెక్షన్ 187కింద పోలీసు కస్టడీ రిమాండ్ కాలాన్ని 15 రోజుల నుంచి 90 రోజులు పెంచే అవకాశం ఇవ్వటం అనేక విమర్శలకు తావిస్తున్నది. ఈ సందర్భంగా జస్టిస్ మాలిమత్, మాజీ హోం సెక్రటరీ పద్మనాభయ్య వరకు ఎందరో సూచించిన పోలీసు సంస్కరణలను కొత్త చట్టాలను రూపొందించినప్పుడు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. (సెక్షన్ 113 టెర్రరిస్టు చట్టం పోలీసులకు విచ్చలవిడి అధికారాలు కల్పిస్తున్నదని విమర్శకులూ, న్యాయనిపుణులు భావిస్తున్నారు. నేర స్థలాలు, సెర్చెస్ వీడియోలు తీయడం, దేశంలో ఎక్కడి నుంచైనా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం, నేరస్థలాల్లో ఫోరెన్సిక్ బృందాలతో సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్‌కు తోడ్పడడం, మంచి మార్పులు, చేర్పులుగా గుర్తించాలి. సామాజిక శిక్షలు (జైళ్లకు పంపటం, పెనాల్టీలు విధించడం బదులుగా) చిన్ననేరాలు చేసేవారిలో పరివర్తనకు తోడ్పడుతుంది. ఎఫ్ఐఆర్ నుంచి కేసు డైరీలు, చార్జిషీట్లు, న్యాయ నిర్ణయాలు అన్నికేసులలో డిజిటలైజ్ చేయడం ఒక విధంగా నేరాల రికార్డును రికార్డు చేయడమే. నేర పరిశోధనలో ఈ రికార్డులు ఉపయోగపడతాయి. ఈ కొత్త చట్టాలను ప్రవేశపెట్టబోయే ముందు దేశంలో విస్తృత చర్చకు అవకాశం కలిగించకపోవడం దురదృష్టకరం. కొవిడ్ నేపథ్యంలో పార్లమెంటులో ఈ బిల్లుల మీదసమగ్ర చర్చజరిగిన దాఖలాలులేవు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సూచనలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. పోలీసు కస్టడీకి సంబంధించిన మార్పు చాలావిమర్శలకు దారితీసింది. శిక్ష అంటే న్యాయానికి ఈ కొత్త చట్టాలు ప్రాధాన్యత ఇచ్చాయని కేంద్రహోంమంత్రి అమిత్ షా చెప్పినా చట్టాలు ఆ సూత్రాన్ని ప్రతిబింబించని దాఖలాలు ఎక్కువగానే ఉన్నాయి. బాధితుడికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కొన్ని మార్పులు ఈ చట్టాలలో తేవడం హర్షణీయం. కానీ సెక్షన్ 173(3) బి.యన్.యస్.యస్ ప్రకారం మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలుశిక్ష పడే కొన్నినేరాలలో ఎఫ్ఐ ఆర్ నమోదు చేయబోయే ముందు ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయడం(డియస్‌పి అనుమతితో)అనేది కాగ్నిజబుల్ అఫెన్స్‌ను సరైనరీతిలో అర్థం చేసుకోకపోవటమే. ఈ సవరణ కోర్టులు తప్పక కొట్టేస్తాయి. ఏవిధంగా ఈ మార్పులను న్యాయ వ్యవస్థలు అన్వయిస్తాయో కాలమే నిర్ణయిస్తుంది. ●

# విద్యారంగ సవాళ్లను ఎదుర్కోవడమెలా?

కె. విజయగౌరి

ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా, జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థల లక్ష్యం. గడచిన అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సంస్కరణల ప్రభావం అనేక నష్టాలకు దారితీసింది. సరిగ్గా దేశంలో కొవిడ్ కష్టకాలంలో ఉండగా అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో తీవ్రమైన విద్యాసంస్కరణలను తీసుకొచ్చారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉన్న కరోనా సమయంలో చట్టాలు, జిఓలు తీసుకురావడానికి, అమలుకు సరైన సమయం ఎన్నుకున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతనవిద్యావిధానం 'ఎన్ఇపి'-2020 పేరుతో చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వంఎన్ఇపిలో భాగంగా విద్య పునఃవ్యవస్థీకరణ ప్రాజెక్టు పేరుతో సంస్కరణలు చేపట్టామని ప్రకటించింది. కొద్ది రోజులలో ఎన్ఇపికి అనుగుణంగా జీఓలను, ఉత్తర్వులను జారీ చేసి అమలు చేయడం మొదలు పెట్టింది. 10+2 విద్య నిర్మాణ స్థానంలో 5+3+3+4 విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. పునాది దశ మూడు సంవత్సరాల ప్రీస్కూల్, ప్రాథమిక పాఠశాలలు1,2 తరగతులుగా, ప్రిపరేటరీ దశ 3-5తరగతులుగా, మధ్యదశ 6-8 తరగతులుగా, సెకెండరీ దశ9-12 తరగతులుగా విడదీసింది. ఒకటి నుండి ఐదు తరగతులుగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు వేలసంఖ్యలో 1,2 తరగతులుగా మిగిలిపోయాయి. కి.మీ దూరంలోపల హైస్కూలుకు దగ్గరలో గల ప్రాథమికపాఠశాలల్లో 3,4,5తరగతులను విలీనం చేయడం ఫలితంగా, ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మీడియంను పరిమితం చేయడం ఫలితంగా 2020-21 విద్యాసంవత్సరంలో 46 లక్షలు పైచిలుకుగల విద్యార్థులు 36లక్షలకు తగ్గిపోయారు. హై స్కూలులో ఒకే మీడియం ఆధారంగా ఉపాధ్యాయుల పోస్టులను కుదించారు. పీరియడ్ల సంఖ్య పెరిగి పనిభారం పెరిగింది. రేషనలైజేషన్ ప్రక్రియ పెద్దఎత్తున జరిగింది. ఎంత విచిత్రమంటే హైస్కూలులో 3,4,5 తరగతులను విలీనం చేశారు గనుక ఆ విద్యార్థుల బోధనకు ప్రాథమికోన్నత పాఠశాలల్లో గల స్కూలు అసిస్టెంట్లను హై స్కూలుకు తరలించారు. అంటే ఆ పాఠశాలల్లో చదువుతున్న 6,7,8 తరగతుల విద్యార్థులకు స్కూల్ అసిసెంట్లు అవసరం లేదని భావించారు. సెకండరీ గ్రేడ్‌టీచర్లే వారికి బోధన చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. క్రమేణా యుపి పాఠశాలల్లో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల బాటపట్టారు. ప్రైమరీ పాఠశాలలను హైస్కూల్స్‌లో విలీనం చేయడం వలన విద్యార్థులు అక్కడ ఇమడలేక ప్రైవేట్ స్కూల్స్‌కు కొంతమంది, డ్రాపౌట్స్‌గా కొంతమంది మిగిలారు. మరల మరుసటి యేడాది యుపి స్కూల్స్‌కు స్కూల్ అసిస్టెంట్లు ఉండాలని ఒకే మీడియం అమలు ప్రాతిపదికన హైస్కూల్స్ నుంచి అదనపు పోస్టులుగా తేల్చి యుపి స్కూల్స్‌కి పంపించారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో గందరగోళపరిస్థితులు దాపురించాయి. 2023-24 విద్యాసంవత్సరం నాటికి 39లక్షలు ఎన్రోల్మెంట్ ఉంటుందని ప్రకటించిన రెండునెలల నుండే ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు నాలుగు లక్షలమంది తగ్గిపోయారు. మొదటి సంస్కరణ 3,4,5 తరగతుల విద్యార్థులను బలవంతంగా హైస్కూల్స్‌లో విలీనం చేయడం, రెండవ సంస్కరణ 1,2తరగతులు మాత్రమే ప్రాథమిక పాఠశాలలో మిగిలి ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారడం. మూడవ సంస్కరణ ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లను హైస్కూల్స్‌కు తరలించడం. నాల్గవ సంస్కరణ యుపి స్కూల్స్‌సబ్జెక్టు టీచర్లు లేకుండా వాటిని ఎస్‌జిటిలతోబోధన చేయించడాన్ని గమనించిన తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పించారు. ఐదవ సంస్కరణ 3వ తరగతి నుండే ఇంగ్లీషు మీడియం తప్పనిసరి చేయడంతో విద్యార్థులు ఏ మీడియంలో చదువుకోవాలనే ఆప్షన్ లేకపోవడంతో డ్రాపౌట్స్‌గా మారారు. ఆరవ సంస్కరణ ఉపాధ్యాయుల కొరతను నియామకాల ద్వారా కాకుండా అవసరం అయిన చోటికి నిబంధనలకు విరుద్ధంగా రేషనలైజేషన్, అడ్జెస్ట్‌మెంట్లు చేయడంతో విద్యార్థుల బోధన, పర్యవేక్షణపై తీవ్రమైన ప్రభావం చూపడంతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు ఆసక్తి కొరవడింది. ఏడవ సంస్కరణ రాష్ట్ర సిలబస్‌ను కాదని, విద్యాహక్కు చట్టాన్ని నిర్లక్ష్యంచేసి దశలవారీగా సిబిఎస్‌ఇ సిలబస్‌ను రాష్ట్రపాఠశాలల్లో ప్రవేశపెట్టడం, విద్యార్థులను మానసికంగా సిద్ధం చేయకపోవడంతో నష్టపోతున్నారు. ఎనిమిదవ సంస్కరణ ఇంగ్లీషులో ప్రావీణ్యత అనే పేరుతో డిజిటల్, ఆన్‌లైన్, ఐ.ఎ.ఎఫ్.పి, 8వ తరగతి నుండి టాబ్‌లు పంపిణీ చేయడం, 3వ తరగతి నుండి టోఫెల్ పరీక్షలు నిర్వహించడం వంటివి అసలు చదువు కంటే వారి ఆలోచనలను పక్కదోవ పట్టించాయి. ఈ కారణంగా హైస్కూల్స్‌లో విద్యార్థులు ఉపాధ్యాయుల కంట్రోల్ లేకుండాపోయారు. పైసంస్కరణలు అన్ని నూతన జాతీయ విద్యావిధానంలో భాగంఅంటూనే 172,117జీఓలు జారీచేసి ఎన్ఇపిలో విధానాల అమలుకు కేంద్రప్రభుత్వంతో ఒప్పందం పెట్టుకుని పాఠశాల విద్యారంగానికి తీవ్రమైన నష్టాలను కలుగచేసింది. ఈసంస్కరణల అమలుతో 1నుండి 10వ తరగతి వరకు లక్షల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో పెరగవలసిన నమోదు తగ్గిపోతున్నది. తాజాగా మే 29, 2024నాటి గణాంకాలు పరిశీలిస్తే రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 11వేలపైగా అయ్యాయి. 22వేలకుపైగా బడుల్లో 50 మంది కంటే తక్కువ మంది పిల్లలు ఉన్నారు. ●

# నానాటికి పెరుగుతున్న నీటి కొరత

దుంగ జయరామ్

మొన్న బెంగళూరు ఇప్పుడు ఢిల్లీ నగరాలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇంతకుముందుకూడా దేశంలోని అనేక పెద్దనగరాలు నీటి కొరతను చవిచూశాయి. 2019 సంవత్సరంలో చెన్నైలో నీటికొరత లక్షల జనాభాను ప్రభావితం చేసింది. అనేక హోటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపారాలను మూసివేయడానికి కారణమైంది. ప్రపంచ జనాభాలో మనదేశ జనాభా సుమారుగా పద్దెనిమిది శాతం. కాని ప్రపంచ నీటి వనరులలో కేవలం నాలుగుశాతం మాత్రమే మనదేశంలో ఉన్నాయి. దేశంలో 82కోట్ల మందికిపైగా ప్రజలు తక్కువ నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ జనాభాలో దాదాపు 60శాతం గంగా నదీపరీవాహక ప్రాంతంలో నివసిస్తున్నారు. మిగిలిన 60 కోట్ల మంది నీటి కొరతతో అల్లాడుతున్నారు. జనాభాలో అధిక భాగం వారి రోజువారీ అవసరాలకు నీటిని పొందేందుకు నమ్మకమైన స్థిరమైన మార్గాలను కలిగిలేరు. గ్రామీణ, పట్టణ ప్రాంత నీటిసరఫరాలో వరుసగా 85శాతం, 45శాతం భూగర్భజలాల మీదనే ఆధారపడుతున్నాయి. దీనికితోడు తాగునీటి కాలుష్యం భూతంలా వెంటాడుతుంది. నీతి ఆయోగ్ కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ నివేదిక 2018 ప్రకారం 70శాతం నీరు కలుషితమని, 75 శాతం ఇళ్లకు వారి ఆవరణలో తాగునీరు అందుబాటులో లేదని, 84 శాతంగ్రామీణ కుటుంబాలకు మంచినీటి కుళాయిల సౌకర్యం లేదని తెలిపింది. అసురక్షితమైన తాగునీరు దేశంలో ప్రతీయేటా సుమారు రెండులక్షల మందిని పొట్టన పెట్టుకుంటుందని నివేదించింది. 2030 సంవత్సరం నాటికి దేశ జనాభాలో 40శాతం లేదా 60కోట్ల మంది ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కోబోతారని హెచ్చరించింది. పట్టణీకరణ, పారిశ్రామిక వ్యర్థాలు, డిటర్జెంట్స్, వ్యవసాయ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, ప్రాచీన సామాజిక అలవాట్లు, ప్లాస్టిక్, చెత్త మొదలైన నీటి కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇవి అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. జనాభా పెరుగుదల, వేగవంతమైన పట్టణీకరణ నీటి వనరులపై విపరీతమైన ఒత్తిడిని కలిగిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమల కోసం అధిక భూగర్భజలాల వెలికితీత జలాశయాలను తిరిగి నింపగలిగే దాని కంటే వేగంగా క్షీణిస్తుంది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు బాష్పీభవన రేటును వేగవంతం చేస్తాయి. ఇది రిజర్వాయర్లు, నీటివనరుల నుండి నీరువేగంగా క్షీణతకు దారితీస్తుంది. దేశంలో సరైన నీటినిర్వహణ వ్యవస్థలు లేవు. పైపులు, కాలువలలో లీకేజీలు విలువైన నీటిని వృధా చేస్తున్నాయి. దేశంలో వాతావరణ మార్పు నీటి వనరులపై ఒత్తిడిని తీవ్రతరం చేస్తున్నాయి. నీటి అవసరాలకోసం అస్థిరమైన రుతుపవనాలపై ఆధారపడటం ఈ సవాలును ఇంకొంచెం పెంచుతుంది. మొత్తం వర్షపాతంలో పదిశాతం నుండి ఇరవై శాతం వర్షపాతానికి ఈశాన్య రుతుపవనాలు బాధ్యత వహిస్తున్నాయి. అయితే నైరుతి రుతుపవనాలు సుమారు ఎనభై శాతం వర్షపాతాన్ని అందిస్తాయి. అందువల్ల వర్షాకాలంలో వాతావరణ మార్పుల ప్రభావం దేశంలో వర్షపాతం తగ్గడా



నికి, నీటి కొరతకు ముఖ్యమైన కారణాలలో ఒకటి. ఇటీవలి సంవత్సరాలలో భారతదేశంలో రుతుపవనాలు చాలా చెదురుమదురుగా మారాయి. భూగర్భజలాల నిరంతర దోపిడీ కారణంగా భారతదేశంలో భూగర్భజల స్థాయి 61 శాతం తగ్గాయి. దీర్ఘకాలిక నీటి నిర్వహణ ప్రణాళిక లేకపోవడం వల్ల దేశంలోని అనేకనదులు ఎండిపోతున్నాయి. లేదా కలుషితమయ్యాయి. మురుగునీటిని పునర్వినియోగానికి శుద్ధి చేయడంలో భారతదేశం కూడా కొరవడింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పర్యావరణ అటవీ వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ నివేదించిన ప్రకారం జనాభా పెరుగుదల, పట్టణీకరణ, చెరువులు అక్రమణాల కారణంగా నీటి వనరులు తగ్గిపోతున్నాయి. ప్రధానంగా నగరాలు, పట్టణాల నుండి శుద్ధి చేయని లేదా పాక్షికంగా శుద్ధి చేయబడిన మురుగునీటిని విడుదల చేయడం, వాటి సంబంధిత పరీవాహక ప్రాంతాలలోని పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు, నిర్వహణలో సమస్యలు, ఉత్పత్తి చేయబడిన మురుగునీటి నిర్వహణకు తగిన మౌలికసదుపాయాలు లేకపోవడం వలన నీటి వనరులు కలుషితమవుతున్నాయని పేర్కొంది. అసమర్థ వ్యవసాయ పద్ధతులు, అధిక భూగర్భజలాల వెలికితీత కీలకమైన నీటివనరులను క్షీణింపచేశాయి. వాతావరణమార్పులు, క్రమరహిత వర్షపాతం పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. దేశ ప్రజల పేలవమైన నీటి నిర్వహణ, సరైన మౌలిక సదుపాయాల కొరత కూడా సంక్షోభాన్ని తీవ్రతరం చేయడంలో ముఖ్యమైన పాత్రపోషిస్తున్నాయి. ఇవే పోకడలు కొనసాగితే భవిష్యత్తులో కూడా నగరాలు నీటికొరతను ఎదుర్కోవడానికి సిద్ధంగాఉండాలి. నీటి కొరతనుపరిష్కరించేందుకు బహుముఖ విధానం అవసరం. నీటినిల్వ సామర్థ్యాన్ని పంపిణీని మెరుగుపరచడానికి, నీటిసంబంధిత విపత్తుల ప్రభావాలను తగ్గించడానికి ఆనకట్టలు, రిజర్వాయర్లు, కాలువలు వంటి నీటిమౌలిక సదుపాయాలపై దేశం పెట్టుబడి పెట్టాలి. వర్షపునీటి సంరక్షణ, వాటర్‌షెడ్ నిర్వహణవంటి సమర్థవంతమైన నీటినిర్వహణ పద్ధతులను అమలు చేయడం ద్వారా నీటి వనరులను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. నీటి శుద్ధివ్యవస్థలో పెట్టుబడులు పెట్టడం, నీటిపారుదల పద్ధతులను మెరుగుపరచడం వలన నీటి వృధాతోపాటు కాలుష్యాన్ని తగ్గించవచ్చు. డీశాలినేషన్ అనేది నీటి కొరత సమస్యను పరిష్కరించడానికి, ముఖ్యంగా తీరప్రాంతాలలో ఒకసంభావ్య అధునాతన సాంకేతికత. డీశాలినేషన్‌లో సముద్రపు నీటిని శుద్ధి చేసి దానిలోని ఉప్పును తొలగించి, దానిని తాగడానికి సరిపోయేలా చేయడం. గత దశాబ్దాలలో ఇజ్రాయెల్ ఇప్పటికీ పారిశ్రామిక గృహవినియోగంకోసం సముద్రపు నీటిని మంచి నీటిగా డీశాలినేట్ చేయడానికి ఒక క్రమబద్ధమైన పద్ధతిని అభివృద్ధి చేసింది. చెన్నై వంటి నగరాల నీటి అవసరాలను తీర్చడానికి తీరప్రాంతాల సమీపంలో డీశాలినేషన్ ప్లాంట్లను ఏర్పాటుచేయవచ్చు. ప్రజలలో నీటి సంరక్షణపై అవగాహన పెంచాలి. బాధ్యతాయుతమైన నీటివినియోగాన్ని ప్రోత్సహించడం చాలాఅవసరం. పట్టణప్రాంతాలకు సరఫరా చేయబడిన నీటిలో యాభై వ్యర్థ జలాలుగా తిరిగి వస్తున్నందున దానిని పారిశ్రామిక కార్యకలాపాలు లేదా పంట నీటిపారుదలకోసం శుద్ధిచేసి తిరిగిఉపయోగించుకునే అవకాశంఉంది. ఇది నీటి డిమాండ్‌ను కాలుష్య స్థాయిని తగ్గిస్తుంది. అదనంగా దీర్ఘకాలిక పరిష్కారాల కోసం స్థిరమైన నీటి కేటాయింపు నిర్వహణను ప్రోత్సహించే విధానాలు అవసరం. ●

# భారీ వర్షాలతో చార్‌ధామ్ యాత్ర నిలిపివేత



**డెహ్రాడూన్,జులై 7:** దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలోప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని గర్వాల్‌ప్రాంతంలో ఆది, సోమవారాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనావేసింది. దీనితో చార్‌ధామ్ యాత్రను వాయిదా వేసినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్‌శంకర్ పాండే తెలిపారు. వర్షాల కారణంగా చమోలి జిల్లాలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా వాహనాల రాక పోకలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణప్రయాగ గౌచర మధ్యలోని బద్రీనాథ్ నేషనల్‌హైవేపై ముందురోజు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు బద్రీనాథ్ ఆలయం దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా మార్గమధ్యంలో కొండచరి యలు విరిగిపడ్డాయి. దీనితో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదేరోజు రాంనగర్‌లోని ఓవంతెన కూలి పోయింది. రెడ్ అలర్ట్ నేపథ్యంలో రాష్ట్రముఖ్య మంత్రి పుష్కర్‌సింగ్ ధామి అందరు కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు.

# రిసార్టులో చిక్కుకున్న వారిని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్

**థాణె,జులై 7:** మహారాష్ట్రలోని థాణెలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయాన్నే గాలులతో కూడిన వానభీభత్సం సృష్టించింది. ఈ వర్షం ధాటికి పలుచోట్ల లోకల్ రైళ్లు తాత్కాలికంగా రద్దుకాగా కొన్ని భవనాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. థాణెలోని షాపూం ప్రాంతంలో ఒక రిసార్టును వరదనీరు చుట్టుముట్టగా అందులో చిక్కుకున్న 49మంది దికిపైగా పర్యాటకులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు ఎన్డీఆర్ఎఫ్ అధికారులు వెల్లడించారు. బోట్‌లు, లైఫ్‌జాకెట్లసాయంతో వారిని కాపాడినట్లు సిబ్బంది తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ముందస్తుసన్నద్ధతలో భాగంగా ముంబయి, థాణె, పాల్ఘర్ జిల్లాల్లో పలుచోట్ల 13 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మొహరించి ఉంచినట్లు పేర్కొన్నారు. భారీ వర్షం నేపథ్యంలో కసర, టిట్వాలా స్టేషన్లమధ్య పలు లోకల్ రైళ్ల సర్వీసుల్ని రద్దు చేసినట్లు సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ఉదయం 6.30 గంటల సమయంలో కురిసిన భారీ వర్షానికి అట్గావ్, థాన్సిట్ స్టేషన్ల సమీపంలో రైల్వేట్రాక్‌పైకి మట్టి చేరడం వసింద్ స్టేషన్ సమీ పంలో చెట్టుకూలి పోవడంతో నిత్య రద్దీగా ఉండే కల్యాణ్ కసర మార్గంలో రైళ్లరాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్ప డింది. ఈక్రమంలో ఆమా ర్గంలో లోకల్ రైలు సర్వీసుల్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు సెం ట్రల్‌రైల్వే అధికార ప్రతినిధి తెలిపారు. దీనితో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు వీలైనంతగా త్వరగా ట్రాక్‌లను క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.





# నేడు అసెంబ్లీలో హేమంత్ సోరెన్ బలపరీక్ష

**రాంచి, జులై 7:**జార్ఖండ్‌ముక్తిమోర్చా నేత హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా మరోసారి పాలన పగ్గాలుచేపట్టారు. ఈ క్రమంలో సోమవారం అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నిర్వహించనున్నారు. మంత్రిమండలి తన నిర్ణయం కూడా ప్రకటించింది. సోమవారం శాసనసభలో సీఎం సోరెన్ విశ్వాసపరీక్ష కోరనున్నారు. అయితే సభలో అధికార కూటమికి పూర్తి మెజార్టీ ఉండటంతో ప్రభుత్వం పరీక్షలో సులువుగానే గట్టెక్కుతుంది. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేలసంఖ్య 81. అధికార కూటమి లోని జెఎంఎంకు 27, కాంగ్రెస్‌కు 17, ఆర్జేడికి ఒకటి చొప్పున ఎమ్మెల్యేలున్నారు. ఇక విపక్ష బిజెపికి 30మంది ఎమ్మెల్యేలున్నారు. విశ్వాస తీర్మానం నెగ్గాలంటే 42మంది సభ్యుల మద్దతు పలకాల్సి ఉంటుంది. అయితే లోక్‌సభ ఎన్నికల తర్వాత మ్యాజిక్ మార్కు 38కితగ్గింది. కాగా జెఎంఎంకు పూర్తిమెజార్టీ ఉండటంతో సులువుగానే సోరెన్ విశ్వాసపరీక్షలో నెగ్గనున్నారు. దీని తరువాత ఆయన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన హేమంత్‌సోరెన్ గతనెల 28న బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈనెల 3న జెంఎంఎం నేతృత్వంలోని కూటమి ఎమ్మె ల్యేలు సమావేశం అయి హేమంత్‌ను శాసన సభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత శుక్రవారం జార్ఖండ్ 13వ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు. అప్పటివరకూ ముఖ్య మంత్రిగా పనిచేసిన చంపైసోరెన్‌ను పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా నియమించాలని నిర్ణయించారు.

# మంజకోట్ ఆర్మీక్యాంప్‌పై ఉగ్రమూకల దాడి

**రాజౌరి(జమ్ముకాశ్మీర్), జులై 7:** జమ్ముకాశ్మీర్‌లో రాజౌరి వద్ద మంజకోట్ ఆర్మీక్యాంపు సమీపంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఒక సైనికుడు గాయపడినట్లుగాప్రాథమిక నివేదికలు స్పష్టం చేసాయి. ఇప్పటికే కుల్గాం జిల్లాలో రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. వీటిలో ఐదుగురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. ఇద్దరు సైనికులు కూడా అమరులయ్యారు. సైనికబలగాలకు ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్లు ప్రారంభం అయి రెండు రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. కుల్గాం జిల్లాలోని మోడెరగాం, ఫ్రిజలఖ్‌ప్రాంతాల్లో ఉగ్రకదలికలు ఉన్నాయన్న పక్కాసమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్లు చేపట్టాయి. మోడెర్గాం గ్రామంలోని ఒక ఇంట్లో ఉగ్రవాదులు నక్కినట్లు తెలుసుకున్న సిఆర్‌పిఎఫ్, ఆర్మీ జవాన్లు కాల్పులుజరిపారు. అప్రమత్తం అయిన ఉగ్రవాదులు ఎదురుదాడి చేసారు. తీవ్ర గాయాలపాలయిన ఓ జవాను చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం భద్రతా దళాలు ఆ ఇంటిని ధ్వంసంచేసాయి. ఓ ఉగ్రవాది మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నాయి. ఇక కుల్గాంలోని ఫ్రిజల్‌ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్ మొదలైంది. సుదీర్ఘసమయం చోటుచేసుకున్న కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఒక జవాను మరణించారు. ఘటనా స్థలంలో మరో ఇద్దరు ఉగ్రవాదులున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉంటే జమ్ముకాశ్మీర్‌లో తాజా ఉగ్రదాడులవెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా ఉగ్రవాది సైఫుల్లా సాజిద్‌జట్ హస్తం ఉందని భద్రతా సంస్థలు తెలిపాయి. పాక్‌లోని పంజాబ్ రాష్ట్రం కసూర్‌జిల్లా షాంగమాంగ గ్రామానికి చెందిన సైఫుల్లా కరడు కట్టిన తీవ్రవాది అని ఆయనపై పదిలక్షల రివార్డు కూడా ఉందని ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. ఇస్లామాబాద్‌లోని బేస్‌క్యాంప్‌నుంచి సైఫులా తన కార్యకలాపాలు సాగిస్తుండగా భారత సంతతికి చెందిన ఆయన భార్య ఆతనితో ఉంటూ సహకరిస్తోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి గతంలోసైఫుల్లా ఉగ్రకార్యకలాపాలు సాగించేవాడు. ప్రస్తుతం లష్కరేలో కొత్తవారిని చేర్చుకుని పాక్ సరిహద్దులనుంచి భారత్‌లోకి చొరబడే టెర్రిస్టులకు సాయం అందించడంచేస్తున్నాడు. లష్కరే ఆపరేషన్ కమాండర్‌గా కూడా వ్యవహరిస్తూ ఉగ్రనిధుల సమీకరణ, సాయంలో చురుకుగాఉన్నాడు. కొన్నేళ్లుగా కశ్మీర్ లోయలో పలుఉగ్రదాడుల్లో అతనిహస్తం ఉంది.






# విదేశీ పరిశోధక నౌకలపై శ్రీలంక నిషేధం ఎత్తివేత

**కొలంబో, జులై 7:** చైనా నిఘా నౌకలపై భారత్ ఓపక్క అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నా శ్రీలంక పక్కన పెడుతోంది. విదేశీ పరిశోధక నౌకలపై నిషేధం ఎత్తివేతకు నిర్ణయించింది జపాన్‌ను సందర్శించిన శ్రీలంక విదేశాంగమంత్రి ఆలీ సబ్రీ ఆదేశ మీడియాకు ఈ సందేశం ఇచ్చారు. వివిధ దేశాలకు వేరువేరు నిబంధనలను తమ ప్రభుత్వం అనుమతించదని తెలిపారు. ఈ నేపథ్యంలో చైనా నౌకలను మాత్రమే అడ్డుకోలేమని సబ్రీ అన్నారు. ఇతర దేశాలమధ్య వివాదాలతో తమ దేశానికి సంబంధం లేదన్నారు. మారటోరియం వచ్చే ఏడాదిజనవరివరకూ ఉంటుందని ఆ తర్వాత విదేశీ పరిశోధన నౌకలను శ్రీలంక నిషేధించేదిలేదని సబ్రీ చెప్పారు.కాగా 2023 నవంబరు వరకూ చైనాకు చెందిన రెండు నిఘా నౌకలు శ్రీలంక ఓడరేవుల్లో ఉన్నాయి. దీనిపై భారత్,అమెరికాలు ఆందోళన వ్యక్తంచేసాయి. శ్రీలంక నౌకాశ్రయాలవద్ద అలాంటి నైకలను అనుమతించవద్దని కోరాయి. దీనితో ఈఏడాది జనవరిలో విదేశీపరిశోధన నౌకల ప్రవేశాన్ని శ్రీలంక నిషేధించింది. అయితే ఒక చైనా నౌక మినహాయింపునిచ్చింది. మరోవైపు వచ్చే ఏడాది నుంచి విదేశీ రీసెర్చి షిప్స్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీలంక నిర్ణయించింది.

# వయోజనుల కోసం స్పెయిన్ ప్రత్యేకయాప్

## పిల్లలకు అశ్లీలకంటెంట్ దూరంచేసే లక్ష్యం

**మ్యాడ్రిడ్, జులై 7:** స్పెయిన్‌లో అశ్లీల చిత్రా వీక్షణ అధికమైనట్లు డేల్ ఉనా వుల్టా అనే స్వచ్ఛంద సంస్థ గుర్తించింది. ఈఅంశాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చింది. వీక్షించేవారిలో అత్యధికంగా మైనర్లే ఉన్నారని ఆందోళన వ్యక్తంచేసింది. ప్రధాని పెడ్రో శాంచెజ్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేసారు. 15 ఏళ్లకంటే తక్కువ వయసు వారిలో సగం మంది అశ్లీల చిత్రాలను వీక్షిస్తున్నట్లు తేలిందని తెలిపారు. దీన్ని అడ్డుకునేందుకు కొత్త ఆలోచనతో ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఒక యాప్‌ను కూడా తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్‌ను కార్టెరా డిజిటల్ బీటా అనేపేరుతో తెస్తున్నారు. స్థానికంగా ఈ యాప్‌ను పజాపోర్టే అని చెపుతున్నారు. అంతేకాకుండా స్పెయిన్‌దేశస్తులు దీన్ని పోర్న్‌పాస్‌పోర్టు అని పేర్కొంటున్నారు. ఇది ఒకమొబైల్ వ్యాలెట్‌గా పనిచేస్తుంది. దీన్ని ప్రభుత్వం జారీచేసే ఐదు గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకదానికిఅనుసంధానించాలి. వయసు ధృవీకరణ తర్వాత 18 ఏళ్లకంటే తక్కువ ఉన్నవారికి యాక్సెసల్ ఉండదు. నిర్ణీత వయసు దాటిన వారికి నెలకు 30 క్రెడిట్లు అందచేస్తారు. ఒక్కో క్రెడిట్‌కు ఒక క్యూఆర్‌కోడ్ జనరేట్ అవుతుంది. వాటిద్వారా లశ్లీల చిత్రాల వెబ్‌సైట్‌కు యాక్సెస్ లభిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడల్ట్ కంటెంట్ వెబ్‌సైట్లు కచ్చితంగా యూజర్లవయసును ధృవీకరించుకోవాలి. అందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను మాధ్యమంగా వినియోగించాలి. అయితే ఇది ఐచ్ఛికమే. కావాలంటే వెబ్‌సైట్లు ఇతర మార్గాలద్వారాకూడా వయసును నిర్ధారించుకోవచ్చు. మైనర్‌కాదని ధృవీకరించడం మాత్రం తప్పనిసరి. దీన్ని కచ్చితంగా అమలుచేసే బాధ్యతను ప్రభుత్వం నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌కు అప్పగించింది. సోషల్ మీడియా సైట్లకు కూడా వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ విధానంతోప్రభుత్వమే అశ్లీల చిత్రాల వీక్షణకు అనుమతిచ్చినట్లు అవుతుందని దుయ్యబడుతున్నాయి. స్పెయిన్‌ప్రభుత్వం మాత్రంమైనర్లను రక్షించేందుకు ఇంతకంటే మెరుగైన మార్గం లేదని సమర్థించుకుంది. మరోవైపు తప్పుదోవ పట్టించే సమాచారం నుంచి పిల్లలను దూరంగా ఉంచాలన్న ఐరోపా సమాఖ్య నిర్ణయానికి అనుగుణంగానే తాము ఈ కొత్తపద్ధతిని తెస్తున్నట్లు చెపుతోంది. భవిష్యత్తులో ఈవ్యవస్థను ఇతర సభ్యదేశాలు సైతం అమలుచేసే అవకాశం ఉందని తెలిపింది.





# ఓటర్ల పోలింగ్ హాలిడేవల్లే మాకు సీట్లు తగ్గాయ్..

## మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆసక్తికర వ్యాఖ్యలు

**ముంబయి, జులై 7:** సార్వత్రిక ఎన్నికల్లో తమ మహాయుతి కూటమికి సీట్లు తగ్గడంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. కూటమి ఆధ్వర్యంలోజరిగిన ర్యాలీలో సీఎం ఏక్‌నాథ్‌షిండే మాట్లాడారు లోక్‌సభ పోలింగ్‌రోజు మహారాష్ట్రలో మా కూటమి అనుకూలంగా ఓటువేసే సాంప్రదాయ ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు రాకుండా హాలిడే తీసుకున్నారు. అందుకే మహారాష్ట్రలో మహాయుతి కూటమికి సీట్లు తగ్గాయి. దేశంలో కూడా ఇలాంటిపరిస్థితే ఉండటం వల్ల ఎన్డీయే కూటమి 400 సీట్ల మార్క్‌ను దాటలేక పోయింది. ఇలా జరగకపోతే ఎన్డీయేకు 400 సీట్లు సులువుగా దక్కేవని అన్నారు. ఈనష్టం మా కూటమిని భవిష్యత్తులో మరింత వ్యూహాత్మకంగా ఉండాలన్న అవసరాన్ని గుర్తుచేసిందని, పోలింగ్‌లో 60శాతంఓటర్లు పాల్గొని ఉంటే మేం కచ్చితంగా 40సీట్లు గెలిచేవాళ్లమని, లోక్‌సభ ఎన్నికల అనుభవాన్ని సమీక్షించుకుంటున్నామని అన్నారు. అదే ర్యాలీలోపాల్గొన్న డిప్యూటి సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ కూడా మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలను సమర్థించారు. అదేవిధంగా లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూటమి వ్యాప్తిచేసిన అసత్యప్రచారాన్ని తమ కూటమినేతలు పట్టించుకోలేదని అన్నారు. దానివల్లకూడా తమకు సీట్లు తగ్గాయని అన్నారు. మొత్తం 48 సీట్లలో ప్రతిపక్ష ఎంవిఎకు 30 సీట్లు వచ్చాయి. ఇక మహాయుతిలోని బిజెపికి తొమ్మిది, షిండే శివసేనకు ఏడుసీట్లు మాత్రమే సాధించగా ఎన్సీపీ ఖాతాకూడా తెరవలేదు.



# ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికల జోరు

## రెండోరౌండ్‌లోనూ విపక్ష కూటమి హవా

**పారిస్, జులై 7:** ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికల్లో కీలక దశకు చేరుకున్నాయి. పార్లమెంటులో దిగువసభ అయిన నేషనల్ అసెంబ్లీలోని 577 స్థానాలకుగాను 501 చోట్ల ముందురోజు రెండో రౌండ్‌లోభాగంగా పోలింగ్ జరిగింది. తొలి రౌండ్‌లో 76స్థానాలకు జరిగిన పోలింగ్‌లో విపక్ష నేషనల్ ర్యాలీ, దాని మిత్రపక్షాలు ఆధిక్యంచూపించాయి. పోలైన 68శాతం ఓట్లలో అతివాద నేషనల్‌ర్యాలీ కూటమి ఏకంగా 33.14 శాతం ఓట్లతో విజయం సాధించింది. మరో విపక్షకూటమి న్యూపాపులర్ ఫ్రంట్ 27.99 శాతం ఓట్లతో రెండోస్థానంలో నిలిచింది. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ సారథ్యంలోని మితవాద సెంట్రిస్ట్ ఎన్‌సింబల్ కూటమి కేవలం 20.04 శాతం ఓట్లతో మూడో స్థానానికి పరిమితం అయింది. జూన్‌లో జరిగిన యూరోపియన్ యూనియన్ ఎన్నికల్లోమెరీన్ లీ పెన్‌కు చెందిన నేషనల్ ర్యాలీపార్టీ విజయం సాధించిన క్రమంలో విపక్షాలు పుంజుకుంటున్న సంకేతాలు వెలువడ్డాయి. దాంతో మేక్రాన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. రెండోరౌండ్‌లో కూడా నేషనల్ ర్యాలీ కూటమి హవావాయే కనిపించింది. అదే జరిగితే 289కి పైగా స్థానాలతో ఆ కూటమి పూర్తిమెజార్టీ సాధించగలదు. రెండోప్రపంచ యుద్ధం తర్వాత ఈ ఘనత సాధించిన తొలి అతివాద కూటమిగా నేషనల్ ర్యాలీ అవుతుంది.

# పార్టీఆఫీసు ఆవరణలో ఖననంచేయడాన్ని తిరస్కరించిన హైకోర్టు

**చెన్నై,జులై 7:** బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్‌ను ఆయన ఇంటికి సమీపంలోనే ఆరుగురు వ్యక్తులు అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి హత్యచేసిన సంగతి తెలిసిందే. ఓవైపు దర్యాప్తు వేగం అయిన సందర్భంగా ఆయన భార్య కె.పోర్కోడి మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. తన భర్త ఆర్మ్‌స్ట్రాంగ్ భౌతిక కాయాన్ని పార్టీ కార్యాలయం ఆవరణలోనే ఖననంచేయాలని పిటిషన్ వేసారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. పార్టీ ఆఫీసు నివాసిత ప్రాంతంలో ఉన్నందున పిటిషనర్ అభ్యర్థనను ఆమోదించలేమని జస్టిస్ విభవాని సుబ్బరాయన్ అన్నారు. ప్రత్యామ్నాయంగా మరేదైనా లొకేషన్ అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. దీనిపై పిటిషనర్ స్పందిస్తూ తిరువళ్లూరుప్రాంతాన్ని సూచించారు. పొత్తూరు పంచాయితీలోని ఒకప్రైవేటు భూమిలో ఖననం చేయడానికి కోర్టు అనుమతించింది. ఒక స్మారకాన్ని కూడా నిర్మించాలనుకుంటున్నట్లు ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబం చెప్పడంతో తొలుత అంత్యక్రియలు ఎలాంటి అలజడులు లేకుండా పూర్తి చేయాలని ఆ తర్వాత స్మారకం విషయంలో రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించాలని జస్టిస్ సూచించారు. 47 ఏళ్ల ఆర్మ్‌స్ట్రాంగ్‌ను గత శుక్రవారం సాయంత్రం వేళ పెరంబూరులోని ఆయన ఇంటికి సమీపంలోనే ఆరుగురు వ్యక్తులు అత్యంత పాశవికంగా నరికి చంపారు. ఈ హత్య తీవ్రసంచలనం సృష్టించడంతో రాష్ట్రప్రభుత్వం తక్షణ చర్యలుచేపట్టింది. ఎనిమిది మంది అనుమానితులను పోలీసులు ఇంతవరకూ అరెస్టు చేసారు. ఈ హత్య వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదని పోలీస్ ఉన్నతాధికారులు చెపుతున్నారు. కాగా ఈ హత్యపై దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పార్టీ జాతీయ సమన్వయకర్త ఆకాశ్‌ఆనంద్‌తోకలిసి చెన్నైకు చేరుకున్న ఆమె నేరుగా ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్మ్‌స్ట్రాంగ్ భార్య పోర్కోడిని దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఆకుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అలాగే ఈ హత్యకేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగించాలని తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కోరారు. తమిళనాడులో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనడానికి ఆర్మ్‌స్ట్రాంగ్ హత్యే ఒక నిదర్శని అని స్టాలిన్ సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.




# తాగిడ్రైవ్‌చేసి దంపతులను ఢీకొన్న శివసేన నేత కుమారుడు

**ముంబై, జులై 7:** మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం శివసేననేత కుమారుడు మద్యం సేవించి బిఎం డబ్ల్యు కారుడ్రైవ్‌చేసాడు. స్కూటర్‌పై వెళుతున్న భార్యభర్తలను ఢీకొట్టాడు. ఈప్రమాదంలో మహిళ మృతిచెందగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డాడు. కేసునమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న శివసేన నేత కుమారుడికోసం వెతుకుతున్నారు. పాల్ఘడ్ జిల్లాకు చెందిన శివసేన డిప్యూటీ నేత రాజేష్‌షా కుమారుడయిన 24 ఏళ్ల మిహిర్‌షా రాత్రి జుహులోని ఒక బార్‌లో మద్యం సేవించాడు. ఆదివారం తెల్లవారు జామున ఇంటికి తిరిగి వెళుతుండగా లాంగ్‌డ్రైవింగ్‌కు వెళ్దామని డ్రైవర్‌తో అన్నాడు. కాగా వర్లీ ప్రాంతానికి చేరగా కారు తానుడ్రైవ్ చేస్తానని మిహిర్‌షా పట్టుబట్టాడు. బిఎం డబ్ల్యును వేగంగా నడిపిన ఆతడు స్కూటర్‌పై వళుతున్న చేపలు అమ్ముకునే భార్యాభర్తలను ఢీకొట్టాడు. వర్లీలోనిక ఓలివాడప్రాంతానికిచ ఎందిన కావేరి కారుకిందనలిగి మరణించగా ఆమెభర్తప్రదిక్ తీవ్రంగా గాయపడ్డాడు. మరోవైపు ఈప్రమాదం తర్వాత శివసేన నేత కుమారుడు షా అక్కడినుంచి పారిపోయాడు. కారు నంబరు ప్లేట్లను తొలగించారు. కారువెనుక అద్దంపై ఉన్న శివసేన స్టిక్కర్‌ను చించివేసారు. అయితే ఈప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించారు. శివసేన కుమారుడు కారుడ్రైవర్‌పై కేసునమోదు చేసారు. ఫోన్ స్విచ్ఛాఫ్‌చేసి పరారీలో ఉన్న మిహిర్‌షా కోసం పోలీసులు వెతుకుతున్నారు.



# కెంటకీ బర్త్‌డేపార్టీలో కాల్పులు

## నలుగురు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**వాషింగ్టన్, జులై 7:** అమెరికాలోని కెంటకీలో ఒక ఇంట్లోజరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులుచనిపోగా ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫ్లోరెన్స్ పోలీసుశాఖ వివరాల ప్రకారం నలుగురు వ్యక్తులు స్పాట్‌లోనే చనిపోయి పడి ఉన్నారని మరో ముగ్గురిని సమీపంలోని ఆసుపత్రికి తరలించామని, ప్రస్తుతం వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. పోలీసులు తెల్లవారు జామున మూడు గంటలకు ఆప్రాంతానికి చేరుకున్న సమయానికి కూడా ఆ ఇంట్లో కాల్పుల శబ్దం వచ్చిందని పోలీస్ చీఫ్ జెఫ్ మాల్లేరి తెలిపారు. ఆసమయంలో అక్కడ ఒక బర్త్‌డే పూల్ పార్టీ జరుగుతున్నట్లు గుర్తించామని చెప్పారు. పోలీసుల రాకను గుర్తించిన ఒక అనుమానితుడు అక్కడినుంచి తన వాహనంలో పరారయిపోయాడని ఆయన అన్నారు. అయితే నిందితుడు అక్కడినుంచి వేగంగా దూసుకుపోయి ఒక గుంతలో పడ్డాడని తెలిపారు. నిందితుడికి కూడా ఒక బుల్లెట్ గాయం ఉందని వివరించారు. ఆతడిని కూడా సమీపంలోని ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ చనిపోయాడని తెలిపారు. ఒక లైంగికనేరానికి గాను గతంలో శిక్షను కూడా అనుభవించినట్లు పోలీసులు తెలిపారు. పార్టీకి వచ్చిన ఇతరులంతా ఆతడి గురించిన వివరాలను పోలీసులకు తెలపడంతో మొ త్తం ఆరాతీస్తే పాతనేరస్తుడని తేలింది. నిందితుడు ఒక్కడే కాల్పులకు తెగబడ్డాడని, ఇకపై ఆప్రాంతంలో ఎలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఉండవని తెలిపారు.



# జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, జులై 7:** పూరిజగన్నాథ రథయాత్ర సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో జరిగిన రథయాత్రలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పాల్గొన్నారు. అంతకుముందు మమతా బనర్జీ రథంముందు జగన్నాథుడు, బలభద్ర, సుభద్రలకు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ మందిరం ఎదురుగా ఏర్పాటుచేసిన ఈ రథయాత్రలో రథంతాళ్లను లాగి మమతా బెనర్జీ లాంఛనంగా రథయాత్రను ప్రారంభించారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఇస్కాన్ మందిరం పరిసరాలన్నీ జైబోలో జగన్నాథ్‌కీ జై అంటూ నినాదాలు మారుమోగాయి., మమతా బెనర్జీ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ జగన్నాథుడు అన్ని వర్గాలకు ఆరాధ్యుడని ఆయన్ను ఆరాధించిన భక్తులకు అంతా మంచే జరుగుతుందని పేర్కొన్నారు. తాను ప్రతి ఏటా క్రమం తప్పకుండా జగన్నాథ యాత్రకు హాజరవుతున్నానని అన్నారు. హుగ్లీ జిల్లాలోని మహేష్‌లో ప్రతి ఏటా జరిగే జగన్నాథ రథయాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగిందని అన్నారు. పూరి జగన్నాథ మందిరాన్ని పోలినట్లే కొత్తగా జగన్నాథ మందిరం నిర్మించారని, సముద్ర తీర దిఘా పట్టణంలో ఈ మందిరం కొద్దిరోజుల్లోనే పూర్తి కావస్తోందని అన్నారు. దుర్గాపూజ అనంతరం ఈమందిరాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాదినుంచి దిఘా మందిరం వద్దనుంచే జగన్నాథ రథయాత్ర జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఇస్కాన్ మందిరం నుంచి ప్రారంభం అయిన రథయాత్ర కోల్‌కత్తా నగరం మధ్యలో ఉన్న మైదానానికి చేరుతుంది. భక్తులదర్శనార్థం ఉంచుతారు. ఎనిమిదిరోజుల తర్వాత మళ్లీ ఇస్కాన్ మందిరానికి చేరుతుంది.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాల ఉత్సవాలు



ఆదివారం గోల్కొండకోట శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు తెస్తున్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు

## మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

## గోల్కొండ జగదాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలి

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 7, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. రాష్ట్రంలో ఆశాఢ మాస బోనాల ఉత్సవాలు గోల్కొండకోట నుంచి ప్రారంభం అవుతుండడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. గోల్కొండకోట శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం ప్రారంభం కావడంతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిం చారు. ముందుగా మహంకాళి దేవాలయ చైర్మన్ గాజుల అంజయ్య మిరాల మండి నుండి తీసుకొచ్చిన బంగారు బోనానికి మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత బోనంను జోగిని శ్యామలకు ఎత్తారు. లంగర్‌హౌస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన భారీ తొట్టెలకు మంత్రులతోపాటు రాజ్యసభ సభ్యులు అనీల్‌కుమార్‌యాదవ్, మాజీమంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చెన్నా రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు హనుమంత్‌రావు, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గట్టెక్కెలా అమ్మవారు దీవించాలని, రాష్ట్రంలో వర్షాలు సంవృద్ధిగా కురవాలని వేడుకు న్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలకు రూ.10 కోట్లు మంజూరు చేశామన్నారు. బోనాల ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ, కమిషనర్ హనుమంతరావు, నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి దేవాలయ చైర్మన్ కె.అరవింద్ మహేష్‌కుమార్, కార్వాన్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ జీవన్‌సింగ్ దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన నేషనల్ సైక్లిస్ట్ ఆశామాల్వీయ



**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నేషనల్ సైక్లిస్ట్ ఆశా మాల్వీయ కలిసారు. ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. కార్గిల్ దివస్ సిల్వర్ జుబ్లీ సందర్భంగా కన్యాకుమారి నుంచి కార్గిల్ వరకు సైకిల్ యాత్రను ఆశ నిర్వహిస్తున్నారు. జూన్ 24న కన్యాకుమారి నుంచి సైకిల్ యాత్ర మొదలు పెట్టారు. కాగా ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆశాను అభినందించారు.

## పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఆపాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.. దాడులను నిరసిస్తూ ధర్నా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 7, ప్రభాతవార్త:** పాలస్తీనాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిపార్కు ధర్నాచౌక్‌లో పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ పాలస్తీనాకు మద్దతుగా నిలబడదాం-ప్రపంచ శాంతికై పోరాడుదాం అంటూ ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ మాజీ ఎంఎల్ఏ యాదవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంతో కలసి ముఖ్యఅతిధిగా హాజరై సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశం తరహాలో ఇతర దేశాల్లోనూ పాలస్తీనా, ఇజ్రాయెల్ అంశాలపై స్పందించాలని కోరారు. కోదండరాం మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయెల్ ఏకపక్షంగా చేస్తున్న దాడుల ఫలితంగా విద్యార్థులు, యువకులు, నాగరికత, దేశ భవిష్యత్తు అన్నీ నేలమట్టం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గాజాస్ట్రిప్ట్‌లో వేలాది మంది పౌరులను చట్టవిరుద్ధంగా చంపడం, వేలాది మందిని స్థానభ్రంశం చేయటం, గృహాలను, వ్యాపారాలను ధ్వంసం చేయటం వంటి ఇజ్రాయెల్ చేస్తున్న అరాచకాలను ప్రపంచ దేశాలన్నీ ఖండించాలని అన్నారు. ధర్నాలో మైనార్టీ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, పశ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ పండుగలో అందరూ భాగస్వాములు కావాలని అమ్మవారి ఆశీస్సులతో మంచి వర్షాలు పడి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆదివారం ప్రారంభమైన ఆషాఢ బోనాల సందర్భంగా మంత్రి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను అధికారులు బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్ ఆత్మహత్యాయత్నం

**క్రైమ్ ఖమ్మం, జులై 7, ప్రభాతవార్త :** టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.



అఫ్జల్‌హసన్ (ఫైల్)

ఆదివారం మోతాదుకు మించి నిద్రమాత్రలు తీసుకున్న విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తం అయ్యారు. ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అదింస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల సంతకాల ఫోర్జరీ కేసులో ఖమ్మం నగర టూ టౌన్ పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించడంతో బెయిల్‌పై విడుదల అయ్యారు. ఈ సంఘటనలో సంతకాల ఫోర్జరీ అసలును పోలిన నకిలీ ధ్రువీకరణ పత్రాలు రూపొందించినట్లు అఫ్జల్ హసన్‌పై అభియోగం నేపథ్యంలో ఫిర్యాదులు చేశారు.

## వర్సిటీలకు పూర్తిస్థాయి విసిలను నియమించాలి

### ప్రభుత్వానికి ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న విశ్వవిద్యాలయాల ఉపకులపతుల(వీసీ)ను వెంటనే నియమించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వీసీల నియామకంలో ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం మూలంగా యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలు తగ్గుతాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ అన్నారు. ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులకి మే 21న ఇన్‌ఛార్జ్ వీసీలుగా అద నపు బాధ్యతలు ఇచ్చారని గుర్తు చేశారు. దాదాపు రెండు నెలల క్రితమే వీసీ పోస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిందని .. కేవలం 15 రోజులే ఇన్‌ఛార్జ్ వీసీలు ఉంటారని చెప్పి.. ఆ లోపుగా సెర్చ్ కమిటీల సమావేశాలను నిర్వహించి పూర్తిస్థాయి వీసీలను నియమిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు సెర్చ్ కమిటీల సమావేశం జరగలేదన్నారు. సెర్చ్ కమిటీల సమావేశాలను ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. ఇన్‌ఛార్జ్ వీసీలుగా బాధ్యతలు చూస్తున్న ఐఏఎస్ అధికారులకు ఇప్పటికే వివిధ శాఖల బాధ్యతలున్నాయని వారు గుర్తు చేశారు. ఎక్కువకాలం ఇన్‌ఛార్జ్ వీసీలను కొనసాగించ రాదన్నారు. విద్యార్థులు వారి సమస్యలను వీసీలకు చెప్పుకోలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ ఛార్జ్ వీసీల వల్ల యూనివర్సిటీల్లో ప్రమాణాలు పెరగవన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో వర్సిటీలకి పూర్తిస్థాయి వీసీలను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మణికంఠరెడ్డి, పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## గవర్నర్ రాధాకృష్ణన్

## మేడ్చల్‌లో జగన్నాథస్వామి రథయాత్ర

**మేడ్చల్, జులై 7, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతనతో మనిషికి మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీలో పూరి జగన్నాథ స్వామి రథయాత్ర కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధి అత్వెల్లిలో అదే విదంగా మేడ్చల్ మున్సిపల్ పరిధి అత్వెల్లిలోని చంద్రమౌళీశ్వరీ స్వామి ఆలయం నుండి పూరి జగన్నాథ్ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి సహకారంతో జగన్నాథ్ స్వామి రథయాత్రను నిర్వహించారు.

అదేవిధంగా డబిల్‌పూర్ లోని ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో మేడ్చల్‌లోని కేఎల్ఆర్ వెంచర్ నుండి రథయాత్రను ప్రారంభించి పట్టణంలోని పుర వీధుల మీదుగా పర్యటించి స్థానిక కళ్యాణ మండపం వద్ద ముగించారు. మండపంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నర్ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ దైవచింతనలో ప్రతి ఒక్కరు ఉండి ప్రశాంత జీవనం కొనసాగించవచ్చని అ న్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరీ జగన్నాథస్వామి రథ యాత్రను చేపట్టడం గొప్ప విషయమని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిం చేందుకు చేస్తున్న ఎంతో ఉందని చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో జగన్నాథుడి రథయాత్ర ముగింపు కార్యక్రమంలో చిన్నారులతో గవర్నర్ రాధాకృష్ణన్, ఎంపి ఈటల రాజేందర్

# ఫిరాయింపులపై మాట్లాడే నైతికహక్కు బిఆర్ఎస్‌కు లేదు

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్‌ల స్ఫూర్తిని కెసిఆర్ తుంగలో తొక్కారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. అన్ని వ్యవస్తలను భ్రష్టుపట్టించాడని, తెలంగాణ వస్తే చాలు మరే పదవి వద్దు అన్నాడని, జాతీయ పార్టీగా బిఆర్ఎస్‌ను విస్తరించి ప్రధాని కావాలని కలలు కన్నాడన్నారు. సారు కారు పదహార అన్నావు, పార్లమెంటు ఎన్నికల్లో ఉన్న సీట్లు పోయాయి, డిపాజిట్లు కూడా రాలేదన్నారు. పూర్తి మెజార్టీ ఉండి కూడా ఇతర పార్టీ ఎమ్మెల్యేలను కెసిఆర్ ఆ నాడు తన పార్టీలో చేర్చుకున్నాడన్నారు. విలువలు ఉండి ఉంటే ఆనాడు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని విలీనం చేసే వాడు కాదు అన్నారు. ప్రజాస్వామ్యబద్దంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని, బిఆర్ఎస్ నాయకులు పదేపదే మాట్లాడుతున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిజెపి పార్టీతో అంటకాగారు. బిజెపితో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారన్నారు. ప్రజాతీర్పును అపహాస్యం చేసిన బిఆర్ఎస్ పార్టీని, ఆ ఎమ్మెల్యేలు వీడుతున్నారు. సుస్థిర ప్రభుత్వం కోసమే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని కూలుస్తున్నామంటే చూస్తూ ఊరుకోవాలా అంటూ ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి పదవిని వదులుకున్నారన్నారు. వారిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి లేదు అన్నారు. నిరంజన్‌రెడ్డి లేఖ రాయాల్సింది రాహుల్‌గాంధీకి కాదు, బిజెపితో కుమ్మక్కు అయినప్పుడు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినప్పుడు కెసిఆర్‌కు లేఖ రాసి ఉండాల్సింది. కెసిఆర్, నిరంజన్‌రెడ్డి లాంటి వారు చేసిన నిర్వాహకాల వల్లే ప్రజలు వారిని తిరస్కరించారని, గతంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్థిక పరిస్థితి ఎలా ఉండేదో, ఇప్పుడు ఎట్లా ఉందో ప్రజలకు తెలుసునన్నారు.

# సమాజాభ్యుదయం కోసమే ఇనాక్ రచనలు

## 'సాహితీ సప్తాహం' ముగింపు సభలో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ



ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను సత్కరిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, చిత్రంలో కళావిఎస్.జనార్ధనమూర్తి, విజయభాస్కర్, జంగంరావుగౌడ్ తదితరులు

'సాహితీ సమాలోచన సప్తాహం' ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా విఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన ఆచార్య ఇనాక్ 'అనువాద సాహిత్యం'పై ప్రఖ్యాత నాటకరచయిత, ఎపి సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు డాక్టర్ డి.విజయ భాస్కర్ కీలక ప్రసంగం చేశారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ సాహిత్యం సమాజాన్ని కలిపి ఐక్య పరిచే

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 7, ప్రభాతవార్త:** సరస్వతి పుత్రుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సమాజ అభ్యుదయం, మార్పు కోసం ఆయన రచనలు చేశారన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే విధంగా ఉండాలే కానీ కులం మతం ప్రాంతం పేరిట విడగొట్ట రాదని అన్నా రు. రాజకీయ నాయకులు వస్తుంటారు పోతుంటారు కాని సాహితీమూర్తులు మాత్రం చరిత్ర ఉన్నంతకాలం శాశ్వతంగా జీవించి ఉంటారన్నారు. అటువంటి కోవకు చెందిన వ్యక్తి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. అతిక్లిష్టమైన పరిస్థితి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగిన మహానుభావుడు ఆచార్య ఇనాక్ అని, ఆయన పరుల శ్రేయస్సు కోసం సాహిత్య సేద్యంచేశారన్నారు. సామాన్య దళిత కుటుంబంలో 86ఏళ్ళ క్రితం జన్మించి అప్పటి పరిస్థితులను ఎదురీది మనుషులపై ప్రేమను తన సాహత్యంలో చూపిన ఆయన ఒక విశాలమైన సాహితీమూర్తి అని అన్నారు. సమాజాన్ని సమైక్యంగా నిలిపేది సాహిత్యం అని, అటువంటి సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప ఆచార్య ఇనాక్ అని అన్నారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్యం విడగొట్టే సమాజానికి విరుగుడు అని అన్నారు. ఆయనకు జాతీయ స్థాయిలో ఇంకా ఉన్నతంగా గుర్తింపు పొందడంతో పాటు సరైన గౌరవం లభించే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి రచనలపై సాహితీ సప్తాహాన్ని నిర్వహించిన కళావిఎస్.జనార్ధనమూర్తి అభినందనీయులని అన్నారు. ఆచార్య ఇనాక్‌మాట్లాడుతూ నా కన్నీళ్ళు నా సాహిత్య భాష కష్టాలు ఆకలి బాధలు పడుతున్న జీవులే తన రచనకు ప్రేరణ అని అన్నారు. ప్రముఖ నాటక రచయిత విజయభాస్కర్ మాట్లాడుతూ భారతీయ సమగ్ర సాహిత్య స్వరూపం ఇనాక్ రచనలు అని అన్నారు. కార్యక్రమంలో గానసభ ఉపాధ్యక్షుడు జంగంరావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. సంయుక్త శిష్యబృందం నిర్వహించిన బృందగాన గోష్ఠి ఆకట్టుకుంది.

# జియోబ్యాగ్స్ అడ్డుకట్టతో కాళేశ్వరం నీటి తరలింపునకు సన్నాహాలు

## అన్నారం, సుందిళ్ల మరమ్మతులు

## పూర్తి ఎత్తిపోతలకు రెడీ

## ఎన్‌డిఎస్ఎ సలహా మేరకు ఖరీఫ్‌కు నీళ్లు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** తెలంగాణలో వర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి ప్రాణహిత నీళ్ళను ఎత్తిపోయాల్సిన అత్యవసర పరిస్థితి ప్రకృతి సృష్టించడంతో నీటిపారుదలశాఖఅధికారులు లక్ష్మీబ్యారేజిసమీపంలో జియోబ్యాగ్స్‌తో అడ్డుకట్టవేసి కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ స్కీమ్‌ను ఉపయోగించుకొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికారసంస్థ ఆదేశాలమేరకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలమకైన మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ మూడు బ్యారేజీల గేట్లు ఎత్తిపెట్టారు. దీని కారణంగా శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, ఎల్ఎండితోపాటు కాళేశ్వరం అనుబంధంగా ఉన్న రిజర్వాయర్లలో నీళ్ల అడుగంటి తాగునీటి అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ పంటలకు తాగునీటి అవసరాలకు ప్రాణహిత నీరు మాత్రమే దిక్కు అవుతున్నది. అన్నారం,సుందిళ్ళ మరమ్మతులు దాదాపు అయిపోవడంతో అందులోంచి నీటిని ఎత్తిపోయడానికి ఎన్‌డిఎస్ఎ అధికారులు తనిఖీ చేసి అనుమతించాలని తెలంగాణ నీటిపారుదలశాఖ అధికారులు కోరుతున్నట్లు తెలిసింది. భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బారేజ్‌కు రోజుకు 20వేల కూసెకుల వరద సగటున వస్తున్నది. మేడిగడ్డ వద్ద జియోబ్యాగ్స్ పంపుహౌజ్ కంటే తక్కువ ఎత్తులో అడుకట్ట వేస్తేరెండు పంపులు నిర్వహించడానికి వీలవు తుందని ఇంజనీరు అధికారులు భావిస్తున్నారు. ఆదివారం మేడిగడ్డ బ్యారేజి రివర్ బండ్ నుంచి ప్రవాహం 1.30 మీ ఎత్తులో పోతున్నది. బ్యారేజి వద్ద వరద ప్రవాహంను నీటిపారుదల శాఖ అధికారులు కూడా పర్యవేక్షిస్తున్నారు. సాగు,తాగునీటి కోసం డిమాండ్ పెరగడంతో రాష్ట్ర నీటిపారుదల సాంకేతిక ఉన్నతాధి కారులు ఇఎన్‌సి గుమ్మడి అనిల్‌కుమార్, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అధికారి మోహన్ కుమార్, నాణ్యత నియంత్రణ చీఫ్ ఇంజనీర్ వెంకటకృష్ణ, సిఇసుధాకర్‌రెడ్డి, ఎస్ఇ కరుణకార్, ఇఇ యాదగిరి, తిరుపతిరావులు శనివారం మేడిగడ్డ అన్నారం బ్యారేజిలను పరిశీలించి తాత్కాలికంగా నీటిని ఎత్తిపోసేందుకు పరిస్థితులను కూడా అధ్యయనం చేశారు.కన్నెపల్లి పంపు హౌజ్ నుంచి నీటిని తరలించడానికి 11మోటార్లు ను సిద్ధం చేయగాఇఎన్‌సి గుమ్మడిఅనిల్ కుమార్ తో వెళ్ళిన బృందం వాటి పనితీరును పరిశీలించారు. అన్నారం బ్యారేజిలో పెద్దవాగు, మానేరు ఉపనదితోపాటు ఇతర చిన్నచిన్న వాగులు వంకలతో జలాశయంలోకి నీటి ప్రవాహం వస్తున్నది. అన్నారం బ్యారేజి మొత్తం 66 గేట్లు మూసి ఉంచారు. మేడిగడ్డ ప్రస్తుతంవస్తున్న 21వేల క్యూసెక్కులనీటిని రెండు మోటార్లతో ఎత్తిపోసేందుకు ఎన్‌డిఎస్ఏ అనుమతిఇస్తే మిగితా బ్యారేజిల నుంచి కూడా నీటిని తరలించడానికి వీలుకలుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఎన్నికలు జరిగినప్పుడు దమ్ము చూపాలి

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికలు జరిగినప్పుడు దమ్ము చూపాలని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. దమ్ము ఉంటే మళ్లీ ఎన్నికలు పెట్టండి మొత్తం మేమే గెలుస్తాం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అనడం ఆయన అవివేకం అన్నారు. ఎన్నికలు ఎప్పుడు పడితే అప్పుడు పెట్టరని, ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరగియాని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దమ్ము ఏందో చూపించామన్నారు. అప్పుడు మీ దమ్ముం ఎందో జనం చూశారన్నారు. 119 సీట్లలో ఎనిమిది సీట్లు వచ్చాయన్నారు. మీకు ఎంత దమ్ము ఉందో అప్పుడు అర్థమైందని, ఇంకా సిగ్గు లేకుండా దమ్ముగురించి మాట్లాడుతున్నారన్నారు. మీకు అంత దమ్ముంటే వచ్చే ఎన్నికల వరకు దాచిపెట్టుకుని ఎన్నికల్లో దమ్ము చూపించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ రెండు చీకటి ఒప్పందం చేసుకున్న కూడా ఎనిమిది సీట్లు గెలవలేకపోయారన్నారు. ఇంకా దమ్ముగురించి ఎందుకు మాట్లాడుతు న్నాంన్నారు. అంత దమ్ముంటే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధుల గురించి కొట్లాడి తెచ్చి రాష్ట్రానికి మేలు చేయాలన్నారు.

## ధర్మపురి శ్రీనివాస్‌కు నివాళులర్పించిన ప్రముఖులు



డి.శ్రీనివాస్‌కు నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 7, ప్రభాతవార్త:** దివంగత మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి, మాజీ ఎంపి ధర్మపురి శ్రీనివాస్‌కు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు నివాళులర్పించారు. డి.శ్రీనివాస్ జూన్ 29వ తేదీన ఆనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం డి.శ్రీనివాస్ సంస్మరణ సభను కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సంస్మరణ సభకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై డి.శ్రీనివాస్‌కు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర బొగ్గుగనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డిలు సంతాప సభకు హాజరై డి.శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం డి.శ్రీనివాస్ సతీమణి విజయలక్ష్మి, కుమారుడు, పార్లమెంటు సభ్యుడు దర్మపురి అరవింద్‌ను సంతాపం తెలిపారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ ఫుడ్, సివిల్‌సప్లై మంత్రి నాదేండ్ల మనోహర్, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ జాతీయ కమీషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారాం, మాజీ మంత్రి సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావులు హాజరై డి.శ్రీనివాస్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి.శ్రీనివాస్‌తో వారికి ఉన్న పరిచయాలను, డి.శ్రీనివాస్‌తో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. మంత్రిగా, ఎంపిగా డి.శ్రీనివాస్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎనలేని సేవలు చేశారని అన్నారు. సంస్మరణ సభలో డి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులతోపాటు రాజకీయ, ఇతర రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.



దీక్షను ప్రారంభించి, ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ దీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 7, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణే మాదిగ జాతికి ముఖ్యమని, వర్గీకరణ ఇవ్వకుండా మాదిగ జాతి మన్ననలు పొందలేరని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ స్పష్టం చేశారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వర్గీకరణ సాధనకై వంగపల్లి దీక్ష చేపట్టారు. వంగపల్లి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని పది సంవత్సరాలు దాటిపోయినా వర్గీకరణ చేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనైనా వర్గీకరణ బిల్లు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షను ప్రారంభించిన తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ డిమాండ్‌కు బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. దీక్షా కార్యక్రమంలో బహుజనవర్గ నాయకులు ఏపూరి సోమన్న, తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నరేందర్ మాదగ, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొట్టపెంజర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులు సర్కార్ దవాఖానా తమదే అనుకోవాలి



దవాఖానా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్రిబోయి

## సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో మెరుగైన వసతులు కల్పిస్తాం

## గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్ మెడికల్ కాలేజీల్లో వసతుల కల్పనకు చర్యలు : మంత్రి దామోదర రాజనర్సింహ

## మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతన దవాఖానా పనుల పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 7, ప్రభాతవార్త :** పేదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 1003 పడకల జనరల్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. మెడికల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ ఇంజనీరింగ్ అధికారి నిర్మాణ వివరాలు మ్యాప్ ద్వారా వివరించారు. నిర్మాణ వివరాలు తెలుసుకొని సూచనలు చేశారు. సంవత్సరం చివరిలోగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా నిర్మాణం చేస్తున్న జనరల్ ఆసుపత్రి 1003 బెడ్‌లు, ఎంసిహెచ్‌లో 220 బెడ్‌లు కలిపి 1225 బెడ్‌లకు గాను అదనంగా డాక్టర్లు, సిబ్బంది, టెక్నిషియన్‌లు, ఫార్మాసిస్టులు ఇతర సిబ్బంది అదనంగా 600లకు పైచిలుకు అవసరం ఉంటుందని, ప్రభుత్వం అదనపు సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలోని గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్‌లో మెడికల్ కాలేజీల్లో అన్ని వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిహెచ్‌సి, సబ్ సెంటర్, ఏరియా ఆసుపత్రులు, బోధన ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. సామాన్యులు సర్కార్ దవాఖాన నాది అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కృషి చేస్తోందని, అన్ని ఆసుపత్రుల్లో వైద్య పరికరాలు, మందులు, అదనపు సిబ్బంది, డైట్ ఇతరత్రా సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈనెల 9న ముఖ్యమంత్రి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగంతో చర్చించి సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యరంగం, పర్యాటక రంగ అభివృద్ధికి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి తదితర అంశాలపై సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై జిల్లాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్‌పిడి జానకి, అదనపు కలెక్టర్‌లు శివేంద్రప్రతాప్, ఎస్.మోహన్‌రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కృష్ణ,జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ జీవన్ ఉన్నారు.

# మధ్యాహ్న భోజన బకాయిలు చెల్లించాం

## మాజీమంత్రి హరీశ్‌రావు లేఖపై విద్యాశాఖ స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 7:** మధ్యాహ్న భోజన బిల్లులకు సంబంధించిన గత డిసెంబర్ నాటికి పడిన బకాయిలు రూ.50కోట్లతో పాటు అదనంగా రూ.మరో రూ.50.45 కోట్లను విడుదల చేసినట్లు రాష్ట్ర విద్యాశాఖ స్పష్టం చేసింది. మరో రూ.53.07 కోట్లు త్వరలోనే విడుదల కానున్నాయని పేర్కొంది. విద్యాశాఖ సమస్యలపై స్పందించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు రాసిన లేఖకు విద్యాశాఖ స్పందించింది. గత ప్రభుత్వ హయాంలో 5,089 పోస్టులతో డిఎస్సీ విడుదల చేస్తే తాజాగా ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి అంతకు రెట్టింపు సంఖ్య 11,069 పోస్టులతో డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలయజేసింది. ఈనెల 18 నుంచి డిఎస్సీ పరీక్షలు ప్రారంభం కానున్నాయని పేర్కొంది. మధ్యాహ్నం భోజన కుక్ కమ్ హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెల వరకు నెలకు రూ.1000 చొప్పున చెల్లించామని,అదనంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.2వేలలో 80 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని,మిగిలిన రూ.9.44 కోట్లు త్వరలోనే చెల్లించనున్నట్లు వెల్లడించింది. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన 9.10తరగతుల వంట ఖర్చులకు సంబంధించిన బిల్లులు రూ.8.74 కోట్లు డీఈవోలకు ఇప్పటికే చెల్లించినట్లు విద్యాశాఖ స్పష్టం చేసింది. మిగిలన బకాయిలు త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపింది. కోడిగుడ్ల బిల్లులకు సంబంధించి మార్చి వరకు రూ.13.82 కోట్ల చెల్లింపులు పూర్తయ్యాయని,మరో రూ.8.48 కోట్లు త్వరలోనే చెల్లించనున్నట్లు వెల్లడించింది. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూలేనివిధంగా మొత్తం 26వేల పాఠశాలలో తొలి రోజే విద్యార్థులందరికి ఒక జత యూనిఫాం అందజేశామని, రెండో జత యూనిఫాం ఈ నెలాఖరు వరకు అందించనున్నట్లు తెలిపింది. పాఠశాలలో పారిశుద్ధ్యం కార్మికులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించినట్లు వెల్లడించింది. ఎటువంటి బడ్జెట్ కేటాయించకుండా గత ప్రభుత్వం సిఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని,అయినప్పటికీ మార్చి నాటికి పెండింగ్‌లో ఉన్న సిఎం బ్రేక్ ఫాస్ట్ బకాయిలు రూ.3.5 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించింది. సర్వశిక్షా అభియాన్, ఇంక్లూజీవ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ పర్సన్‌ల జీతాలు పెండింగ్‌లో లేవని జూన్ నెల వరకు వేతనాలు చెల్లించినట్లు స్పష్టం చేసింది.

# రూ.10 వేల కోట్ల నిధుల సేకరణకు నిర్ణయం

## బిడ్లు దాఖలు చేసేందుకు 12వ తేదీ గడువు

## మర్చంట్ బ్యాంక్‌కు నిధుల సేకరణ బాధ్యతలు

## ఆదాయ, వ్యయాల మధ్య రూ.2 వేల కోట్ల వ్యత్యాసం

## ఆర్థిక అవసరాల దృష్ట్యా రుణాలపై సర్కార్ ఫోకస్

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త :** రాష్ట్ర అవసరాల దృష్ట్యా నిధుల సేకరణపై తెలంగాణ సర్కార్ ఫోకస్ పెట్టింది. ఇందుకు అందుబాటులో ఉన్న మార్గాలన్నింటిపైన దృష్టి సారించింది. మూలధన వ్యయంతో పాటు, ఇతర పథకాల అమలు కోసం అవసరమైన అప్పులను రుణ మార్కెట్ నుండి దాదాపు 10 వేల కోట్ల రూపాయల మేర సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో కనీసం 5 వేల కోట్ల రూపాయలు అయినా ముందుగా వచ్చే అవసరాల కోసం సేకరించాలనే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ ద్వారా రుణం తీసుకోనుంది. రుణాల నిమిత్తం భూములను తనఖా పెట్టే ఆలోచన చేసింది. ఈ నిధుల సేకరణ ప్రక్రియ బాధ్యతలను రుణాలు ఇప్పించడంలో ఆరితేరిన మర్చంట్ బ్యాంకర్‌కు బాధ్యతలను అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో మర్చంట్ బ్యాంకర్ ఎంపికకు తాజాగా టెండర్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం ఈ నెల 12వ తేదీ లోగా ప్రభుత్వ, ప్రైవేటు ఆర్థిక సంస్థలు బిడ్లు దాఖలు చేసుకునే సమయం కల్పిస్తూ ఈ టెండర్ షెడ్యూల్‌లో అధికారులు పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం సాంకేతిక బిడ్లను తెరచి అర్హత కలిగిన ఆర్థిక సంస్థలకు ప్రాధాన్యత కల్పిస్తారు. కాగా ఈ టెండర్లలో పాల్గొనేందుకు అవసరమైన బిడ్లను దాఖలు చేయడానికి ఫైనాన్స్ సంస్థలకు కొన్ని నిబంధనలను విధించారు. 2019-24 ఆర్థిక సంవత్సరాల మధ్య రుణ మార్కెట్ నుండి 20 వేల కోట్ల రూపాయలకు పైగా సేకరించిన ఆర్థిక సంస్థలకు ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ఎంపికైన బిడ్డర్ కనీసం 5 వేల కోట్ల రూపాయల మేర నిధులు విధిగా సేకరించి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విధంగా సేకరించే రుణంలో మర్చంట్ బ్యాంక్‌కు కనీసం 1 శాతం మేర కమిషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే రాష్ట్ర ఖజానాకు వస్తున్న ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ కావడంతో ప్రతీ నెలా దాదాపు రూ.2 వేల కోట్ల మేర వ్యత్యాసం ఉంటోంది. ఇప్పటికే దాదాపు రూ.6 లక్షల కోట్లకు పైగా అప్పులతో కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు కత్తిమీద సాముగా మారింది. రాష్ట్ర ఆదాయం బాగానే ఉన్నప్పటికీ ఇందులో ఎక్కువ మొత్తం అప్పులు, కిస్తీలు, వడ్డీలు, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, రెగ్యులర్‌గా ప్రతీ నెలా ఇవ్వాల్సిన ఆసరా పెన్షన్‌లకే సరిపోతోంది. ప్రభుత్వానికి ప్రతీ నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం సుమారు రూ.11 వేల కోట్ల వరకూ వస్తోంది. నెల ఆదాయం రూ. సుమారు రూ.15 వేల కోట్లు అనుకుంటే అందులో ఆసరాకు దాదాపు రూ.1,000 కోట్లు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.4 వేల కోట్లు విధిగా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే అప్పులకు 8 నుండి 16 శాతం వరకూ వడ్డీలు కట్టాక తప్పడం లేదు. ప్రతీ నెలా అసలు కింద సుమారు రూ.213 కోట్లు, వడ్డీ కింద దాదాపు రూ.1,750 కోట్లను చెల్లిస్తోంది. ఈ విధంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా ఖర్చులు అధికం కావడంతో నిధుల సేకరణ బాధ్యతలను మర్చంట్ బ్యాంక్‌కు అప్పగించాలని నిర్ణయం తీసుకుంది.

# బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ అమ్మకం

## ఎన్టీపిసితో సింగరేణి కాలరీస్ ఒప్పందం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త :** తెలంగాణ అవసరాలకు పోను మిగిలిన విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో అమ్ముకునేందుకు సింగరేణి కారీస్ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ట్రాన్స్‌కోకు చెందిన తెలంగాణ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (టిజిఎస్‌డిసి) అనుమతి ఇవ్వడంతో మిగులు విద్యుత్ విక్రయానికి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగం లిమిటెడ్‌తో సింగరేణి కాలరీస్ ఒప్పందం కుదుర్చుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ ఒప్పందంపై ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగం ప్రతినిధి రేణు నారంగ్, సింగరేణి కాలరీస్ తరపున డైరక్టర్ సత్య నారాయణరావు సంతకాలు చేశారు.

# ఫిల్మ్‌నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి త్వరలో ఎన్నికలు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త :** తెలుగు చలనచిత్ర పరిశ్రమకు సంబంధించి హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధం అవుతోంది. దీనికి సంబంధించి త్వరలో ఎన్నికలు జరిపే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఎన్నికలను జరిపేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిన దృష్ట్యా అందుకు చర్యలు చేపట్టారు. కాగా గత మే 20వ తేదీ నాటికి ఫిల్మింనగర్ సొసైటీ పాలకవర్గం గడువు ముగిసింది. దీంతో సహకార శాఖ అధికారుల ముందు అంగీకరించడంతో జూన్ 7వ తేదీన ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. 11, 12, 13 తేదీల్లో పాలకవర్గ సభ్యుల పోస్టులకు నామినేషన్ల సమర్పించేందుకు గడువు విధించింది. అయితే ఈ ప్రక్రియల జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికలను నిలిపివేస్తూ జూన్ 13న రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల అధికారి ఉత్తర్వులు ఇవ్వడంతో దీనిపై హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన ధర్మాసనం ఫిల్మ్‌నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించేందుకు అనుమతిచ్చింది.

ఎన్నికల నిర్వహణ కోసం గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ అమలు చేయాలని చెప్పింది. తగిన కారణాలు లేకుండా ఎన్నికలను నిలివేయడం చెల్లదని న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ ఎల 22వ తేదీకి వాయిదా వేసిన పరిస్థితుల్లో ఫిల్మ్‌నగర్ హౌసింగ్ సొసైటీకి ఎన్నికల ప్రక్రియను కొనసాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎపిలో నేటి నుంచే మళ్లీ 'ఉచిత ఇసుక'



## 43 లక్షల టన్నుల ఇసుక నిల్వలు

## గత ప్రభుత్వం నిర్ణయించిన ధరలు రద్దు

## భవన నిర్మాణదారుల ఆందోళన నేపథ్యంలో కొత్త విధానం అమలు

## ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఎన్డీయే

**విజయవాడ, జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ ఉచిత ఇసుక విధానం అమలులోకి వస్తోంది. నేటినుండి ఈ విధానాన్ని పలు మార్గదర్శకాలతో అమలు చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నేతృ త్వంలోని ప్రభుత్వ హయంలో ఈ విధానం అమలులో ఉండేది. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఇసుక పాలసీతో ఇసుక ధర చెల్లించాల్సి వచ్చేది. ఇది ఇబ్బందికరంగా ఉందని భవన నిర్మాణదారులు ఆందోళన చేసిన నేపథ్యంలో తాము అధికారం లోకి వసే తిరిగి ఇసుక ఉచిత విధానం అమలులోకి తీసుకుని వస్తామని ఎన్డీఏ వాగ్దానం చేసింది. అన్నట్లుగానే సిఎం చంద్రబాబు ప్రభుత్వ సోమ వారం నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి రానుంది. దీనిపై సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం కార్యాచరణను సిద్ధం చేసింది. తొలుత అన్ని జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఉన్న ఇసుక డంప్‌ల నుంచి ఇసుకను అందజేస్తుంది. ప్రభుత్వం ఎటువంటి రాబడి తీసుకోకుండా నిర్వ హణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలుచేసి ప్రజలకు అందజేయనుంది. ఈ మేరకు ఉచిత ఇసుక విధానం ఎలా అమలుచేయాలో పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

గుత్తేదారులు జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా వైదొలగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇసుకనిల్వలన్నీ కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని పేర్కొన్నారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రమంతా 43 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు గనులశాఖ అధికారులు లెక్కతేల్చారు. ఇదంతా సోమవారం నుంచి అందజేయనున్నారు. సెప్టెం బరు వరకు మూడు నెలలకు 88 లక్షల టన్నులు అవసరం ఉంటుందని, ఏడాది కాలానికి 3.20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ ఉంటుందని అంచనా వేశారు. ఇసుక ఈ విధంగా అందజేస్తారు. సోమవారం నుంచి ఆయా జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఎంత మేరకు ఇసుక అందు బాటులో ఉందో కలెక్టర్లు ప్రకటించనున్నారు. వాటిని ఎవరి పర్యవేక్షణలో అందుజేయాలో ఆయా జిల్లాల్లో కలెక్టర్లు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమా వేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. నదుల్లో ఇసుక అక్రమతవ్వకాలు చేయకుండా, నిల్వ కేంద్రాల నుంచి తీసుకున్నది అక్రమంగా విక్రయాలు జరపకుండా ప్రత్యేక కార్యదళం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా నిఘా ఉంచనున్నారు. నిల్వ కేంద్రం నుంచి తరలించే ఇసుకకు వేబిల్లులు జారీచేస్తారు.

సెక్యూరిటీ స్టేషనరీ పత్రాలతో కూడిన వేబిల్లులను గనులశాఖ ప్రధాన కార్యా లయం నుంచి అన్ని జిల్లాలకు పంపిస్తున్నారు. ఈ సొమ్ము మాత్రమే చెల్లించాలి. సీనరేజ్ కింద టన్నుకు రూ.88 తీసుకుంటారు. ఇప్పటివరకు గుత్తేదారులుగా ఉన్న జీసీకేసీ ప్రతిమ సంస్థలు ఇసుక తవ్వినందుకు అయిన ఖర్చు కింద టన్నుకు రూ.20 తీసుకోనున్నారు. వీటన్నింటికీ కలిపి 18% జీఎస్టీ వేస్తారు. ఇలా అన్నీ కలిపి.. ఆయా స్టాక్ పాయింట్లలో టన్ను ఇసుక ఎంతనేది కలెక్టర్లు నిర్ధారణ చేస్తారు. ఇందులో ప్రభుత్వం రూపాయి కూడా తీసుకోదు. గతంలో ప్రభుత్వం ప్రతి టన్నుకు రూ.375 చొప్పున గుత్తేదారు నుంచి వసూలుచేసేది. సీనరేజ్ కింద వసూలు చేసే రూ.88 జిల్లా మండల పరిషత్‌లు, గ్రామ పంచా యతీల ఖాతాలకు ప్రతినెలా జమచేయనున్నారు.

# గుంతకల్లు రైల్వే లంచం ఉదంతం

## 13 మందిపై కేసులు నమోదు : సిబిఐ



**గుంతకల్లు రైల్వే, జులై 7 ప్రభాతవార్త:** కర్ణా టకలోని బెంగ ళూరుకు చెందిన ఒకసంస్థ డైరెక్టర్ (ప్రైవేట్ వ్యక్తి)నుంచి రూ.11 లక్షలు రూపాయలు నగదు, నగలు లంచం తీసుకుంటున్న కేసుకు సంబంధించి, రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న డిఆర్ఎం, సీనియర్ డిఎఫ్ఎం, పూర్వపు సీనియర్ డిఇఎన్ కోఆర్డినేషన్‌లతో సహా ఐదుగురు పబ్లిక్ సర్వెంట్స్‌తోపాటు మరో ఇద్దరుప్రైవేటు వ్యక్తు లను కలిపి మొత్తం ఏడుగురు నింధితులను అరెస్టు చేసినట్లు సిబిఐ వెల్లడించింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకై టెండర్లు నిర్వహించారని ఆయా టెండర్లను త్వరితగతిన ప్రాసెస్ చేయడంతోపాటు, వాటిని మంజూరు చేసేందుకు, బిల్లులను క్లియర్ చేసేందుకు లంచాలు తీసుకుంటూ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై డిఆర్ఎం సహా ఇద్దరు రైల్వే అధికారులు, మరో ఇద్దరు రైల్వే ఉద్యోగులు, బెంగుళూరుకు చెందిన కంపెనీ డైరెక్టర్; ఆధారిత సంస్థ గుంతకల్లు ప్రతినిధి, బెంగుళూరుకు చెందిన మరో రెండు సంస్థల ప్రతినిధులు, హైదరాబాద్‌కు చెందిన ఒక సంస్థ ప్రతినిధి, మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు, గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారని వెరసి ఈ కేసులో మొత్తం 13 మంది నింధితులపై కేసు నమోదు చేసినట్లు సిబిఐ అధికారికంగా వెల్లడించింది. ఈ కేసులో డిఆర్ఎం టెండర్ మొత్తం 0.5 శాతం చొప్పున బంగారు ఆభరణాల రూపంలో అక్రమ తృప్తిని కోరినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటు డిఆర్ఎం నివాసంలో జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు లంచం మొత్తం, నగదు పంపిణీ చేసిన వ్యక్తులపై ఆరోపణలు చేశారని సిబిఐ తెలిపింది. అలాగే అప్పటి సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్ ఇరవై లక్షల రూపాయలు సార్వత్రిక ఎన్నికల అనంతరం నిందితుడైన ప్రైవేట్ వ్యక్తి సీనియర్ డిఎఫ్ఎం, ఏడిఆర్ఎంలకు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల చొప్పున చెల్లించేందుకు నిర్ణయించా రని, అంతేకాకుండా ఆరోపణలు ఎదుర్కొంటున్న బెంగుళూరుకు చెందిన కంపెనీకి చెందిన నింధి తుడైన ప్రతినిధికి పది లక్షల రూపాయలు చెల్లిస్తే సరి లేని పక్షంలో తమ పనిలో ఆటంకాలు సృష్టిస్తామని అప్పటి సీనియర్ డిఇఎన్ బెదిరిం చారని సిబిఐ వర్గాలు తెలిపాయి. ఎల్‌సి నెంబర్ 125కి సంబంధజంచి ఆరోపణలు ఎదుర్కొం టున్న సీనియర్ డిఎఫ్ఎంకు 10 లక్షల రూపా యలు, ఆఫీస్ సూపరింటెండెంట్‌కు లక్ష రూపా యలు, కార్యాలయానికి యాభై వేల రూపా యలు చొప్పున బెంగుళూరుకు చెందిన కంపెనీ డైరెక్టర్ బట్వాడాచేశారని,అతనితోపాటు హైదరా బాద్‌కు చెందిన నింధితుడైన ప్రైవేట్ వ్యక్తి పట్టుపడ్డారని, గుంతకల్లు, అనంతపురం నెల్లూరు, తిరుపతి, హైదరాబాద్, సికింద్రాబాద్, బెంగుళూరులలో నిర్వహించిన సోదాలలో నేర ఆరోపణలకు సంబంధించిన పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, విచారణ కొనసాగుతుందని సిబిఐ తన ప్రకటనలో వివరించింది.

# విద్యావ్యవస్థపై ఇంత నిర్లక్ష్యమా?

>> కొరత,పాఠ్యపుస్తకాల కొరత, దుస్తుల కొరత,తాగునీటి కొరత,వేతనాల చెల్లింపు ఆలస్యం వంటి సమస్యలు తెలంగాణ విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. విద్యాశాఖనున కూడా నిర్వర్తిస్తున్న సిఎం రేవంత్,రాజకీయ అంశాలకు మాత్రమే అధిక ప్రాధాన్యమిస్తున్నారు తప్ప, ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసేందీమీ లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం చేసినవి కొనసాగించడంలోనూ ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందన్నారు. పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో పాఠశాలలో దోమలు,ఈగలు ముసురు తున్నాయన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో సిలబస్ ప్రకారం, పాఠ్యాంశాలు పూర్తి కావడం ప్రశ్నార్థకంగా మారిందని, కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో అంధకారం అలుముకుంటున్నదని బిఆర్ఎస్ సీనియర్ నేత ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కింద విధులు నిర్వరిస్తున్న 54,201 మంది కుక్ కమ్ హెల్పర్లకు ఏడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న భోజన బిల్లులు,కోడిగుడ్డు బిల్లులను వెంటనే విడుదల చేయాలని,ఎస్జీటీల బదిలీల నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పడ్డ సుమారు 9వేల ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సర్కార్ బడులకు ఉచిత కరెంట్ సరఫరా చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, పాఠశాలల్లో పారిశుద్ధ నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తామన్న సిబ్బందిని వెంటనే నియమించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ఒక్క జత బట్టలు ఇచ్చి చేతులు దులుపుకోకుండా,రెండు జతల బట్టలు అందించాలని కోరారు. విద్యార్థుల ఆకలి తీర్చే సిఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని,సర్వశిక్షా అభియాన్,ఇంక్లూజీవ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్‌కు నాలుగు నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# రాజీనామా చేశాకే బిజెపిలోకి

## రామాయణ్ సర్క్యూట్ కింద కొండగట్టు, ఇల్లంతకుంట ఆలయాల అభివృద్ధి

## కరీంనగర్-హసన్‌పర్తి రైల్వేలైన్ సర్వే పూర్తి

## కేంద్రమంత్రి బండి సంజయ్




ఆదివారం కరీంనగర్‌లోని ఎంపి కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతున్న బండి సంజయ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** ఇతర పార్టీల తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు బీజేపీలోకి రావాలంటే తప్పనిసరిగా ఆ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈడీ, సీబీఐ కేసులున్న నేతలను బీజేపీలోకి తీసుకునే అవకాశాల్లేవని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గంలో కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ కింద అభివృద్ధి చేసే అవకాశాలున్నాయని చెప్పారు. కరీంనగర్ - హసన్ పర్తి రైల్వే లైన్ సాధ్యాసాధ్యాలపై రూ.20 కోట్లతో చేపట్టిన సర్వే పనులు పూర్తయ్యాయన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు. విభజన చట్టంలోని అంశాలపై రెండు రాష్ట్రాల సీఎంల భేటీపై... గత కేసీఆర్ ప్రభుత్వం విభజన చట్టంలోని పలు అంశాలకు పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నా రాజకీయ లబ్ధి కోసం మరింత జఠిలం చేసి సమస్యను నాన్చుతూ వచ్చారు. ఇప్పుడు ఆ అవసరం లేదు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సఖ్యతతో ఉన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరిస్తే విభజన సమస్యల పరిష్కారం లభించే అవకాశముంది. ఇప్పటికే కేసీఆర్ గోతికాడ నక్కలా ఈ భేటీని అడ్డం పెట్టుకుని మళ్లీ ప్రజలను ఎట్లా రెచ్చగొట్టాలా? అని ప్రయత్నిస్తున్నారు. ఆ అవకాశం ఇవ్వొద్దని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. సీఎంలు చర్చించుకున్న విషయాలు మా దృష్టికి రావాలి కదా, రెండు రాష్ట్రాలు సానుకూలంగా ఉండడం మంచిదన్నారు.

ఈడీ కేసులు, ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికపై... ఈడీ, సీబీఐ సంస్థల విచారణకు, బీజేపీకి సంబంధమే లేదు. నరేంద్రమోదీ ప్రభుత్వం అవినీతి పరులను ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఈడీ కేసులన్న వాళ్లు, ఈడీ, సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న నేతలు బీజేపీలోకి వచ్చే అవకాశాలు లేవు. ఇతర పార్టీల నుండి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో మాదిరిగా రాజీనామా చేయకుండా బీజేపీలోకి వచ్చే అవకాశమే లేదు. బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాల్సిందే. ఎంపీ కేశవరావుతో రాజీనామా చేయించిన కాంగ్రెస్ నేతలు... ఆ పార్టీలో చేరిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదు? కాంగ్రెస్ పాలన నిజంగా బాగుంటే... పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలి. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగితే కచ్చితంగా అన్ని స్థానాల్లో బీజేపీయే గెలుస్తుంది.

అధ్యక్ష మార్పుపై... స్టేట్ ప్రెసిడెంట్ మార్పు, నూతన అధ్యక్షుడి ఎంపిక అంశం పార్టీ జాతీయ నాయకత్వం చూసుకుంటుంది. కొత్త నేతలకు అధ్యక్ష పదవి ఇవ్వకూడదనే నిబంధన ఏమీ లేదు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన పరిస్థితులుంటాయి. ఆ పరిస్థితులకు అనుగుణంగా ఎవరిని అధ్యక్షుడిని చేయాలనే దాడిపై అన్ని ఆలోచించి జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుటుంది. రామాయణ్ సర్క్యూట్, కరీంనగర్-హసన్ పర్తి రైల్వే లైన్‌పై... రామాయణ సర్క్యూట్ కింద ఇల్లంతకుంట, కొండగట్ట ఆలయాలను అభివృద్ధి చేసే అవకాశం ఉంది. అందుకోసం నేను తప్పకుండా కృషి చేస్తా. ఎములాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతాం.. ప్రతిపాదనలు పంపాలని గత ప్రభుత్వాన్ని అనేకమార్లు కోరినా కేసీఆర్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. కనీసం ప్రతిపాదనలు కూడా పంపలేదు. కరీంనగర్-హసన్ పర్తి రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సర్వే జరిగింది. రైల్వే లైన్ వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. త్వరలోనే రైల్వే లైన్ నిర్మాణంపై నిర్ణయం జరుగుతుంది. సీఎం రేవంత్ రెడ్డి అడిగితే స్మార్ట్ సిటీ మిషన్ గడువు పొడిగించలేదు. రాజస్తాన్, మధ్యప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకే కేంద్రం గడువు పొడిగించింది. గడువు పొడిగింపుతో కరీంనగర్ కార్పొరేషన్‌కు మరిన్ని నిధులు వచ్చే అవకాశముంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తా అని అన్నారు.






# 'టుక్ టుక్' చిత్రం నుంచి తొలి లిరికల్ సాంగ్ విడుదల

హర్షరోహన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా నటిస్తున్న ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ టుక్‌టుక్ చిత్రవాహిని, ఆర్.వై.జి బ్యానర్‌ల పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీవరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్. సి.కృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సి. సుప్రీత్ కృష్ణ దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రచార చిత్రాలు అందర్ని ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి తొలి లిరికల్ సాంగ్‌గా వరల్డ్ టూర్ నజభజ జజర కథలెన్నో వినరా.. మనకథ విననిదిరా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు. సంతు ఓంకార్ సంగీతాన్ని అందించిన ఆలపించిన ఈ పాటకు దర్శకుడు సుప్రీత్ సాహిత్యం అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'టుక్ టుక్' ఇదొక ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందించేలా చిత్రం వుంటుంది. సినిమాలో వుండే ఓ సరికొత్త ఫాంటసీ ఎలిమెంట్స్ ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే విధంగా వుంటుంది. ఆ ఫాంటసీ ఎలిమెంట్స్‌తో పాటు చిత్రంలోని ప్రతి సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేసే విధంగా వుంటుంది. కొత్తదనం ఆశించే ప్రేక్షకులకు పూర్తిగా సంతృప్తిపరిచే చిత్రం ఇది. ముఖ్యంగా యూత్‌కు నచ్చే అన్ని అంశాలు ఈ చిత్రంలో వున్నాయి అన్నారు. 'టుక్ టుక్' ఒక ఉత్తేజకరమైన సినిమాటిక్ రైడ్‌గా ఎక్స్‌పీరియన్స్‌గా అన్నివర్గాల ఆడియన్స్‌ను మెప్పిస్తుందనే నమ్మకం వుంది అన్నారు.

# 'డార్లింగ్' కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ -ప్రొడ్యూసర్ చైతన్య రెడ్డి



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె. నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మిస్తున్న ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులైన 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది ఈ నేపథ్యంలో నిర్మాత చైతన్య రెడ్డి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**ముందుగా మీకు కంగ్రాట్స్. హను-మాన్‌తో పెద్ద సక్సెస్ అందుకున్నారు. నిర్మాతగా మీ జర్నీ ఎలా వుంది?**

హనుమాన్ పీపుల్స్ సక్సెస్ మేము ఫలితం ఆశించకుండా మా ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు గొప్ప విజయాన్ని ఇచ్చారు. ఈ రోజుకి కూడా చాలా మంది 'సన్డేస్ వస్తే మా పిల్లలు హనుమాన్ తప్పకుండా చూస్తారు" అని చెబుతుంటారు.

**హనుమాన్ తర్వాత డార్లింగ్ లాంటి స్క్రిప్ట్ చేయడం ఎలా అనిపించింది?**

ఇది హనుమాన్ రిలీజ్‌కి ముందే షూట్ కూడా స్టార్ట్ అయిపోయింది. ఈ సబ్జెక్ట్‌కి డైరెక్టర్, ప్రొడ్యూసర్ ముందు కనెక్ట్ అయ్యారు. వాళ్ళది లవ్ మ్యారేజ్, మాది లవ్ మ్యారేజ్. మ్యారేజ్ అయిన పద్నాలుగేళ్ళ తర్వాత లైఫ్ చాలా రొటీన్ అయిపోతుంది. సినిమాకి వెళ్ళడం కూడా ఒక పనిగా చూస్తాం. మొదట్లో ఎలా ఉన్నాం.. పిల్లలు వచ్చాక జీవితంలో బిజీ అయిపోయిన తర్వాత ఎలా ఉంటున్నాం.. ఈ పాయింట్ డైరెక్టర్ అశ్విన్ చెప్పానప్పుడు చాలా కనెక్ట్ అయ్యాం. కంటెంట్ విన్న వెంటనే ఓకే అన్నాం. ఈ జనరేషన్‌కి అర్థమయ్యేలాగా హ్యూమర్, ఫన్ ఎలిమెంట్స్‌తో ఫ్యామిలీ, యూత్ ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమా తీర్చిదిద్దాం. 'డార్లింగ్' అందరికీ కనెక్ట్ అయ్యే ఎంటర్‌టైనర్.

**ఈ కథకు ప్రియదర్శి, నభా నటేష్ తీసుకోవడానికి కారణం?**

హీరోకి చాలా ఇన్నోసెంట్, సింపుల్ బ్యాక్‌గ్రౌండ్ వుండాలి. హీరోయిన్ హైఫై, సోషల్ లైఫ్ యాక్టివ్‌గా వుండాలి. హీరో హీరోయిన్‌కి ఈక్వెల్ ఇంటార్టెన్స్ వుండే క్యారెక్టర్స్. ఈ పాత్రలకు ప్రియదర్శి, నభా ఫర్ఫెక్ట్ యాప్ట్ అని భావించాం.

**ఈ సినిమాను కేవలం తెలుగుకే పరిమితం చేయడానికి కారణం**

మొదట తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. ప్రేక్షకులకు నచ్చి ఆదరిస్తే... ఇంకా పెద్ద క్యాస్ట్‌తో రీమేక్ చేయాలనే ఆలోచన వుంది.

**జై హనుమాన్ ఎంతవరకు వచ్చింది? సంక్రాంతికి వచ్చే పాజిబుల్ అవుతుందా?**

జైహనుమాన్ ప్రీ ప్రొడక్షన్ స్టార్ట్ అయింది. సంక్రాంతికి పాజిబుల్ అయ్యేలా లేదు. హనుమాన్‌కి ఈ రేంజ్ రీచ్‌ని ఊహించలేదు. ఒక మార్వెల్ లాంటి స్టోరీ తీసుకొస్తున్నప్పుడు ఆ రీచ్ వుండాలి కాబట్టి కొంచెం టైం తీసుకుని చేద్దామనే మా ఆలోచన.

**హనుమాన్ పాత్రలో ఏ హీరో కనిపించే అవకాశం వుంది? మీ పర్సనల్ ప్రిఫరెన్స్ ఎవరు?**

ఇంకా లేదండి. అది హనుమంతుడే డిసైడ్ చేస్తారు. ఆ పాత్రలో ఎవరు కనిపిస్తారనేది హనుమంతులవారికే వదిలేశాం.

**నెక్స్ట్ లైనప్‌లో ఉన్న సినిమాలు?**

చాలా సినిమాలు ఉన్నాయి. సాయి ధరమ్‌తేజ్ సినిమా అనౌన్స్ చేశాం. ఇంకో పది సినిమాలు ప్రీ పొడక్షన్‌లో వున్నాయి.

# 'మిస్టర్ బచ్చన్' ఫస్ట్ సింగిల్ సితార్ నేడు రిలీజ్

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కిక్కాస్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ బచ్చన్' కోసం మరోసారి కలిశారు. మాస్ మహారాజా, మాస్ మేకర్ మాస్ రీయూనియన్ మునుపెన్నడూ లేని ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. రీసెంట్‌గా రిలీజైన షోరీల్ వీడియోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఇపుడు 'మిస్టర్ బచ్చన్' మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్‌స్టార్ట్ చేస్తున్నారు. ఫస్ట్ సింగిల్ సితార్ సాంగ్ జులై 8న రిలీజ్ కానుంది. స్టార్ కంపోజర్ మిక్కీ జె. మేయర్ ఈ సినిమా కోసం అదిరిపోయే ఆల్బం కంపోజ్ చేశారు. రవితేజ, హరీష్ శకర్ కాంబినేషన్‌లో వచ్చిన సినిమాలు మూజికల్‌గా హిట్స్‌గా అలరించాయి. 'మిరపకాయ్' ఆడియో బెగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. 'మిస్టర్ బచ్చన్' కూడా చాట్ బస్టర్ హిట్ కాబోతోంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత



# అందాల 'ఓ భామ'కి పుట్టిన రోజు శుభాకాంక్షలు

జో సినిమాతో పరిచయమై యువత హృదయాలు దోచుకున్న మాళవిక మనోజ్ ఇప్పుడు సుహాస్ సరసన ప్రేమకథా చిత్రం అయిన 'ఓ భామ అయ్యో రామ'లో నటిస్తుంది. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే మొదలైంది. విఆర్ట్స్ అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తళ్లపు రెడ్డి ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తు న్నారు. రామ్ గోదాల దర్శకుడుగా చేస్తున్నారు. ఈ రోజు ఈ సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్న మాళవిక మనోజ్ పుట్టిన రోజు కావడంతో తనకి విషెస్ చెప్తూ, చిత్ర యూనిట్ ఒక పోస్టర్ రిలీజ్ చేసింది. ఒక కొలనులో పింక్ కలర్ పడవ మీద తామర పువ్వుల మధ్యలో హీరోయిన్ మాళవిక మనోజ్ క్యూట్‌గా నుంచున్న ఫోస్‌ను రిలీజ్ చేశారు. మరో సారి ఈ అందాల భామ యువత హృదయాలను దోచుకోవడానికి 'ఓభామ అయ్యో రామ'తో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' నుంచి సాంగ్ రిలీజ్

వెన్నెల కిషోర్, అనన్య నాగర్ల లీడ్ రోల్స్‌లో రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై లాస్య రెడ్డి సమర్పణలో వెన్నపూస రమణ రెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్, టైటిల్ సాంగ్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ 'ప్రేమించానే పిల్లా' సాంగ్‌ని రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ ఈ సాంగ్ క్యాచి బీట్స్‌తో లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణాచారి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా రాహుల్ సిప్లిగంజ్ హై ఎనర్జిటిక్ వోకల్స్ పాటకు మరింత ఎట్రాక్షన్‌ని తీసుకొచ్చాయి. ఈ సింగ్ ఇన్‌స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. మల్లికార్జున్ ఎస్ డివోపి, అవినాష్ గుర్లింక ఎడిటర్‌గా పనిచేస్తు న్నారు. రామజోగయ్యశాస్త్రి, కాసర్ల శ్యామ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు.



# విజయ్ ఆంటోనీ 'తుఫాన్' ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి. లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో 'తుఫాన్' సినిమాను నిర్మిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్' సినిమాను ఈ నెల 26న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రానున్నారు. ఇటీవల విడుదల చేసిన 'తుఫాన్' ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో ఈ రోజు ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట, పాటల రచయిత భాష్యశ్రీ మాట్లాడుతూ తుఫాన్ ఒక మంచిసినిమా, మీరంతా విజయ్ ఆంటోనీ బిచ్చగాడు సినిమాను ఎంతగా ఎంజాయ్ చేశారో 'తుఫాన్' సినిమాను కూడా అలాగే ఆస్వాదిస్తారు అన్నారు. నిర్మాత ధనుంజయన్ మాట్లాడుతూ 'తుఫాన్' సినిమా టీజర్, ట్రైలర్ మీరంతా చూశారు. ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్‌ను ఇలా మీ అందరి మధ్యలో గ్రాండ్ నిర్వహిం చాలని కోరుకున్నాం. ఈ సినిమా యాక్షన్, ఎమోషన్ వంటి అన్ని అంశాలతో ఆకట్టుకుంటుంది. ఈ నెల 267న 'తుఫాన్' సినిమాను రిలీజ్ చేయబోతున్నాం అన్నారు.

డైరెక్టర్ విజయ్ మిల్టన్ మాట్లాడుతూ 'తుఫాన్' సినిమా ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్ ఇంత గ్రాండ్‌గా చేసుకోవడం సంతోషంగా ఉంది. నాకు ఈ మూవీ చేసే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్‌కు, విజయ్ ఆంటోనీగారికి థ్యాంక్స్. మేఘా ఆకాష్ ఈ మూవీలో చాలా బాగా నటించింది. ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అన్నారు.

హీరోయిన్ మేఘా ఆకాష్ మాట్లాడుతూ మా 'తుఫాన్' మూవీ టీమ్ మీద మీరంతా




చూపిస్తున్న లవ్ అండ్ సపోర్ట్‌కు థ్యాంక్స్. ఈ సినిమా నా కెరీర్‌లో ఒక స్పెషల్ మూవీ. ఈ సినిమాలో లవ్, రొమాన్స్, యాక్షన్, ఎమోషన్ మంచి సాంగ్స్ అన్నీ ఉన్నాయి. ఈ సినిమాలో విజయ్‌గారితో కలిసి నటించడం హ్యాపీగా ఉందన్నారు. హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ మీరంగా చూపిస్తున్న లవ్ అండ్ ఎఫెక్షన్‌కు చాలా థ్యాంక్స్. హైదరాబాద్‌లో త్వరలో ఒక లైవ్ కాన్సర్ట్ చేస్తాను. 'తుఫాన్' సినిమాను ఈ నెల 26న థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నాం. 'తుఫాన్' వంటి మంచి సినిమాను నాకు ఇచ్చిన దర్శకడు విజయ్ మిల్టన్ గారికి థ్యాంక్స్. ఈ సినిను మీరంతా ఎంజాయ్ చేస్తారు అన్నారు.

# బింబిసార-2 ప్రీక్వెల్ అనౌన్స్‌మెంట్

డైనమిక్ హీరో, నిర్మాత నందమూరి కల్యాణ్‌రామ్ ఇపుడు కేరీర్‌లో అద్భుతమైన ఫేజ్‌లో ఉన్నారు. అత్యంత వైవిధ్యమైన స్క్రిప్టులు సెలక్ట్ చేసుకుంటూ, తనదైన శైలిలో విలక్షణంగా దూసుకుపోతున్నారు. కల్యాణ్ రామ్ కెరీర్‌లో అత్యంత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సినిమా బింబిసార. బింబిసార పార్ట్-2 ఉంటుందని మేకర్స్, యూనిట్ ఎప్పుడో ప్రకటించింది. బింబిసార ప్రీక్వెల్‌ని అఫిషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. కల్యాణ్‌రామ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. 'బింబిసార కన్నా యుగాల ముందు త్రిగర్తలను ఏలిన లెజెండ్‌ని చూడడానికి సిద్ధంగా ఉండండి' అంటూ ప్రీక్వెల్‌ని అనౌన్స్ చేశారు మేకర్స్.

బింబిసార సినిమాలో కల్యాణ్‌రామ్ బింబిసారగా కనిపించారు. ప్రీక్వెల్‌లో అంతకు మించిన అద్భుతమైన కథను ప్రేక్షకులతో పంచుకోనున్నారు. దానిని తగ్గట్టే ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతు న్నాయి. స్క్రిప్ట్ విషయంలో ప్రతి స్టేజ్‌లోనూ ఆ ఎగ్జయిట్‌మెంట్‌ను ఆస్వాదిస్తోంది యూనిట్. బింబిసార-2కి ప్రాణం పోయిడానికి అన్ని విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్క్రీన్ మీద ఇప్పటిదాకా ఎవరూ చూడనటువంటి స్థాయిలో త్రిగర్తలను ప్రదర్శించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 'రొమాంటిక్' సినిమాను తెరకెక్కించిన అనిల్ పాదూరి బింబిసార-2కి దర్శకత్వం వహించనున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించనుంది. అత్యంత భారీ స్థాయిలో, అత్యంత ఉన్నతమైన సాంకేతిక పనితనంతో కనువిందు చేసే దృశ్యకావ్యంగా తీర్చిదిద్దడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.



# గడువు ముగిసిందా?



ఒకటి కొంటే మరొకటి ఫ్రీ అనో, ముందే కొనిపెట్టేసుకుంటే నయం అని బ్యూటీ ఉత్పత్తులు స్టాక్ పెట్టుకుంటూ ఉంటాం కదా! కొన్ని సార్లు ఎక్కడో పెట్టి మర్చిపోతాం. తీరా చూసుకునే సరికి ఎక్స్‌పైరీ అవుతుంటాయి. ఇలాంటి అనుభవం మీకు అయిందా? అంతంత డబ్బు పోసి కొంటాం. పడేయాలంటే మనసు బాధపడుతుంది కదూ! పోనీ ఇలా వాడేద్దాం.

- స్కిన్ కేర్ రొటీన్ మొదలయ్యేదే క్లెన్సర్‌తో కదా! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదూ! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదూ! దాన్ని ఇతర వస్తువుల శుభ్రతకి వాడొచ్చని తెలుసా? మేకప్ బ్రష్‌లు, ట్యాప్‌లను దీంతో క్లీన్ చేస్తే సరి. జిడ్డు వదలడమే కాదు, తెలిగ్గా శుభ్రమవుతాయి.
- మాయిశ్చరైజర్‌ని అయితే పాదాలు, మోకాళ్లు మోచేతులకు వాడొచ్చు. ముఖంతో పోలిస్తే అక్కడి చర్మం కాస్త మందంగా ఉంటుంది. కాబట్టి, తట్టుకుంటుంది. అయినా రిస్క్ తీసుకోలేమంటారా? అయితే హ్యాండు బ్యాగుల శుభ్రతకు వాడేయండి. మెత్తని వస్త్రంపై కొద్దిమొత్తంలో మాయిశ్చరైజర్ తీసుకొని, దాంతోపైన తుడిస్తే సరి. మెరుపు కోల్పోవు. అయితే లెదర్ బ్యాగులు.. ముదురు రంగులవి శుభ్రం చేసేప్పుడు జాగ్రత్త. కాస్త రంగు మారే అవకాశముంది.
- టోనర్లు సాధారణంగా కాస్త పెద్ద బాటిల్‌లోనే వస్తుంటాయి. ఆన్‌లైన్ షాపింగులోనేమో తేదీ చెక్ చేసుకునే వీలుండదు. పొరపాటున వచ్చాకా చెక్ చేసుకోలేదో.. అది పూర్తయ్యేలోపు గడువు ముగిసే దాఖలాలెన్నో. అదికాకపోయినా కొన్నిసార్లు చర్మతీరుకు సరిపడకపోవచ్చు. దాంతో పక్కన పెట్టేస్తాం. అదీ వృథానేగా! వాటితో అద్దం ఫర్నీచర్, షూ, చెక్క వస్తువులు తుడిచి చూడండి. మెరవడం ఖాయం.
- ఫ్లేవర్ నచ్చిందని ఒకటి, ఎప్పుడూ అందుబాటులో ఉండాలని బ్యాగులోకొకటి..ఇలా ఎక్కువ కొనేవాటిల్లోలిప్‌బామ్ ఒకటి. ఇది సరిపడకపోయినా, ఎక్స్‌పైరీ అయినా బాధపడనక్కర్లేదు. గోళ్ల పక్కన చర్మం తరచూ పొడిబారడం, కాళ్ల పగుళ్ల లాంటి సమస్యలున్నాయా? వాటికి వాడిస్తే సరి. సమస్యా తీరుతుంది. డబ్బు వృథా అయిదన్న బాధా ఉండదు.

# అతని విజయంలో ఆమె..



క్రికెట్ చూసేటప్పుడు కొంతమందికి కొన్ని సెంటిమెంట్లు ఉంటాయి. ఈ కుర్చీలో కూర్చొని చూస్తే ఇండియా గెలుస్తుం దని.. నడిస్తే ప్రత్యర్థి జట్టు వికెట్ పడుతుందని.. ఇలా ఒక్కొక్కరికీ ఒక్కో నమ్మకం ఉంటుంది. అలాగే తానూ ఓ సెంటిమెంట్‌ను నమ్ముతానంటోంది హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ సతీమణి రితికా సజ్దే. గ్యాలరీలో కూర్చొని తన భర్తను అనుక్షణం ఛీర్ చేసే ఆమె. ప్రతి మ్యాచ్‌లోనూ ఫింగర్స్ క్రాస్‌డ్ (చూపుడు వేలు, మధ్య వేలిని క్రిస్క్రాస్‌గా పెట్టడం)' పొజిషన్ పెడతానంటూ ఇటీవలే ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది. 'మ్యాచ్ ఆద్యంతం క్రాస్‌డ్ ఫింగర్స్‌తోనే కూర్చుంటుందని, ఇదే తనకు కలిసొస్తుంద'ని రోహిత్ కూడా తన భార్యను ఆకాశానికెత్తేశాడు. ఇలా ఈ ఒక్క విషయంలోనే కాదు.. అర్ధాంగిగా రోహిత్ జీవితంలో సగ భాగమైన రితిక.. తన పర్సనల్ మేనేజర్‌గా కెరీర్‌లోనూ సగ భాగమైంది.

**యువీ కలిపాడు!......** రోహిత్‌శర్మ.. మైదానంలో హిట్‌మ్యాన్‌గానే మనకు తెలుసు! సైలెంట్‌గా సిక్సులు, ఫోర్లు బాదే కూల్ కెప్టెన్‌గానే మనం ఇతడిని చూశాం కానీ తెర వెనుక తన భర్త ఓ రొమాంటిక్ ప్రేమికుడు అంటోంది రితిక. పెళ్లికి ముందు నుంచే ఓ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ సంస్థను నడుపుతోన్న ఆమె.. యువరాజ్ సింగ్, విరాట్ కోహ్లీ.. వంటి క్రికెటర్లకు మేనేజర్‌గానూ వ్యవహరించింది. ఇలా యువీకి మేనేజర్‌గా వ్యవహరిస్తోన్న సమయంలోనే రోహిత్‌ను కలుసుకున్నట్లు ఓ సందర్భంలో పంచుకుందీ మిసెస్ రోహిత్. యువికి మేనేజర్‌గా వ్యవహరించే సమయంలో ఇద్దరం కలిసి పలు మీటింగ్‌లకు హాజరయ్యే వాళ్లం. తను నన్ను ఓసోదరిలా భావించేవాడు. అలా ఓ ఈవెంట్లో పాల్గొన్న మాకు రోహిత్ కలిశాడు. అప్పుడే నేను, రోహిత్ ఒకరినొకరం చూసుకున్నాం. ఆపై తనకు మేనేజర్‌గా మారాను. క్రమంగా మా మధ్య అనుబంధం బలపడింది. ఒకరి మనసులో ఒకరం ఉన్నామని తెలుసుకున్నాక.. ఒకరినొకరం విడిచి ఉండలేకపోయాం. ముంబయిలోని ఓ స్పోర్ట్స్ క్లబ్‌లో రోహిత్ నాకు రొమాంటిక్‌గా ప్రపోజ్ చేసిన ఆ క్షణం నేను మర్చిపోలేను. ఇక మా ప్రేమకు పెద్దల ఆశీర్వాదం కూడా తోడవడంతో 2015లో మా పెళ్లి జరిగింది. అంటూ తన క్యూట్ ప్రేమకథను పంచుకుంది రితిక. ఈ అందాల జంటకు ప్రస్తుతం సమైరా అనే ఐదేళ్ల పాప ఉంది.

**భార్యగా.. మేనేజర్‌గా...** క్రికెట్ అంటే ఎప్పుడూ ఏదో ఒక మ్యాచ్ ఉండనే ఉంటుంది. మ్యాచ్‌ల కోసం దేశవిదేశాలకూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు ఇంటిని మిస్సవుతుంటారు చాలామంది క్రికెటర్లు. కానీ తాము ఇందుకు మినహాయింపు అంటున్నారు రోహిత్-రితిక. ఎందుకంటే భార్యగా రోహిత్ జీవితంలో సగ భాగమైన ఆమె.. అతడికి పర్సనల్ స్పోర్ట్స్ మేనేజర్‌గా వ్యవహరిస్తూ కెరీర్‌లోనూ అర్ధాంగిగా మారింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు సంబంధించిన క్రికెట్ వ్యవహారాలు కెరీర్‌లోనూ అర్ధాంగిగా మారింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు సంబంధించిన క్రికెట్ వ్యవహారాలు, ప్రకటనలు, ఇతర విషయాలన్నీ రితికే దగ్గరుండి చూసుకుంటోంది. అందుకే తమ మధ్య ఉండే ప్రేమే కాదు. కెరీర్ కూడా తమ అనుబంధాన్ని మరింత దృఢం చేస్తుందంటున్నారీ లవ్లీ కపుల్.

**తనే నా లక్కీ ఛార్మ్...** ఇక ఎక్కడ మ్యాచ్ జరిగినా తన భర్తతో కలిసి అక్కడ వాలిపోతూ.. గ్యాలరీలో కూర్చొని తన భర్తను ఛీర్ చేస్తుంటుందీ మిసెస్ రోహిత్. అంతేకాదు.. తన భర్త ప్రతి మ్యాచ్‌లోనూ రాణించాలని, జట్టు గెలవాలనికోరుకుంటూ.. ఓ సెంటిమెంట్‌ను కూడా ఫాలో అయిపోతుందట రితిక. ఇటీవలే 'కపిల్ శర్మ షో'లో పాల్గొన్న రోహిత్ తన భార్య సెంటిమెంట్ గురించి మరోసారి చెప్పుకొచ్చాడు. సిక్సులు కొడుతూ తమ గర్ల్‌ఫ్రెండ్స్‌ని ఇంప్రెస్ చేయొద్దని ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లు అప్పుడప్పుడూ అడుగుతుంటారు. అవును.. ఇలాంటి సరదా విషయాలు కూడా అప్పుడప్పుడూ మా డ్రెస్సింగ్ రూమ్‌లో చర్చకొస్తాయి. ఆ సమయంలో వాళ్లతో నేను ఒక్కటే చెప్పా. నేను కొట్టే ప్రతి షాట్ వెనుక నా భార్య రితిక ప్రోత్సాహం, స్ఫూర్తి ఉన్నాయి. నేను రాణించాలని, భారత్ గెలవాలనే తాను



ఎప్పుడూ కోరుకుంటుంది. అందుకే మ్యాచ్ ఆద్యంతం ఫింగర్స్ క్రాస్ పెట్టి కూర్చుంటుంది. తనే నా అదృష్ట దేవత. అంటూ తన భార్యను ఆకాశానికెత్తేశాడీ హిట్‌మ్యాన్. ఇటీవలే టి 20 ప్రపంచకప్ గెలిచిన సమయంలోనూ తన భర్తను ఛీర్ చేసిన ఈ క్రికెట్ లవర్.. ఆ మ్యాచ్‌లోనూ రితిక చేతివేళ్లు క్రిస్ క్రాస్‌గా పెట్టి కూర్చుందని, అందువల్లే టీమిండియా విజయం సాధించిందంటూ ఫ్యాన్స్ అంతా ఆమెకు ధన్యావాదాలు చెబుతున్నారు.

**రో.. నిన్ను చూసి గర్వపడుతున్నా...** ప్రతి మగాడి విజయం వెనుక ఒక మహిళ ఉన్నట్లే.. మన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోన్న ఆయన ఇష్టసఖి రితిక తన భర్త కెప్టెన్సీలో టి20 ప్రపంచకప్ రావడంతో ఉప్పొంగిపోతోంది. ఆ క్షణం భావోద్వేగంతో నిండిపోయిన రోహిత్ ఫొటోల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆమె. గర్వంగా ఉందంటూ మురిసిపోయింది. 'రో... ఈ కప్ నీకు ఎంత విలువైందో నాకు తెలుసు! ఈ ఫార్మాట్, కప్, జట్టు, వీటన్నింటి కోసం నువ్వెంత పరితపించావో నేను చూశాను. ముఖ్యంగా గత కొన్ని నెలలుగా నువ్వు పడ్డ శ్రమకు ప్రతిఫలమిది! ఆఖరికి నువ్వు కన్న కల ఇలా సాక్షాత్కారమవు తుంటే అది చూసి నా మనసు ఉప్పొంగింది నీ జర్నీ స్ఫూర్తిదాయకం! నువ్వు సాధించిన విజయాలు చూసి ఓ భార్యగా గర్వపడుతున్నా. అదే సమయంలో టి 20 ఫార్మాట్ నుంచి రిటైర్డ్ అవడం అంతే బాధగా ఉంది. అవ్యూ సో మచ్ డియర్! అంటూ ఎమోషనల్ అయింది రితిక. ప్రపంచకప్ మ్యాచ్ ముగిశాక స్టేడియంలో తన భార్య రితిక, కూతురు సమైరాతో కలిసి సరదాగా గడిపాడు రోహిత్. ఆ ఫొటోలు, వీడియోలు కూడా ఈ జంట అన్యోన్య దాంపత్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచాయని చెప్పచ్చు.


# గ్లాసుని మడత పెట్టేద్దాం..





**బయటకు వెళ్లినప్పుడు టీ,** మంచి నీళ్లు తాగడానికి ప్లాస్టిక్ గ్లాసులు వాడుతుంటాం. అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ ప్రమాదం అని తెలిసినా ప్రత్యామ్నాయం లేక వాటిపైనే ఆధారపడుతుంటాం. అయితే ఇక నుంచీ అలా రాజీ పడాల్సిన అవసరం లేదేమో! ఎందుకంటే మార్కెట్లోకి కొత్తగా వచ్చిన 'స్టెయిన్‌లెస్ స్టీల్ ఫోల్డింగ్ కొలాప్సబుల్ కప్పులు' మన అవసరానికి అనుగుణంగా మారుతుంటాయి. చూడ్డానికి చిన్న కాయిన్‌లా జేబులో ఇమిడిపోయే ఈ పరికరాన్ని టీ తాగాలనుకున్నప్పుడు స్టీల్ కప్పులా మార్చుకోవచ్చు. పనైన తర్వాత.. మడతపెట్టి జేబులో ఉంచుకోవచ్చు. వ్యర్థాల సమస్య ఉండదు. ఆరోగ్యానికి మంచిది.

# కురులకు గుడ్డు



**నిగనిగ లాడే నల్లటి వాలు** కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలనునిర్జీవంగా మార్చే స్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్ ప్యాక్‌నుప్రయత్నించి చూడండి.

**కావాల్సినవి :** కోడిగుడ్డ సొన-1,తేనె-ఒక చెంచా, ఆలివ్ ఆయిల్- ఒక చెంచా, ఆముదం నూనె- ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్- ఒక చెంచా,


**తయారీ :** ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచు కుంటే సరి. నిగనిగలాడే కురులు

# అనాస సొగసులు









అనాసపండు పైన గరగరలాడితేనేం.. లోపలి గుజ్జు అద్భుతం కదూ! ఆ రుచీ పరిమళాల గురించి చెప్పడానికి మాటలు చాలవు. అంత గరుకైన అనాసను ఎంత సొగసుగా చిత్రిక పట్టారో, ఎన్ని చిత్రాలు చేశారో చూడండి!











## చెలి చిట్కా

- ★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు
- ★. పాలలో పుదినా ఆకులు వేస్తే విరగవు.

# దైవం



ఒక ధనికుడు తనకొక మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనిపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్యపోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోసిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదలచాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్టవంతుడ్ని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడాయన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులిచ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్న మాట అన్నాడు.

ఆధ్యాత్మికం

# కిచెన్‌లో సహజసిద్ధమైన క్లీనర్లు..

**కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు..ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే?**

ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెడంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికీ ఉపయోగించవచ్చుంట ఎన్నారు. ఇంతకీ, ఏంటవి? రండి తెలుసుకుందాం..


కిచెన్ సింక్, ప్లాట్‌పామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని అమ్లగుణాలు సహకరిస్తాయి.

వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయినప్పుడు. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయోజనం ఉంటుంది. బేకాంగ్ సోడా, నీళ్లు కలిపి పేస్ట్‌లా తయారుచేసు కోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరకలపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు..దుర్వాసనలూ మాయమవుతాయి. కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంటప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది. అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది. పాత్రలు మాడి పోయినా,. వాటిపై జిడ్డు మరకలైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగేఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి. గాలి తగలడంవల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మారతాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవుతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి. బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన్ క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్..వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు.

# గంటల తరబడి కూర్చోవద్దు..

**ఈ రోజుల్లో ఉద్యోగం చేసే మహిళల సంఖ్య ఎక్కువగానే ఉంది. వాళ్లలో చాలామంది క్షణం తీరికలేని పనిలో**

నిమగ్నమవుతున్నారు. అలా ఆఫీసులో గంటల తరబడి కూర్చోవడం వల్ల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చేపుతుంది అంటున్నారు నిపుణులు. ఆఫీసుకి వెళ్లిన వెంటనే కూర్చుంటారు. ఆపై పని కారణంగా లేవలేని పరిస్థితి అలా గంటల కొద్దీ కూర్చోవడం వల్ల శరీరంలో కణాలు బలహీనపడతాయి. దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. మెడ, వెన్నునొప్పి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, పని మధ్యలో కొంత విరామం తీసుకోవడానికి ప్రయత్నించాలి. పని ముగిసిన తర్వాత కొదిపాటి వ్యాయామం చేస్తూ ఉంటే కండరాలు చురుకుగా పని చేస్తాయి.



నిరంతరం ఒకే చోట కూర్చొని పనిచేయడం వల్ల కెలోరీలు ఖర్చుకావు. దాంతో ఊబకాయం, బరువు పెరగడం జరుగుతుంది. పని మధ్యలో నీళ్లు తాగుతూ, విరామం సమయంలో నడవడం చేస్తుండాలి. ఇల్లు లేదా ఆఫీసులో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మోకాళ్లు, నడుము నొప్పి వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది.



# గ్రాండ్‌స్లామ్ టెన్నిస్‌లో యులివ సంచలన విజయం

**ఢిల్లీ:** గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్ మహిళల విభాగంలో అనామిక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా సంచలన విజయాన్ని నమోదు చేసింది. లండన్‌లో జరుగుతున్న గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్‌లో మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ వన్ ఇగా స్వియాటెక్‌పై కజకిస్థాన్‌కు చెందిన అనామక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా అనూహ్య విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతోమ్యాచ్‌లన్నీ ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. మహిళల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్‌లో ఫ్రెంచ్ ఛాంపియన్, పోలెండ్‌కు చెందిన స్వియాటెక్ 6-3, 1-6చ 2-6తో కజికిస్థాన్‌కు చెందిన యులివ పుతిన్‌త్సెవా చేతిలో కంగుతింది. మిగిలిన మ్యాచ్‌ల్లో లాత్‌వయాకు చెందిన జెలీనా ఒస్టాపెకో 6-1, 6-3తో అమెరికాకు చెందిన బెర్నార్డ పెరపై సునాయాస విజయం సాధించింది. గత వింబుల్డన్ సెమీఫైనల్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినా 6-1,7-6 (7/4)తో ట్యూనియాకు చెందిన పదో సీడ్ జాబెర్ పై గెలుపొందగా, చెక్ రిపబ్లిక్‌కు చెందని బార్బర క్రెజ్‌సికోవా 6-0, 4-3తో స్పెయిన్‌కు చెందిన జెస్సికా బౌజస్ మనెరోపై ఆధిక్యంలో ఉన్న దశలో మనెరో మ్యాచ్ నుండి తప్పుకుంది. మనెరో ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ వొంద్రుసొవాపై సంచలన విజయం సాధించింది. బ్రిటన్‌కు చెందిన ఎమ్మా రాదుకాను 6-2, 6-3తో తొమ్మిదోసీడ్ గ్రీస్‌కుచెందిన మరియా సకారి కంగుతినిపించింది. కాగా జర్మనీ స్టార్ అలెగ్జాండర్‌జ్వెరెవ్ ప్రికార్వర్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్ పోరులో నాలుగో సీడ్ జ్వెరెవ్ 6-4,6-4,7-6 (17/15)తోబ్రిటన్‌కు చెందిన కామెరాన్ నోరీపై గెలుపొందాడు. తొలి 2 సెట్లను అలవోకగానే గెలుచుకున్న జర్మనీ స్టార్‌కు మూడో సెట్లో నోరీ నుండి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. దీంతో సెట్ ఫలితం తేల్చేందుకు టైబ్రేక్ అనివార్యమైంది.

# వచ్చేనెల మహిళల ఆసియా కప్

## 19 నుండి 28 వరకూ మ్యాచ్‌లు

### ఈ టోర్నీలో భారత్‌తోపాటు, మరో 8 జట్లు

### 15 మందితో భారత్ మహిళా టీమ్ రెడీ

### తొలి రోజు పాక్‌తో టీమిండియా హై ఓల్టేజ్ గేమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా కప్-2024కు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీ జులై 19వ తేదీ నుండి ప్రారంభమై అదే నెల 28వ తేదీతో ముగియనుంది. ఈ ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. గత సీజన్‌లాగేనే ఈ సారి కూడా టీ 20 ఫార్మాట్‌లోనే టోర్నమెంట్ జరగనుంది. ఇందులో 8 దేశాలకు చెందిన మహిళల జట్లు పాల్గొంటున్నాయి. వీటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ), నేపాల్ తదితర దేశాలు ఉన్నాయి. ఈ జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. గ్రూప్ దశలో మొత్తం 12 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూలై 26వ తేదీన సెమీ ఫైనల్-1, సెమీ ఫైనల్-2 మ్యాచ్‌లు జరగుతాయి. రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీలక్ష నెగ్గిన జట్లు జూలై 28వ తేదీన జరిగే ఫైనల్స్‌కు దూసుకెళ్తాయి. ఈ టోర్నీ ప్రారంభమైన తొలి రోజునే భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.

ఈ ప్రతిష్టాత్మకమైన మ్యాచ్‌కు శ్రీలంకలోని దంబుల్లా మైదానం వేదిక కానుంది. జూలై 19వ తేదీ రాత్రి 7 గంటల నుండి మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఇక గతంలో టీమిండియా 6 సార్లు పాకిస్థాన్‌తో తలపడగా, అన్నింట్లోనూ విజయం సాధించింది. ఓవరల్‌గా భారత్, పాకిస్థాన్ జట్లు 14 టీ 20 మ్యాచ్‌ల్లో పోటీ పడగా, ఇందులో టీమిండియా 11 సార్లు, పాకిస్థాన్ 3 మ్యాచ్‌లో గెలుపొందాయి. కాగా ఈ మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో గ్రూప్ దశలో టీమిండియా మహిళా జట్టు మూడు జట్లతో పోటీ పడనుంది. జూలై 19వ తేదీన పాకిస్థాన్‌తోను, 21వ తేదీన యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్ మహిళా జట్లతోనూ టీమిండియా తలపడనుంది.



**టీమిండియా మహిళా జటు**

మహిళల ఆసియా కప్-2024లో పాల్గొనే దేశాలు తమ తమ జట్లను ఇప్పటికే ప్రకటించాయి. ఈ నేపథ్యంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తాజాగా టీమిండియా జట్టులో పాల్గొనే మహిళలను శనివారం రాత్రి ప్రకటించింది. టిమిండియా స్క్వాడ్‌లో 15 మంది ప్లేయర్లను ఎంపిక చేసింది. మరో 4 గురు ఆటగాళ్లను ట్రావెలింగ్ రిజర్వ్‌గా అందుబాటులో ఉంచింది. ఈ మహిళా జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ఈ భారత్ జట్టులో హర్మన్ ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమియా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా ఛెత్రి (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతిరెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, యాదవ్, శ్రేయంక పాటిల్, సజన సజీవన్‌లను ఎంపిక చేసింది. ఇక ట్రావెలింగ్ రిజర్వ్‌లో శ్వేతా సెహ్రావత్, సైకా ఇష్కే, తనూజా కన్వర్, మేఘనా సింగ్ ఉన్నారు.



# జింబాబ్వే ఓటమితో భారత్ ఖాతాలో 7 రికార్డులు

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 గెలిచి విశ్వవిజేతగా నిలిచిన తర్వాత జింబాబ్వే పర్యటిస్తోన్న టీమిండియాకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని యువ జట్టుకు తొలి మ్యాచ్‌లో ఘోర పరాభవం జరిగింది. ఇదే సమయంలో టీమిండియా ఖాతాలో 7 భారీ రికార్డులు కూడా నమోదయ్యాయి. టీ 20 ప్రపంచ కప్ టైటిల్ గెలిచిన తర్వాత తొలి టీ 20 సిరీస్ మ్యాచ్‌లో ఓడిన రెండో ప్రపంచ కప్ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది, అంతకు ముందు 2022లో టీ 20 వరల్డ్ కప్ టైటిల్‌ను గెలుచుకున్న ఇంగ్లండ్ మార్చి 23లో తొలి మ్యాచ్‌లో బంగాదేశ్‌పై కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇక రెండో రికార్డు హరారేలో జరిగిన పురుషుల టీ 20 ఇంటర్నేషనల్ టీమ్ ఇండియా స్వల్ప లక్ష్యాన్ని ఛేదిండంలో విఫలమైంది. మూడో రికార్డు ఈ ఓటమికి ముందు, భారత్ అంతర్జాతీయ మ్యాచ్‌లలో వరుసగా 12 విజయాలను నమోదు చేసింది. నాల్గవ రికార్డు అన్ని ఫార్మాట్లలో కలిపి భారత్ జట్టు సుదీర్ఘ విజయాల పరంపరకు జింబాబ్వే మ్యాచ్‌తో అడ్డుపడింది. ఇంతకు ముందు 2017లో కూడా టీమిండియా ఈ పని చేసింది. చివరిసారిగా హైదాబాద్ టెస్టులో ఇంగ్లండ్‌తో భారత్ ఓటమి చవి చూసింది. ఐదో రికార్డు పురుషుల క్రికెట్‌లో ఛేజింగ్‌లో జింబాబ్వేపై 102 పరుగులు చేయడం టీమిండియా రెండో అత్యల్ప స్కోరు ఇదే. 2016 టీ 20 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై 127 పరుగులు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 76 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఆరో రికార్డు జింబాబ్వే కెప్టెన్ సికందర్ రాజా టీ 20 ఇంటర్నేషనల్‌లో 15 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులతో సూర్యకుమార్ యాదవ్‌తో సమానంగా నిలిచాడు. ఏడో రికార్డు గా తొలి టీ 20లో 7 గురు బ్యాట్స్‌మన్లు జిరోకి అవుటయ్యారు వీరిలో జింబాబ్వేకు చెందిన 4గురు, భారత్‌కు చెందిన ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. రెండు జట్ల మధ్య జరిగిన పురుషుల టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇది రెండో అత్యధిక సంఖ్యగా నిలిచింది. అంతకు ముందు 2010లో వెస్టిండీస్, జింబాబ్వే మధ్య పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో 8 మంది బ్యాట్స్‌మెన్లు డకౌట్ అయ్యారు.

# భారత్ రెజ్లర్ పొగాట్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** భారత్ రెజ్లర్ వినేశ్ పోగాట్ పారిస్ ఒలింపిక్స్‌కు ముందు కీలక విజయాన్ని సొంతం చేసుకుంది. మాడ్రిడ్‌లో జరిగిన స్పెయిన్‌గ్రాండ్‌ప్రిలో వినేశ్ స్వర్ణపతకాన్ని గెలుచుకుంది. మహిళల 50కేజీల కేటగిరీ ఫైనల్లో పొగాట్ 10-5 స్కోరుతో మారియా తియుమెరికొవాపై విజయం సాధించింది. రష్యాకు చెందిన మారియా తటస్థ అథ్లెట్‌గా బరిలోకి దిగింది. ఫైనల్‌కుముందు వినేశ్ సంపూర్ణ ఆధిపత్యంతో వరుసగా 3 బౌటలలో గెలుపొందింది. క్యూబాకు చెందిన యుజ్‌నీలిస్ గజ్‌మన్‌పై 12-4తో,ఆ తర్వాత కెనడాకు చెందని మాడిసన్ పార్క్స్‌పై విన్‌బైఫల్‌తో,సెమీఫైనల్లో కెనడాపై కేటీ దచక్‌పై9-4తో పొగాట్ గెలిచింది.



# జింబాబ్వేపై ప్రతీకారం తీర్చుకున్న భారత్

## 100 పరుగుల తేడాతో ఘన విజయం

### భారత్ కుర్రాళ్ల దెబ్బకు విలవిల్లాడిన ఆతిథ్య దేశం

**ఢిల్లీ:** టీ 20 సిరీస్‌లో భాగంగా రెండో రోజు జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమిండియా ఘన విజయం సాధించింది. 100 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో భారత్ జట్టు 1-1తో సిరీస్ సమం చేసింది. భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 234 పరుగుల భారీ స్కోర్ చేయగా, అనంతరం 235 పరుగుల లక్ష్యఛేదనలో జింబాబ్వే 18.4ఓవర్లలో 134పరుగులకే ఆలౌట్ అయింది. టీ 20సిరీస్‌లో భాగంగా తొలిమ్యాచ్‌లో జింబాబ్వే చేతిలో ఘోర పరాభం ఎదుర్కొన్న టీమిండియా దాని నుండి తేరుకుని రెండో రోజు వీరవిహారం చేసింది. సిరీస్ సమం చేయాలంటే గెలవకతప్పని ఈ మ్యాచ్‌లో భారత్‌కుర్రాళ్ల విరవిహారం దెబ్బకు జింబాబ్వే విలవిల్లాడింది. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఆదివారం టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న శుభ్‌మన్ గిల్ స్వల్ప పరుగులకే ఔటయ్యాడు. శుభ్‌మన్ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగా, ఓపెనర్ అభిషేక్ శర్మ మాత్రం జోరు తగ్గించ లేదు. తొలి మ్యాచ్‌లో సున్నాకే ఔటైన అభిషేక్ ఈ సారి 100 పరుగులతో జింబాబ్వే బౌర్లను ఊచకోత కోశాడు. మెరుపు బ్యాటింగ్‌తో సెంచరీ బాదేసి భారీ స్కోరుకు బాటలు వేశాడు. జింబాబ్వే బౌలర్ మసకజ్జ వేసిన 14వ హ్యాట్రిక్ సిక్సర్లు బాదిన అభిషేక్ టీ 20ల్లో తొలిసెంచరీ సాధించడం విశేషం. కేవలం 47 బంతుల్లో అతడు వంద కొట్టగా ఆ తర్వాత తమ వంతు అన్నట్టు రుతురాజ్ గైక్వాడ్, రింకూ సింగ్‌లు విధ్వంసం సృష్టించారు. రుతురాజ్ 77 పరుగులతో అర్ధ సెంచరీ చేసి నాటౌట్‌గాను, రింకూ 48పరుగులతో నాటౌట్‌తో ఆకాశమే హద్దుగాచెలరేగారు. అభిషేక్ ఔటయ్యాక వీళ్లిద్దరూ బౌండరీల మోతతో విరుచుకుపడి జింబాబ్వే బౌలర్లను హడలెత్తించి జట్టు స్కోర్‌ను 200 దాటించారు. వీళ్ల మ ఊడో వికెట్‌కు 87 పరుగులు జోడించడంతో టీమిండియా స్కోర్ రాకెట్ వేగంతో పరుగులు తీసింది. ఈ ముగ్గురి వీరబాదుడుతో భారత్ ప్రత్యర్థికి నిర్ణీత ఓవర్లలో 234 పరుగులు చేసింది. తదుపరి 235 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వే జట్టుకు మంచి ఆరంభం దక్కినప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఇనోసెంట్ కియా 4 పరుగుల స్వల్ప స్కోరుకే వెనుదిరిగా, బెనెట్ 9 బంతుల్లో 26 పరుగులు, ఒక ఫోర్, 3 సిక్స్‌లతో మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. అభిషేక్ శర్మ వేసిన రెండో ఓవర్లో 19 పరుగులు రాబట్టాడు. అయితే బెనెట్ ఔటయ్యాక జింబాబ్వే జట్టు పతనం మొదలైంది. డియోన్ మేయర్స్ ఒక్క పరుగు కూడా చేయకపోగా, క్లైవ్ మదాండే కూడా అదే బాటలో నడిచి అసలు ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. ఇక సికందర్ రాజా 4 పరుగులు, జోనాథన్ కాంప్‌బెల్ 10 పరుగులు, వెల్లింగ్టన్ మసకద్జా 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేవారు. ఈ విధఃగా స్వల్ప స్కోరుకే బ్యాటర్లు చేతులెత్తేయగా, ఓపెనర్ వెస్లె మధెవెరె 43 పరుగులు, లుకె జాంగ్వే 33 పరుగులతో పోరాడినా ఓటమి తప్పించుకోలేకపోయారు. ఆవేశ్ ఖాన్ 3/15, ముఖేష్ కుమార్ 3/37లతో పాటు, రవి బిష్ణోయ్ రెండు వికెట్లు తీసుకుని జింబాబ్వేను మట్టికరిపించారు.

# బడ్జెట్లో బ్యాంకింగ్, బీమా రంగాలు ఆశిస్తున్నవి ఇవే..

**న్యూఢిల్లీ, జులై 7:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తన ఏడో బడ్జెట్‌ను సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ఈ నెలాఖరులో పార్లమెంట్ వేదికగా ఆమె బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్నారు. కాగా ఈ బడ్జెట్‌పై అన్ని రంగాల్లోనూ ఆసక్తిఉంది. ముఖ్యంగా బ్యాంకింగ్, బీమా సెక్టార్లు తమ సమస్యలపై మంత్రి స్పందిస్తారని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్న నమ్మకంతో ఉన్నారు. బ్యాంకింగ్‌కు సంబంధించి 2021-22 బడ్జెట్లో రూ.1.75 లక్షల కోట్లను సంపాదించాలనే లక్ష్యంతో డిజిన్వెస్ట్‌మెంట్



డ్రైవ్‌లో భాగంగా కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను సీతారామన్ ప్రకటించారు. దీనికి సంబంధించి ఐడిబిఐ బ్యాంకు డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈక్విటీ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్‌అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సూచించిన 25శాతం పబ్లిక్ సేర్ హోల్డింగ్ నిబంధనలకు అనుగుణంగా ఆమె పిఎస్బీలలో మరింత ఈక్విటీ డైల్యూషన్‌ను ఈ బడ్జెట్లో ప్రకటిస్తారేమో అని ఆర్థిక పరిశీలకులు ఆసక్తిగా ఉన్నారు. 2021-22లో ఐడిబిఐ బ్యాంకుతో పాటు మరో రెండు పిఎస్‌బిలు, ఒక సాధారణ బీమాసంస్థను ప్రభుత్వం ప్రైవేటీకరించనుందని సీతారామన్ చెప్పారు. నిపుణులు ఈ విషయంలో ఎలాంటి తక్షణ ప్రకటనను ఆశించడం లేదు. భారతదేశంలో 12 ప్రభుత్వ-యాజమాన్య బ్యాంకులున్నాయి. ఇవి బ్యాంకింగ్ వ్యవస్థ మొత్తం ఆస్తులలో దాదాపు 60శాతాన్ని సమష్టిగా నిర్వహిస్తాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐదు రోజుల బ్యాంకింగ్ పాలనపై ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేస్తుందని బ్యాంకింగ్ రంగం ఆశాభావం వ్యక్తం చేస్తోంది,. డిపాజిట్లు, గృహ రుణాలపై పన్ను మినహాయింపు, అలాగే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్సింగ్ కంపెనీల కోసం ప్రత్యేక రీఫైనాన్సింగ్ ఎంటిటీని ఏర్పాటు చేయడంతో సహా బడ్జెట్ కోసం బ్యాంకర్లు అనేక ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నారు. అలాగే ఖాతాదారుల సంపాదించే వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపును కూడా కొంతమంది నిపుణులు కోరుతున్నారు. వడ్డీ ఆదాయాలపై పన్నుకు సంబంధించి కొంత ఉపశమనం కల్పించగలిగితే, అది డిపాజిటర్లను ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం, బ్యాంకులు తమ అన్ని శాఖలలోని డిపాజిట్ల నుంచి వచ్చే వడ్డీ ఆదాయం సంవత్సరానికి రూ.40వేలు దాటితే దానిపై పన్ను మినహాయించవలసి ఉంటుంది. పొదుపు ఖాతాల కోసం, సంవత్సరానికి రూ.10వేలవరకు వడ్డీ ఆదాయాలుపన్ను నుంచి మినహాయింపు పొందుతాయి. బీమా సెక్టార్‌కు సంబంధించి, బీమా చట్టాన్ని సంస్కరించడానికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనకు ప్రాధాన్యం ఇవ్వవచ్చుని అంచనా వేస్తున్నారు.

# వాణిజ్యం

# కస్టమర్లకు ఎల్ఐసి హెచ్చరిక..

**ముంబై, జులై 7:** భారతదేశంలో నమ్మకమైన బీమా సంస్థల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ముందు వరుసలో ఉంటుంది. చాలా యేళ్లుగా ఎల్ఐసి భారతీయుల నమ్మకాన్ని గెలుచుకుంది. ఎల్ఐసి పాలసీ ఉంటే జీవితానికి ఆర్థిక భద్రత ఉన్నట్లేనని సాధారణ ప్రజలు అనుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఈ నమ్మకాన్ని ఒమ్ముచేసేలా ఇటీవల కొన్నివార్తలు నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. కొన్ని వ్యాపారాలు ఎల్ఐసికి సరెండర్ చేయడానికి బదులుగా ప్రస్తుత ఎల్ఐసి పాలసీదారుల నుంచి పాలసీలను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నాయని వార్తలకు ప్రతిస్పందనగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన వైఖరిని స్పష్టంచేసింది. జీవితబీమా బెహెమోత్ పాలసీదారులందరూ తమకుటుంబ రిస్క్ కవరేజీని, ఆర్థిక స్థిరత్వాన్ని రాజీ పడేటటువంటి వారి పాలసీ గురించి ఏవైనా నిర్ణయాలు తీసుకునే ముందు చాలా జాగ్రత్త వహించాలని కోరింది. ఈ నేపథ్యంలో తాజా హెచ్చరికను ఎక్స్‌లో షేర్‌చేసింది. పాలసీదారులందరి ప్రయోజనాల దృష్ట్యా ఎల్ఐసి ఇటీవల విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఎల్ఐసి ఎలాంటి సంస్థతో లేదా ఆయాసంస్థలు అందించే ఉత్పత్తులు, సేవలతో, ఏవైనా ప్రకటనలతో అనుబంధించలేదని స్పష్టంచేసింది. ముఖ్యంగా ఎల్ఐసి మాజీ ఉద్యోగులు, సిబ్బంది అలాంటి వ్యక్తులకు, సంస్థలకు దూరంగా ఉండాలని కోరింది. ఆయాసంస్థలు తర్వాత ఏవైనా మోసాలు చేసే దానికి ఎల్ఐసి బాధ్యత వహించదని పేర్కొంది. ముఖ్యంగా ఎల్ఐసి పాలసీలకు సంబంధించి విక్రయం, బదిలీ, అసైన్‌మెంట్ బీమాచట్టం, 1938కి అనుగుణంగా దాని లోని సెక్షన్ 38తో సహా చేపట్టాలనే విషయాన్ని పాలసీదారులు గుర్తుంచుకోవాలని కోరింది. ముఖ్యంగా ప్రస్తుతంఉన్న వర్తించే చట్టాల ప్రకారం ఎల్ఐసి ఏదైనా విక్రయం, పాలసీల కేటాయింపు చేస్తుందని మెసేజ్‌లు, మెయిల్స్ వస్తే ఆదా లింక్స్‌ను క్లిక్ చేయవద్దని కోరింది. ముఖ్యంగా పాలసీల విక్రయం, అసైన్‌మెంట్ అనేది విశ్వసనీయమైన ప్లాట్ ఫారమ్ కాదని గుర్తించాలని కోరింది. పాలసీదారునికి సంబంధించిన ప్రయోజనాలను ట్రేడింగ్ కోసం ఎల్ఐసి ఎప్పుడు వాడదని గుర్తించాలని పేర్కొంది. పాలసీదారులు ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు దాని అధికారులతో సంప్రదించాలని ఎల్ఐసి తన పాలసీ దారులను కోరింది. పాలసీదారులందరూ తమపాలసీపై వారి ఆర్థిక భద్రత, వారి కుటుంబానికి రిస్క్ కవర్‌కు హానీ కలిగించే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు పూర్తి జాగ్రత్త వహించాలని సూచించింది. ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు దయచేసి మా బ్రాంచ్‌లలోని ఎల్ఐసి అధికారులను సంప్రదించాలని కోరింది. ముఖ్యంగా ఎల్ఐసి వెబ్‌సైట్ ప్రకారం మీకు ఎల్ఐసి పాలసీ ఉంటే పాలసీ బాండ్‌ను సురక్షితంగా ఉంచుకోవాలని కోరింది.

# ఐపిఓకు ఇన్‌మొబి కంపెనీ రెడీ..

**ముంబై, జులై 7:** దశాబ్ద కాలం క్రితం భారతదేశపు మొట్టమొదటి యునికార్న్ స్టార్టప్ కంపెనీ హోదాను పొందిన టెక్ కంపెనీ ఇన్‌మొబి మరోసారి ఐపిఒ కోసం సిద్ధమవుతోంది. 3 సంవత్సరాల విరామం తర్వాత కంపెనీ మళ్లీ ఐపిఒ కార్యకలాపాలు మునుపటి కంటే వేగంగా ఉన్నాయి. ఐమొబి సుమారు మూడు సంవత్సరాల క్రితం అమెరికాన్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమైంది. అందుకోసం అమెరికా స్టాక్ మార్కెట్లో ఐపిఒను ప్రారంభించేందుకు కంపెనీ సన్నాహాలు పూర్తి చేసింది. అయితే ఆ తర్వాత ఆ ప్లాన్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇన్‌మొబి ఈ సారి భారతీయ మార్కెట్లో జాబితా చేయడానికి సిద్ధమవుతోంది. ఈ కంపెనీకి యునికార్న్ హోదా పొందిన తొలి భారతీయ స్టార్టప్ కంపెనీగా ఇది పేరు పొందింది. ఇన్‌మొబి 2011 సంవత్సరంలోనే ఈ ఘనతను సాధించింది. యునికార్న్‌లు తమ వ్యాపారం వృద్ధి చెందుతున్నప్పుడు ఒక బిలియన్ డాలర్ల విలువను సాధించే కొత్త కంపెనీలు. ప్రస్తుతం భారతదేశంలో డజన్ల కొద్దీ స్టార్టప్ కంపెనీలు యూనికార్న్ హోదాను సాధించాయి. అయితే ఒక దశాబ్దం క్రితం భారతీయ మార్కెట్లో ఇన్‌మొబి మాత్రమే యునికార్న్ స్టార్టప్ కంపెనీ. మొబైల్ యాడ్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఈకంపెనీ వ్యాపారం భారతదేశం వెలుపల అనేక దేశాలలో విస్తరించి ఉంది. కంపెనీ యొక్క ప్రధాన మార్కెట్లలో చైనా, అమెరికా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా మొదలైనవి ఉన్నాయి. ఇన్ మొబి ప్రటనలను సృష్టించడం, వెబ్‌సైట్ ట్రాఫిక్‌తో డబ్బు ఆర్జించడం, ప్రకటన ప్రచారాల పనితీరును ట్రాక్ చేయడానికి నిజ సమయ నివేదికలను అందించడం వంటి ప్రకటనదారుల సేవలను అందిస్తుంది. భారత మార్కెట్లో ఇన్‌మొబి ప్రతిపాదిత ఐపిఒ గురించి సవివరమైన సమాచారం ముసాయిదా దాఖలు చేసిన తర్వాత వెల్లడవుతుంది.



# ఆన్‌లైన్ బిజినెస్‌లో గృహిణులు భేష్

**ముంబై, జులై 7:** భారతదేశంలోని గృహిణులుచేతితో తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించడానికి సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఆభరణాలు, దుస్తులు, గృహాలంకరణ వంటివస్తువులను ప్రదర్శించేందుకు, విక్రయించేందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు బాగా ఉపయోగపడుతున్నాయి. టార్గెట్ కస్టమర్‌లను రీచ్ అయ్యేందుకు గృహిణులకు సోషల్ మీడియా తక్కువ ఖర్చుతో కూడిన మార్గాన్ని అందిస్తోంది. పేజీలు లేదా గ్రూపులను సృష్టించడం ద్వారా, వారు ఆన్‌లైన్‌లోనే తమ ఉత్పత్తులను ఉంచుతున్నారు. ఈ విధానం వారు కొనుగోలుదారులతో నేరుగా సంభాషించడానికి, ప్రశ్నలకు సమాధానమివ్వడానికి, అనుకూల ఆర్డర్‌లను తీసుకోవడానికి కూడా దోహదపడుతుంది. చాలా మంది గృహిణులు సోషల్ మీడియాను విరివిగా వినియోగించి సక్సెస్‌ని పొందారు. ప్రయోజనాలు ఉన్నప్పటికీ, సవాళ్లుఉన్నాయి. పోటీ ఎక్కువగా ఉంది. ప్రత్యేకంగా నిలదొక్కుకోవడానికి మార్కెటింగ్, కస్టమర్‌ఎంగేజ్‌మెంట్‌లో స్థిరమైన ప్రయత్నం అవసరం. అదనంగాఆర్డర్లు, డెలివరీలను నిర్వహించడం చాలా సమయం తీసుకుంటుంది. అయినప్పటికీ, చాలా మంది గృహిణులు ఇంటి నుంచి పనిచేసే సౌలభ్యం ఉన్నందున ఈ ఇబ్బందుల ను అధిగమిస్తున్నారు. సోషల్ మీడియాను వ్యాపారం కోసం ఉపయోగించుకునే ధోరణి పెరిగే అవకాశం ఉంది. ఎక్కువమంది గృహిణులు సాంకేతిక పరిజ్ఞానం ఉన్నందున, ఆన్‌లైన్ వ్యాపారాల సంఖ్యపెరుగుతుందని భావిస్తున్నారు. ఈ మార్పు ఆర్థిక సాతంత్ర్యం అందించడమే కాకుండా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.



# గూగుల్ మ్యాప్స్ నుంచి ఓలా నిష్క్రమణ

**న్యూఢిల్లీ, జులై 7:** ప్రముఖ ఆన్‌లైన్ క్యాబ్ సర్వీస్ సంస్థ ఓలా గూగుల్ మ్యాప్స్ నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ఓలా క్యాబ్స్ ప్లాట్‌పామ్‌లో గూగుల్ మ్యాప్స్‌ను వినియోగించబోమని తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక లొకేషన్ ఇంటెలిజెన్స్ సేవలేను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పింది. గూగుల్ మ్యాప్స్‌తో ఒప్పందం రద్దుచేసుకోవడం వల్ల కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతాయని సంస్థ సహ వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఓలా క్యాబ్ సర్వీస్‌ల్లో గూగుల్ మ్యాప్స్‌ను రద్దు చేస్తున్నాం. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక లొకేషన్ ఇంటెలిజెన్స్ సేవలు అందుబాటులోకి తీసు కొచ్చాం. గూగుల్‌తో ఒప్పందం రద్దు చేసుకోవడం వల్ల కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతుంది. కొత్త సర్వీసులు అందుబాటులోకి రావా లంటే వినియోగదారులు తమ ఓలా యాప్‌ను అప్‌డేట్ చేసుకోవాలి. ఓలా లొకేషన్ ఇంటెలిజెన్స్‌లో స్ట్రీట్ వ్యూ, ఇండోర్ చిత్రాలు, డ్రోన్ మ్యాప్‌లు, 3డి మ్యాప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి' అని చెప్పారు. ఓలా క్లౌడ్ సర్వీస్‌ల ను గతంలో మైక్రోసాఫ్ట్ అజూర్ నిర్వహించేంది. కానీ ఇటీవల ఆ సంస్థతో కార్యకలాపాలు నిలిపేస్తున్నట్లు ఓలా ప్రకటించింది. అజూర్ స్థానంలో 'క్రుత్రిమ్ ఏఐ క్లౌడ్' సేవలు వినియోగించుకుంటున్నామని కంపెనీ తెలిపింది. ఈ క్రుత్రిమ్ ఏఐ మ్యాపింగ్ సొల్యూషన్స్‌ను కూడా అందిస్తుందని పేర్కొంది. త్వరలో ఈ క్లౌడ్‌లో మరిన్ని ప్రొడక్ట్ అప్‌డేట్‌లు వస్తాయని చెప్పింది. అక్టోబర్ 2021లో ఓలా పుణెకు చెందిన జియోసాక్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ 'జియోస్పేషియల్' సేవలను అందిస్తోంది. గూగుల్ మ్యాప్స్ స్థానంలో ఓలా క్యాబ్స్ జియోసాక్ సేవలు వినియోగించుకుంటుంది. దాంతో కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.